24-8Pg1exHMNWJQE.qxd:24-8Pg1exHMNWJQE.qxd 02/01/01 9:51 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విజయవాడ fb.com/vaartha
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
24-8-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 206 పేజీలు: 12 వెల: 6.50

**హత్యాచారం కేసులో మరికొందరికి లైడిటెక్టర్ పరీక్షలు**

**కేజ్రీవాల్‌ను ప్రశ్నించేందుకు సిబిఐకి అనుమతి**

9లో

## మారిన సంక్షేమ పథకాల పేర్లు

**విజయవాడ ఆగస్టు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వంలో వివిధ సంక్షేమ పథకాలకు ఉన్న పేర్లను మారుస్తూ వస్తోంది. ఇప్పటికే పలు పథకాల పేర్లు మారిపోగా తాజాగా రాష్ట్రంలోని పాఠశాల విద్యాశాఖలో అమలు చేస్తున్న ఆరు పథకాల పేర్లలో మార్పులు చేర్పులు చేసింది ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. 1అమ్మఒడి పథకానికి తల్లికి వందనంగా పేరు మార్పు చేసిన ప్రభుత్వం 2విద్యాకానుక పథకానికి సర్వేపల్లి రాధా కృష్ణన్ విద్యార్థి మిత్రగా పేరు మార్చింది. 3.గోరుముద్ద పథకానికి డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంగా పేరు మార్పు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 4.పాఠశాలల్లో నాడు-నేడు కార్యక్రమానికి మన బడి-మన భవిష్యత్ పేరిట కొత్త పేరు పెట్టారు. 5 స్వేచ్ఛపథకానికి బాలికా రక్షగా పేరు మార్పు చేస్తున్నట్టు ఉత్తర్వులో పేర్కొంది. 6జగనన్న ఆణిముత్యాలు పథకానికి అబ్దుల్ కలామ్ ప్రతిభా పురస్కారం కింద పేరు మార్పు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది రాష్ట్ర ప్రభుత్వం ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వరుసగా కొన్నిపథకాల పేర్లు మారుస్తూ రాగా తాజా గామరో ఆరుపథకాలు ఆ జాబితాలో చేరాయి.



2లో

శుక్రవారం ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ప్రధాని మోడీ ఆత్మీయ ఆలింగనం దృశ్యం

## ఉక్రెయిన్, రష్యా శాంతికి కదలండి

**భారత్ చేయూత ఇస్తుంది: ప్రధాని మోడీ**

**కీవ్‌లో జెలెన్‌స్కీతో చర్చలు**

# అన్ని గ్రామాల్లో సిమెంట్ రోడ్లు

**వచ్చే ఐదేళ్లలో 17,500 కి.మీ రహదారి నిర్మాణం**

**ఉపాధి హామీ దినసరి వేతనం పెంపు**

**స్వచ్ఛాంధ్రప్రదేశ్ నా లక్ష్యం**

**స్వర్ణవానపల్లి గ్రామసభలో సిఎం చంద్రబాబు**



శుక్రవారం స్వర్ణవానపల్లి గ్రామసభలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు నాయుడు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 23, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 13,226 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆ మేరకు శుక్రవారం గ్రామ సభలు నిర్వహించుకుంటున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్వర్ణ వానపల్లి గ్రామ సభలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సింపుల్ గవర్నమెంట్, సింపుల్ గవర్నెన్స్ విధానంలో పనిచేసే సాదాసీదా ప్రభుత్వం ఇది పేద ప్రజల ప్రభుత్వమని అన్నారు. ఉపాధిహామీ పథకం నిధులతో 40/60 శాతం నిష్పత్తితో గ్రామాల అభివృద్ధి చేసుకునే దిశగా అడుగులు వేయడం జరుగుతోందన్నారు. 2014-19 రాష్ట్రంలో స్వర్ణ యుగమని, 2019-24 మధ్య చీకటి యుగమని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం నిధులతో 9 కోట్ల పనిదినాలు, 54 లక్షల కుటుంబాలకు ఉపాధి, తద్వారా 4500 కోట్ల రూపాయలతో పనులు నిర్వహించడం జరుగుతుందన్నారు. గతంలో మన ప్రభుత్వం హయాంలో 40శాతం సిమెంటు రోడ్లు నిర్మించుకున్నామని, రాబోయే 5 ఏళ్ళల్లో అన్ని గ్రామాల్లో సిమెంట్ రోడ్లు నిర్మిస్తామని, 17,500 కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణం చేపట్టం, 10వేల కిలో మీటర్ల మేర డ్రైనేజీ నిర్మాణం చేపట్టడం, 2500 కిలో మీటర్ల బిటి రహదారుల నిర్మాణం లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 5లక్షల ఇంకుడు గుంతలు నిర్మాణం, లక్షా యాభై వేల పశువుల షెడ్ల నిర్మాణం, ఉపాధిహామీ దినసరి వేతనం పెంచే దిశగా అడుగులు వేస్తామని, ప్రతీ ఇంటికి కొళాయి, గ్యాస్ కనెక్షన్, మరుగుదొడ్డి నిర్మించి స్వచ్ఛాంధ్రప్రదేశ్ నా లక్ష్యం, మెగా డీఎస్సీ ద్వారా రాష్ట్రంలో 16,340 మంది యువతకు ఉద్యోగావకాశాలు, నిరుద్యోగ యువతకు ఉపాధి ప్రోత్సాహకం పేదలను ప్రతీ నెలా 1వ తేదీన అధికారులు కలవాలని, పేదల ఇంటి వద్దనే పెన్షన్ల పంపిణీ చేశామని, వాలంటీర్‌లు లేకుంటా ఇంటింట పెన్షన్ల పంపిణీ సాధ్యం కాదన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా తొలిరోజే 99శాతం మందికి పింఛన్లు పంపిణీ చేశామని చెప్పారు. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తద్వారా యువతలోనూ నైపుణ్యాన్ని పెంపొందించేందుకు చర్యలు చేపట్టనున్నామని చంద్రబాబు తెలిపారు.

### ఘన స్వాగతం

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సభ కార్యక్రమంలో భాగంగా కొత్తపేట >>2

# సీమలో 'స్కిల్' వర్సిటీ

**ప్రభుత్వ భూములు కాపాడేందుకు అవసరమైతే 'గూండా యాక్ట్'**

**స్వయం పోషక పంచాయతీలే లక్ష్యం**

**రైల్వేకోడూరును పండ్ల రాజధాని చేస్తా**

**రాష్ట్రంలో గ్రామ సభలకు కోటి మంది**

**మైసూరివారిపల్లె సభలో డి.సిఎం పవన్**



**రాజంపేట అర్బన్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** ధైర్యం కోల్పోయిన సమాజంలో ప్రజాస్వామ్యం ఉండదు. ప్రజల భాగస్వామ్యమే ప్రజాస్వామ్యానికి బలం. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో ఇక ప్రజాస్వామ్యం ఉండదేమో అన్న పరిస్థితిని ప్రజలు చూశారు. సేవ సన్నగిల్లిన సమాజంలో నారీ శక్తి రోడ్డుమీదికి వచ్చింది. యువత, నారీ శక్తే దేశానికి వెన్నెముకలు. అందుకే గ్రామ స్థాయి నుంచే చైతన్యం రావాలి. ఇక్కడే నాయకత్వం బలపడాలి. ఏమి కావాలో గ్రామ సభలో తీర్మానించాలి. గ్రామ పంచాయతీలే స్వయం పోషకాలుగా మారి అభివృద్ధిని సాధించాలి. అప్పుడే గ్రామ స్వరాజ్యం సాధ్యమౌతుందని ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ప్రజల అండదండలతోనే ఏ ప్రభుత్వం అయినా ఏమి చేసేందుకు అయినా సిద్ధ పడుతుంది. ప్రజలు బలమైన ప్రజాస్వామ్యానికి పునాదిగా మారాలంటే బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. అందుకే కూటమి ప్రభుత్వం స్వర్ణ పంచాయతీలుగా తీర్చి దిద్దాలని నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వ లక్షణాలు ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలైన పంచాయతీల అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడి అండదండలతోనే గ్రామ సభల్లో ప్రజలకు అవసరమైన వాటిని పరిష్కరించాలని నిర్ణయించామన్నారు. నిధులు లేకుండా గ్రామ సభలు ఎందుకు అంటారనే వైకాపా క్లాస్ వార్‌కు సమాధానం చెప్పేందుకే వారు కేంద్రం మంజూరు చేసిన నిధులను దారి మళ్లిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.898కోట్లు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల >>2



## మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లికి బెయిల్ మంజూరు

**విజయవాడ,ఆగస్టు23,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీ నాయకుడు,మాచర్ల మాజీ ఎంఎల్ఏ ఏపీ వైసీపీ నేత, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఏపీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఎన్నికల రోజున పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎంను ధ్వంసం చేసిన కేసుతో పాటు పోలీసులపై దాడి కేసుల్లో ఆయనకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ సందర్భంగా పలు షరతులు విధించింది. రూ.50వేల విలువైన రెండు పూచికత్తులను సమర్పించాలని, పాస్ పోర్టును అప్పగించాలని, ప్రతివారం పోలీస్ స్టేషన్‌లో సంతకం చేయాలని ఆదేశించింది. >>2

# ఈ యేడాది 7లక్షల ఇళ్లు నిర్మిస్తాం

**మంత్రి కె.పార్థసారధి**



పక్కా గృహాల లేఅవుట్లను పరిశీలిస్తున్నమంత్రి కె.పార్థసారధి

**విజయవాడ ఆగస్టు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న వంద రోజుల్లో 1.55 లక్షల ఇళ్ళు నిర్మించేందుకు చర్యలు. 2029నాటికీ ఇళ్లులేని ప్రతి పేదవానికి పక్కాగృహం నిర్మిస్తాం. కాలనీలలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు >>2

## రాష్ట్రంలో గోద్రెజ్ రూ.2,800 కోట్ల పెట్టుబడులు



గోద్రెజ్ ఎండీ నాదిర్‌తో సీఎం చంద్రబాబు

**సంస్థ ఎండి నాదిర్‌తో సిఎం చంద్రబాబు చర్చలు**

**వివిధ పరిశ్రమల ఏర్పాటుకు గోద్రెజ్ సానుకూలం: సిఎం**

**విజయవాడ ఆగస్టు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో రూ.2800 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు గోద్రెజ్ సంస్థ ఆసక్తి వ్యక్తం చేసిందని, ఈ మేరకు కీలక చర్చలు జరిగాయని సీఎం చంద్రబాబు "ఎక్స్" వేదికలో పేర్కొన్నారు. తొలుత రూ.500 కోట్లు, మిగిలిన మొత్తాన్ని దశలవారీగా పెట్టుబడిగా పెట్టనుందని తెలిపారు. గోద్రెజ్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ఎండీ నాదిర్ గోద్రెజ్ నేతృత్వంలోని బృందంతో సమావేశం జరిగింది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలతో పాటు పలు అంశాలపై చర్చలు జరిగాయి. కేంద్ర ప్రాయోజిత పథకం నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్-ఆయిల్ పామ్‌ను రాష్ట్రానికి వర్తింపచేయడంపై చర్చించాం. అమరావతి, విశాఖలో పురుగు మందుల తయారీ పరిశ్రమలు, రొయ్యల మేతపై బేసిక్ కస్టమ్స్ డ్యూటీ మినహాయింపు ఆయిల్ పామ్ సాగుకు సంబంధించిన అంశాలపై చర్చించాం. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పెంచేలా వ్యవసాయ ఆక్వా, రియల్‌ఎస్టేట్ రంగాల్లో ఉన్న అవకాశాలపై అభిప్రాయాలను పంచుకున్నాం అని సీఎం వెల్లడించారు. సమావేశానికి సంబంధించిన ఫోటోలను ట్యాగ్ చేశారు. >>2

## జోగి రాజీవ్‌కు బెయిల్ మంజూరు

**జోగి రమేష్ ముందస్తు బెయిల్‌పై వచ్చే 3న తీర్పు**

**విజయవాడ,ఆగస్టు23,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి జోగి రమేష్ కుమారుడు రాజీవ్‌కు విజయవాడ ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. రాజీవ్ అగ్రిగోల్డ్ భూముల కొనుగోలు అంశంలో అనేక అవకతవకలకు,ఫోర్జరీ డాక్యుమెంటు సృష్టించడంతో పాటు ఆర్థిక అరాచకత్వానికి పాల్పడ్డారనే అభియోగాలున్నాయి.ఈ కేసులో ఆయనను ఏసీబీ ఇటీవల అరెస్ట్‌చేసింది.ప్రస్తుతం ఆయన విజయవాడజిల్లా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.ఈ నేపథ్యంలో రాజీవ్‌కు ఏసీబీ కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరుచేసింది. ఇక రాజీవ్ తండ్రి మాజీ మంత్రి జోగి రమేష్ సీఎం >>2

# ప్రభుత్వ వైఫల్యం వల్లే వరుస ప్రమాదాలు

**బాధితులకు అండగా ఉంటాం**

**అనకాపల్లిలో చికిత్సపొందుతున్న ఫార్మా బాధితులను పరామర్శించిన మాజీ సిఎం జగన్**



శుక్రవారం అనకాపల్లి ఆసుపత్రిలో ఫార్మా బాధితులను పరామర్శిస్తున్న మాజీ సిఎం జగన్

**అనకాపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త:** ప్రస్తుత కూటమి ప్రభుత్వం తీరుతో అన్ని వర్గాల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన అనకాపల్లి ఉషా ప్రేమ్ ఆసుపత్రిలో అచ్యుతాపురం, ఫార్మా కంపెనీలో జరిగినప్రమాదంలో తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. భాదితులకు తమ పార్టీ అండగా నిలుస్తుందని ధైర్యం చెప్పారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం ప్రభుత్వ వైఫల్యం కారణంగా కంపెనీ >>2

## టాప్ 5లో చంద్రబాబు

**దేశవ్యాప్త జనాదరణ అధికంగా గల సిఎం**

**విజయవాడ,ఆగస్టు23,ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్తంగా జనాదరణ కలిగిన టాప్-5 ముఖ్యమంత్రుల జాబితాలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడికి స్థానం దక్కింది. 'మూడ్ ఆఫ్ ది నేషన్'పేరుతో ఇండియా టుడే- సీ ఓటర్ దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో ఈ విషయం వెల్లడైంది.ఈజాబితాలో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌కు నాలుగవస్థానం దక్కింది. అత్యంత జనాదరణ పొందిన సీఎంగా ఉత్తర ప్రదేశ్‌ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తొలి స్థానంలో నిలిచారు.రెండవ స్థానంలో ఢిల్లీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్,మూడో స్థానంలో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఉన్నారు. సీఎంగా బాధ్యతలను చేపట్టిన రెండునెలల సమయంలోనే దేశంలోని ఐదుగురు అగ్రశ్రేణి సిఎంల జాబితాలోకి చంద్రబాబు వచ్చారు.

## రూ.4,500 కోట్లతో స్వర్ణ గ్రామ పంచాయతీలు

**మంత్రి కొల్లు రవీంద్ర**

**విజయవాడ ఆగస్టు 23 ప్రభాతవార్త:**రాష్ట్రంలోని 13326 గ్రామపంచాయతీలను రూ.4500 కోట్ల వ్యయంతో స్వర్ణ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు అబ్కారిశాఖ మంత్రివర్యులు కొలు రవీంద్ర పేర్కొన్నారు.శుక్ర >>2



గ్రామసభలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

## ప్రశ్నపత్రాలు లీకైతే కఠిన చర్యలు

**మంత్రి నారా లోకేష్**

**మంగళగిరి,ఆగస్టు 23,ప్రభాతవార్త :**వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు సిద్ధంగా ఉంచాలని రాష్ట్రవిద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.పాఠశాల విద్యఉన్నతాధికారులతో మంత్రిలోకేష్ ఉండవల్లిన >>2



శుక్రవారం అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి లోకేష్

24-8pg2exHMNWJQE.qxd:24-8pg2exHMNWJQE.qxd 02/01/01 9:49 AM Page 1





పోలెండ్ నుంచి రైలులో వచ్చిన ప్రధాని మోడీకి కీవ్ స్టేషన్ వద్ద ఘనంగా స్వాగతం పలుకుతున్న దృశ్యం

# ఉక్రెయిన్, రష్యా శాంతికి కదలండి

**కీవ్, ఆగస్టు 23:** ఉక్రెయిన్ రష్యా మధ్య నెలకొన్న వివాదాన్ని చర్చలు, దౌత్యమార్గాల్లోనే పరిష్కరించుకోవాలని భారత్ వైఖరిని ప్రధానిమోడీ స్పష్టం చేసారు. ఇరుదేశాలు సంప్రదింపులు జరపాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. ఇందుకోసం అన్నివిధాలా సాయం చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందని వెల్లడించారు యుద్ధం కొనసాగుతున్న వేళ ఉక్రెయిన్‌లో పర్యటించిన ప్రధానిమోడీ ఆ దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో అనేక విషయాలపై చర్చించినట్లు విదేశాంగశాఖ వెల్లడించింది. ఈ ప్రాంతంలో శాంతి నెలకొల్పేందుకు భాగస్వామ్య పక్షాలమధ్య వాస్తవిక సంప్రదింపులు అవసరమని పునరుద్ఘాటించింది. మోడీ వెంట విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తోపాటు జాతీయభద్రతా సలహాదారు అజిత్‌దోవల్ కూడాఉన్నారు. ఉక్రెయిన్‌లో సాధ్యమైనంత సత్వరమే శాంతిని నెలకొల్పేందుకు అన్నివిధాలుగా సహరించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఆదేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి మోడీ స్పష్టంచేసారని తెలిపారు. భేటీ సందర్భంగా సైనిక స్థితిగతులు, ఆహార ఇంధనభద్రతతోపాటు శాంతిని నెలకొల్పే మార్గాలపై ఇరువురునేతలు సుదీర్ఘంగా చర్చించినట్లు విదేశాంగమంత్రి తెలిపారు. మరోవైపు గ్లోబల్ పీస్ సమ్మిట్‌లో తన భాగస్వామ్యం కొనసాగించాలని భారత్‌ను ఉక్రెయిన్ కోరిందని విదేశాంగమంత్రి తెలిపారు. సమస్య పరిష్కారం కోసం ఇరుపక్షాలు పరస్పరం చర్చించుకోవాల్సిన అవసరం ఉందని భారత్ తన అభిప్రాయం చెప్పిందని జైశంకర్‌అన్నారు. అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు అనుగుణంగా సహకారం అందించుకునేందుకు ఇరువురునేతలు తమ సంసిద్ధతను వ్యక్తంచేసారని చెప్పారు. ఈ సందర్భంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో జులైలో మోడీ జరిపిన చర్చల వివరాలను జెలెన్‌స్కీకి వివరించారని అన్నారు.

**రెండుదేశాలమధ్య నాలుగు ఒప్పందాలు**

జెలెన్‌స్కీతో భేటీ క్రమంలో భారత్ ఉక్రెయిన్‌ల మధ్య నాలుగు ఒప్పందాలు కుదిరాయి. వ్యవసాయం, ఆరోగ్యం, సంస్కృతి, మానవతా సాయం అంశాలపై పరస్పరం సహకరించుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపింది. ద్వైపాక్షిక సంబంధాలతో పాటు వాణిజ్యం, ఆర్థిక అంశాలు, రక్షణ రంగం, ఫార్మాస్యూటికల్స్, వ్యవసాయం, విద్య అంశాలపై ఇరువురునేతలమధ్య చర్చలు జరిగాయని యుద్ధానికి సంబంధించే ఎక్కువ మాట్లాడుకోవడంజరిగిందనివిదేశాంగశాఖ వెల్లడించింది.

# 10 గంటలు రైలుప్రయాణం

**కీవ్, ఆగస్టు 23:** పోలండ్‌లోపర్యటన ముగించిన ప్రధానిమోడీ అత్యంత భద్రతతో కూడిన ప్రత్యేక రైలులో సుమారు 10గంటలపాటు ప్రయాణించి కీవ్‌కు చేరుకున్నారు. కీవ్‌లోని భారత సంతతి ప్రజలు రైల్వేస్టేషన్‌వద్దమోడీకి భారత పతాకాలు చేతబూని స్వాగతం పలి కారు. ఉక్రెయిన్‌లోని ఇస్కాన్ బృందసభ్యులు కూడా మోడీ పర్యటనకు హాజరయ్యారు. అనంతరం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మోడీకి స్వాగతం పలికారు. వారిద్దరూ ఆత్మీయ ఆలింగనంచేసుకున్నారు. 1991లో సోవియట్ యూనియన్‌నుంచి విడిపోయి ఉక్రెయిన్‌గా ఏర్పడితన తర్వాత భారత ప్రధాని ఆ దేశం సందర్శించడం ఇదే తొలిసారి. జెలెన్‌స్కీ స్వాగతం పలికి మోడీని తమ అధ్యక్షభవనం లోకి తోడ్కొని వెళ్లారు. తర్వాత చిన్నారుల గౌరవార్థం నిర్మించిన డాక్యుమెంటరీని జెలెన్ స్కీతో కలిసి ప్రధానిమోడీ వీక్షించారు. అలాగే రాజధాని నగరం క్యీవ్‌లో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ప్రధాని నివాళులర్పించారు. ఈసందర్భంగా భారత సంతతికి చెందిన కుటుంబాలు ప్రధాని మోడీతో కరచాలనంచేసేందుకు పోటీపడ్డారు. తమతమ మొబైల్ కెమేరాల్లోప్రధానితో విడియోలు తీసుకున్నారు. పోలెండ్‌నుంచి రెయిల్ ఫోర్స్ వన్‌లో ప్రధాని మోడీ కీవ్‌కు చేరారు. పదిగంటలపాటు ఆయన రైలులోప్రయాణించారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 23/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 078924
2nd Prize Rs.7000/- 80983
3rd Prize Rs.3500/-
06642 17958 19695 42016 46023
47429 56934 64012 76424 96133
4th Prize Rs.200/-
1481 1849 4332 4884 5850
6600 7377 8313 8654 9345
5th Prize Rs.100/-
0136 1355 1686 3716 4109
4695 4905 5464 5975 9351
6th Prize Rs.50/-
0137 1811 3613 4397 6332 8094
0315 1862 3617 4442 6366 8221
0421 2068 3661 4501 6417 8285
0480 2365 3775 4640 6541 8747
0522 2390 3848 4691 6547 8884
0663 2440 3859 4762 6645 9120
0669 2753 3948 5189 6669 9153
0766 2758 4059 5321 6721 9228
0771 2894 4084 5389 6793 9494
0800 2921 4124 5646 7038 9602
0847 2922 4201 5716 7052 9609
1015 2928 4212 5803 7363 9689
1194 2968 4273 5853 7535 9707
1418 3012 4274 5897 7767 9808
1428 3065 4296 5993 7793 9880
1541 3075 4324 6268 7901
1678 3126 4369 6329 8026

SINGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 915718
2nd Prize Rs.7000/- 50896
3rd Prize Rs.3500/-
00653 01171 08202 15181 24720
25052 34847 49701 57499 86103
4th Prize Rs.200/-
1810 2005 2916 4839 4947
5047 7388 7703 8691 9819
5th Prize Rs.100/-
2017 2765 3790 4775 6725
6831 7614 7804 9191 9198
6th Prize Rs.50/-
0048 1481 2697 4449 6248 8819
0170 1533 2971 4632 6306 8830
0231 1645 3010 4737 6553 8860
0331 1685 3031 4783 6566 8975
0388 1795 3051 4923 7620 9053
0448 1869 3224 4980 7808 9091
0496 1894 3558 5089 7924 9254
0526 1908 3587 5155 8058 9310
0709 1921 3773 5178 8099 9338
0792 1962 3801 5278 8140 9375
0864 2063 3884 5328 8258 9520
1045 2123 3909 5329 8316 9629
1129 2156 4073 5375 8351 9767
1196 2208 4087 5395 8389 9848
1202 2253 4101 5401 8439 9940
1228 2264 4106 5748 8568
1462 2377 4292 5865 8811

KUIL SERIES Dr No:8
1st Prize Rs.100000/- 934175
2nd Prize Rs.7000/- 30640
3rd Prize Rs.3500/-
02146 14061 26209 29305 48183
52184 75933 87514 88302 95376
4th Prize Rs.200/-
0367 2481 3733 4362 4779
4879 5453 8753 8970 9141
5th Prize Rs.100/-
1483 1771 2271 2858 4158
6135 6362 8856 8868 9341
6th Prize Rs.50/-
0072 1336 2994 4377 6437 8415
0281 1411 3014 4503 6456 8516
0326 1751 3125 4557 6723 8571
0383 1839 3126 4661 6733 8583
0498 1876 3177 4678 6762 8632
0511 1901 3299 4921 6835 8641
0783 2045 3319 5191 7237 8780
0928 2059 3345 5304 7404 8894
0954 2087 3370 5331 7534 8921
0957 2243 3411 5440 7768 8996
1012 2253 3487 5932 7839 9268
1039 2306 3512 5970 7928 9286
1163 2368 3568 6064 7957 9428
1182 2648 3715 6082 7967 9512
1238 2650 3968 6218 7981 9660
1252 2719 4043 6230 8046
1316 2874 4206 6333 8055

ROSA SERIES Dr No:8
1st Prize Rs.100000/- 425961
2nd Prize Rs.7000/- 21837
3rd Prize Rs.3500/-
12280 24801 27373 43772 63443
67569 67895 79618 91142 93603
4th Prize Rs.200/-
0469 1160 1295 1727 2747
2884 3134 4316 6075 9148
5th Prize Rs.100/-
2781 3243 3273 6035 6442
6648 7266 8218 9013 9609
6th Prize Rs.50/-
0039 1663 3399 5723 7051 8543
0138 1722 3427 5765 7067 8574
0232 1745 3583 5784 7147 8745
0311 1751 3645 5788 7292 8976
0365 1775 3807 5919 7441 9027
0428 1815 4282 5922 7670 9075
0763 1822 4431 6090 7697 9155
0816 1919 4563 6132 7706 9307
0866 1931 4600 6165 7767 9451
1043 2005 4610 6183 7814 9483
1121 2367 4887 6306 8057 9489
1172 2701 4891 6393 8078 9532
1240 2725 4981 6400 8119 9629
1399 2780 5126 6454 8294 9702
1547 2943 5268 6721 8367 9867
1561 3216 5341 6761 8431
1581 3334 5349 6954 8506

DEAR SERIES Dr No:8
1st Prize Rs.100000/- 542737
2nd Prize Rs.7000/- 90975
3rd Prize Rs.3500/-
03939 09380 20066 40325 43034
47641 53851 67795 83908 86461
4th Prize Rs.200/-
2779 2792 3623 4746 5062
5524 5958 7462 7963 9507
5th Prize Rs.100/-
4467 4706 5355 5649 5947
6078 6251 8337 9182 9989
6th Prize Rs.50/-
0629 1986 4126 5232 7199 8726
0633 1992 4191 5245 7205 8746
0689 2238 4300 5349 7442 8759
0804 2291 4392 5358 7478 8768
1093 2321 4404 5455 7643 8794
1096 2346 4548 5680 7664 8855
1115 2588 4622 5713 7668 8952
1118 2677 4698 5790 7743 9173
1268 2705 4826 5817 8005 9273
1435 2961 4835 6148 8040 9418
1557 3196 5015 6215 8078 9740
1609 3211 5023 6369 8151 9797
1638 3348 5042 6662 8230 9934
1654 3507 5082 6715 8253 9956
1731 3543 5113 6755 8280 9983
1789 3736 5132 6822 8658
1860 4088 5231 7178 8677

THANGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 118664
2nd Prize Rs.7000/- 86036
3rd Prize Rs.3500/-
10399 10531 16232 31137 32244
32780 33408 57813 67500 86948
4th Prize Rs.200/-
0008 0177 2475 4648 5022
5039 5332 5995 6231 6937
5th Prize Rs.100/-
0022 0289 0310 1354 4256
4356 5225 5913 8999 9362
6th Prize Rs.50/-
0084 1797 3334 5322 7326 8470
0285 1818 3374 5419 7408 8722
0314 1929 3460 5547 7421 8960
0371 2124 3463 5729 7610 8965
0731 2157 3708 5738 7685 8990
1002 2275 3934 5816 7756 9007
1061 2432 3952 6053 7802 9011
1103 2457 4038 6355 7841 9104
1168 2497 4053 6640 7862 9318
1276 2546 4191 6728 7939 9342
1324 2641 4628 6871 7973 9409
1405 2710 4671 7045 8053 9652
1453 2758 4806 7071 8106 9720
1460 2874 4849 7109 8113 9887
1512 2934 4908 7133 8174 9935
1522 3225 4951 7205 8188
1597 3308 5237 7248 8428

THE GOVERNMENT OF BODOLAND
Results of 23/08/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 264543
2nd Prize Rs.7000/- 20232
3rd Prize Rs.3500/-
07746 25969 27360 40026 46765
53820 58829 79729 85770 96282
4th Prize Rs.200/-
1964 2336 4511 4652 4764
6188 7754 8290 9472 9563
5th Prize Rs.100/-
1172 3137 4534 5024 5468
7221 7529 8266 8861 9930
6th Prize Rs.50/-
0020 2087 3858 5181 6754 8355
0055 2191 3866 5184 6790 8380
0093 2200 3939 5278 7190 8382
0154 2258 4176 5364 7194 8708
0581 2507 4224 5513 7248 8870
0762 2639 4308 5568 7297 8902
0816 2809 4381 5862 7298 8996
0831 2854 4454 5863 7451 9115
0852 2990 4725 6097 7484 9130
0979 3056 4749 6375 7625 9212
1027 3088 4785 6449 7627 9288
1086 3144 4802 6483 8138 9503
1228 3269 4903 6656 8151 9634
1311 3415 4923 6709 8154 9702
1525 3530 4962 6712 8187 9913
1640 3670 5061 6713 8335
1693 3677 5089 6747 8342

NALLANERAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 579223
2nd Prize Rs.7000/- 86190
3rd Prize Rs.3500/-
14050 19174 45794 52032 65199
73345 76661 83728 88843 99045
4th Prize Rs.200/-
1179 1203 1789 2825 5309
6199 6260 6371 6444 6841
5th Prize Rs.100/-
1207 1905 2690 2766 3012
6848 7098 8845 9221 9331
6th Prize Rs.50/-
0167 1342 2984 4614 6741 8754
0354 1362 3089 4769 6964 8847
0373 1378 3182 4798 7017 8848
0389 1462 3261 4829 7104 8994
0429 1784 3292 4977 7291 9295
0478 1921 3548 5125 7446 9339
0644 1955 3710 5616 7679 9522
0672 2023 3763 5664 7707 9556
0688 2074 3776 5687 8025 9615
0699 2197 3799 5764 8052 9662
0857 2302 3818 5858 8063 9791
0943 2407 3884 5877 8141 9796
0963 2499 3992 5898 8158 9855
1011 2704 4165 6017 8217 9869
1018 2710 4249 6570 8417 9943
1247 2871 4443 6615 8654
1322 2941 4551 6692 8706

KUMARAN SERIES Dr No:8
1st Prize Rs.100000/- 927596
2nd Prize Rs.7000/- 03415
3rd Prize Rs.3500/-
09928 11580 18045 22010 28354
41278 48226 48300 53095 79952
4th Prize Rs.200/-
0133 1535 4737 4743 4777
5291 6004 6506 7155 9177
5th Prize Rs.100/-
0490 6109 6866 7003 7921
8186 9056 9227 9510 9604
6th Prize Rs.50/-
0073 1712 3526 5293 7116 8457
0116 1809 3650 5333 7194 8493
0253 1812 3711 5579 7234 8594
0404 1930 4539 5665 7239 8782
0489 2023 4600 5678 7292 8790
0732 2057 4611 5737 7370 8821
0854 2165 4674 5758 7405 8914
0890 2172 4692 5788 7466 9048
1249 2176 4711 5799 7590 9075
1268 2303 4712 6009 7637 9094
1301 2664 4800 6022 7666 9110
1470 2891 4829 6184 7945 9309
1511 3021 4955 6196 8213 9496
1516 3057 5082 6237 8391 9515
1610 3365 5089 6254 8429 9933
1612 3373 5149 6443 8434
1672 3514 5224 6458 8446

VISHNU SERIES Dr No:8
1st Prize Rs.100000/- 968439
2nd Prize Rs.7000/- 02787
3rd Prize Rs.3500/-
06145 24702 30704 35808 42677
57997 66581 75335 79527 83369
4th Prize Rs.200/-
1850 2496 3113 4280 5428
6201 7028 7116 8693 9862
5th Prize Rs.100/-
0411 2271 2455 4942 5382
5790 7222 7495 8209 9590
6th Prize Rs.50/-
0113 1643 3237 4590 6251 7890
0143 1801 3371 4592 6521 7953
0187 1889 3446 4686 6556 7991
0252 2055 3517 4734 6698 8039
0310 2339 3528 4906 6722 8269
0359 2374 3542 4908 6782 8289
0509 2465 3543 4938 6793 8423
0560 2552 3650 5032 6891 8528
0762 2618 3699 5219 6947 8716
0772 2685 3832 5387 7198 8821
0903 2849 4016 5465 7210 8971
0982 2895 4055 5748 7211 9044
1048 2916 4135 5749 7216 9057
1119 2944 4243 5755 7275 9241
1300 2960 4286 5803 7400 9484
1427 3161 4476 5999 7643
1601 3168 4589 6018 7686

SWARNALAXMI SERIES Dr No:8
1st Prize Rs.100000/- 859305
2nd Prize Rs.7000/- 72818
3rd Prize Rs.3500/-
15959 26662 37733 48445 61221
61930 72457 83333 94305 94843
4th Prize Rs.200/-
0075 1453 4004 4064 6145
6716 7894 9240 9362 9894
5th Prize Rs.100/-
1164 3430 3617 3634 3920
6683 7085 7475 7533 9899
6th Prize Rs.50/-
0051 1702 3664 5183 7454 8620
0068 1707 3723 5289 7455 8642
0211 1849 3811 5364 7605 8673
0309 1940 3880 5409 7609 8697
0404 2052 4019 5441 7614 8732
0420 2057 4119 5515 7680 8867
0436 2153 4189 5516 7727 9026
0495 2333 4199 5522 7742 9079
0631 2580 4228 6128 7917 9235
1162 2639 4270 6275 8084 9521
1214 2720 4359 6401 8244 9526
1216 2851 4476 6591 8325 9529
1217 3025 4509 6744 8393 9626
1225 3036 4663 7135 8448 9884
1477 3135 4947 7182 8456 9886
1598 3431 5027 7244 8473
1680 3522 5171 7343 8583

LION SERIES Dr No:8
1st Prize Rs.100000/- 558615
2nd Prize Rs.7000/- 69995
3rd Prize Rs.3500/-
14453 14950 25955 36661 47736
69383 71722 82679 93355 93808
4th Prize Rs.200/-
2690 2866 5076 6308 7768
8152 8336 8483 9313 9563
5th Prize Rs.100/-
0596 2734 3180 3815 6314
6395 6932 7136 9130 9206
6th Prize Rs.50/-
0052 1798 3446 5778 7752 8641
0123 1899 3486 5796 7763 8675
0184 2102 4073 6257 7790 8725
0486 2119 4100 6265 7807 8763
0635 2219 4303 6792 7869 8816
0709 2222 4355 6796 7981 8840
0875 2282 4412 6797 7996 8878
0926 2314 4567 6800 8063 9012
1073 2451 4573 6964 8089 9072
1116 2481 4629 7053 8136 9128
1195 2495 4948 7148 8284 9379
1226 2606 5307 7198 8323 9525
1347 2724 5328 7255 8389 9739
1445 3151 5476 7303 8449 9884
1476 3176 5578 7420 8474 9934
1707 3417 5624 7679 8477
1731 3428 5643 7685 8539


# రాష్ట్రంలో గోద్రెజ్ రూ.2,800కోట్ల పెట్టుబడులు

>> మరో ట్వీట్‌లో పీ4 ప్రాజెక్టుగా పేదరికమనే అంశం లేకుండా అందరికి సంక్షేమ వర్తింప చేయవచ్చునన్నారు. తొలి పదిశాతం మంది సంపన్నులు అట్టడుగున ఉన్న 20% మందిని దత్తత తీసుకొని వారి అభ్యున్నతికి బాటలు వేసేలా విధాన రూపకల్పన చేస్తే పేదరికి నిర్మూలన వేగంగా జరుగుతుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో తాము ఈ విధానాన్ని అమల్లోకి తేబోతున్నట్లు ఆయన ప్రకటించారు. భారత్ ఆర్థికంగా 3వ స్థానానికి చేరుకోవడం ఖాయమైంది కాబట్టి 2047 కల్లా రెండు లేదా ఒకటో స్థానానికి ఎదిగేలా ముందుకెళ్లాలని అభిప్రాయపడ్డారు. వికసిత భారత్-2047 లక్ష్యసాధనకు అవసరమైన మార్గ సూచి (రోడ్ మ్యాప్) తయారు చేసేందుకు రైతుల ఆదాయాన్ని పెంచి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి వీలుగా నదుల అనుసంధానం చేయాలి. పేదరికం లేని సమాజం, జనాభా సమతుల్యతపైకసరత్తు చేసి ప్రణాళికలు రూపొందిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. అన్ని రంగాల్లో కృతిమమేథ (ఎఐ)నిను అనుసంధాం చేసామన్నారు. రాష్ట్రంలో ఏఐ విశ్వవిద్యాలయం ఏర్పాటుపై ఆలోచన చేస్తున్నామన్నారు. వ్యవసాయ రంగంలో కొత్త ఆవిష్కరణలు తీసుకొస్తామన్నారు, అట్టడగు స్దాయి వ్యక్తి జీవితాన్ని మార్చే విధంగా ప్రభుత్వ దార్శినిక ఉండాలన్నారు. మంచి విజన్ ఉండటంతో పాటు ప్రణాళికయుతంగా కార్యచరణ ఉండాలన్నారు. వృద్ధి రేటును 15శాతం సాధించడం తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు గ్రోత్‌రేటు సాధిస్తే తలసరి ఆదాయం పెరుగుతుంది, పేదల జీవనం మెరుగవుతుందన్నారు. సంపద సృష్టి పాలసీ 2047 విజన్ డాక్యుమెంట్ ఉండాలన్నారు. వికసిత ఆంధ్రప్రదేశ్-2947 కోసం విజన్ డాక్యుమెంటర రూపకల్పనను రాష్ట్ర ప్రభు త్వం చేపట్టింది. పట్టిసీమ ద్వారా జరిగిన నదుల అనుసంధాన ఫలితాన్ని ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రైతులు ఆస్వాదిస్తున్నారు. రాష్ట్రంలో పొలిటికల్ గవర్నెన్స్ అనేది ఉండాలి. దాన్ని 1995 లో అమలు చేశాం. మళ్లీ ఆ విధానం అమల్లో ఉండాలి. పబ్లిక్ పాలసీలతో దేశ గమనం మార్చవచ్చు. ప్రజల తలరాతలు మార్చవచ్చు అని నాడు చేసి చూపించాం. అమెరికాలో అమెరికన్స్ 65,900 డాలర్ల తలసరి ఆదాయం పొందుతుంటే భారతీయులు 1,19 లక్షల డాలర్ల తలసరి ఆదాయం పొందుతున్నారు. పాలసీలు ఇచ్చే ఫలితాలకు ఇదొక ఉదాహరణ. విభజన కష్టాలు అధికమించి మనం ముందుకు పోతున్న సమయంలో 2019లో జగన్ వచ్చి రాష్ట్రాన్ని 20నుచి 20 ఏళ్లు వెనక్కు తీసుకువెళ్లాడు. రాష్ట్రంలో నేడు ప్రభుత్వ అత్యవసర ఖర్చులకూ నిధులులేవు. అప్పుల కోసం కార్పొరేషన్లు పెట్టాడు. పిఎఫ్‌వంటి ఉద్యోగుల సొమ్మునూ ఇతర విభాగాలకు తరలించాడు. వాళ్లు దాచు కున్న సొమ్మును లాగేశారు. రాష్ట్రంలో 1,75 లక్షల ఎకరాల భూమినికొట్టేశారు. 5ఏళ్లలో రూ.40 వేల కోట్ల విలువైన భూములు మింగేశారు. మద్యంపాలసీని మార్చి డిస్టలరీలు అన్నీ హస్తగతం చేసుకున్నారు. వైకాంగ్రెస్ ప్రభుత్వం, జగన్ చేసిన పనులు చూస్తుంటే తీవ్రవాదులు, ఉగ్రవాదులు కాస్త బెటర్‌ఏమో అనిపిస్తుంది. ఐదు రోజులు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో గత ప్రభుత్వ విధానాలు ఇప్పటి ఆర్థిక పరిస్థితులు, సంపద సృష్టి తదితరంశాలు చర్చించామన్నారు.

# ప్రభుత్వ వైఫల్యం వల్లే వరుస ప్రమాదాలు

>>లలో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయిని అన్నారు. ప్రమాదం జరిగాక ప్రభుత్వం ఆలస ్యంగా స్పందించడం వలన ప్రమాద తీవ్రత పెరిగిందని అన్నారు. కోటిరూపాయలు ఇవ్వా లని డిమాండ్ చేసేవరకూ ప్రభుత్వం స్పందించలేదని అన్నారు. విశాఖ ఎల్జీ పాలిమర్స్‌లో తెల్లవారి 3.40గంటలకు ప్రమాదం జరిగితే 5గంటలకు జిల్లా అధికార యంత్రాంగం మొత్తం అక్కడ ఉండి సహాయక చర్యలు మొదలెట్టారని అన్నారు. ముఖ ్యమంత్రిగా ఉన్నతాను ఉదయం 11గంటలకు అక్కడకు చేరుకుని బాధితులను పరామర్శించి అక్కడికక్కడే కోటి రూపాయలు ప్రకటించడం జరిగిందని అదీ పాలన అంటే అని వివరించారు. జగన్ బాధితులు వద్దకు వస్తున్నాడని తెలుసుకుని ఈముఖ్యమంత్రి కదిలివచ్చారని అన్నారు. ఏ ప్రభుత్వం లోనైనా ప్రమాదాలు జరగడం సహజమని అయితే అప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఎంత వేగంగా స్పందించిందన్నదే ముఖ్యమని అన్నారు. తాను అధికారంలో ఉన్నప్పుడు కంపెనీల భద్రత విషయంలో ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో సమీక్షలు జరిపే వాడినని వివరించారు. అంత చక్కని పాలన అందిస్తే గత ప్రభుత్వ వైఫల్యాల వలనే ఈ ప్రమాదాలంటూ చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

# జోగి రాజీవ్‌కు బెయిల్ మంజూరు

>> చంద్రబాబు ఇంటిపై దాడి చేసిన ఘటనలో హైకోర్టు ముందస్తు బెయిల్‌కు పిటిషన్ దాఖలు చేసారు. ఆయన పిటిషన్‌పై హైకోర్టులో నేడు విచారణ ముగిసింది. పిటిషన్‌పై సెప్టెంబరు3న తీర్పు వెలువరిస్తామని హైకోర్టు ధర్మాసనం తెలిపింది. ఈ కేసులో ఇప్పటికి రెండు పర్యాయాలు జోగిరమేష్‌ను మంగళగిరి పోలీసులు న్యాయవాది సమక్షంలో రెండు పర్యాయాలు విచారించారు. ఆయన విచారణకు సహకరించడం లేదని పోలీసులు వెల్లడించారు. ఇప్పటికే ఈ కేసులో హైకోర్టులో జోగి ముందస్తు బెయిల్‌కు మంజూరు చేసారు. నేడు విచారణ ముగిసింది.

# రూ.4,500 కోట్లతో స్వర్ణ గ్రామ పంచాయతీలు

>>వారం మచిలీపట్నం మండలంలోని భోగిరెడ్డిపల్లి, చిన్నాపురం గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ గ్రామసభల్లో మంత్రివర్యులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి మంత్రివర్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పూర్వపు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి స్వాతంత్ర సమరయోధులు టంగుటూరి ప్రకాశం పంతులు గారి 152 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మంత్రివర్యులు మాట్లాడుతూ దార్శనిక నాయకులైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆశయ సాధకులైన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచనలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 13326 గ్రామ పంచాయతీలలో గ్రామాల అభివృద్ధి కోసం గ్రామ సభలు నిర్వహించిదేశంలోని చరిత్ర సృష్టించామన్నారు.

# సీమలో 'స్కిల్' వర్సిటీ

>> చేశారని మరో రూ.1500కోట్లు మరళా పంచాయతీలకు ఇస్తామని ప్రకటించారు. మైసూరి వారి పల్లె వేదికగా స్థానిక సర్పంచ్ సంయుక్త స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటి ఏర్పాటుచేయాలని కోరడం ఆశ్చర్యం వేసిందని తనకు కూడ ఈ ఆలోచనరాలేదన్నారు. కూటమి ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ గణాంకాలు సేకరించాలని నిర్ణయించామని యూనివర్సిటీ ఆలోచన తమకు రాలేదని పేర్కొన్నారు. ఏదిఏమైనా రాయలసీమలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ఏర్పాటుకు ముందుకు వెళతామని ప్రజల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. గ్రామ పంచాయతీల్లో ప్రజల అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వ భూమి లేదంటే ఆవేదన కలుగుతోందన్నారు. మైసూరివారి పల్లెలో పంచాయతీ కేంద్రం లేదని ప్రజలు, పిల్లల కోసం ప్లే గ్రౌండ్ కావాలని అడిగారని ప్రభుత్వ భూమే లేకపోతే ఇది ఎలా సాధ్యం అని ప్రశ్నించారు. దాతల దయాదాక్షిన్యాలతో ఆధారపడాల్సిందేనా అని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములు ఏమయ్యాయని ప్రశ్నించారు. గ్రామాల్లో ప్రభుత్వ భూములు కాపాడేందుకు అవసరమైన 'గూండా యాక్ట్' తీసుకువస్తామని ప్రకటించారు. పదవి తనకు అలంకారం కాదని ప్రజల కోసం అహర్నిషలు పనిచేస్తా అన్నారు. సినిమా జీవితం వేరు, నిజజీవితం వేరు అని పేర్కొన్నారు. సినిమా, రాజకీయంపై తనకు స్పష్టత ఉందని ప్రకటించారు. గ్రామ సభలతో జవాబుదారితనం పెరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 13,376 గ్రామ సభల్లో కోటి మంది ప్రజలు పాల్గొన్నారని పేర్కొన్నారు. ప్రజల అండదండలు ఉంటే ఏమి చేసేందుకు అయినా కూటమి ప్రభుత్వం సిద్ధం అన్నారు. రైల్వేకోడూరును పండ్ల రాజధానిగా చేస్తానన్నారు. కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు ప్రత్యేకంగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. అరకులో కాఫీ ఎలాగో, లేపాక్షిలో చేతి వృత్తులు ఎలాగో ఆ విధంగా పంచాయతీల్లో ఏదో ఒక ప్రత్యేకత ఏర్పరచుకోవాలని పండ్ల కేంద్రంగా రైల్వేకోడూరును అభివృద్ధి చేసేందుకు తాను కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు. ప్రజల్లో మార్పు రాకపోతే నాలాంటి వారు 10వేల మంది వచ్చినా దేశం బాగుపడదని అన్నా హజారే స్ఫూర్తితో రేలే గావ్ అభివృద్ధి నినాదంతో రాష్ట్రంలో గ్రామ పంచాయతీలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు అంకితభావంతో పనిచేస్తామన్నారు. ఈ గ్రామ సభలో పంచాయతీ కోసం 8సెంట్ల స్థలాన్ని దానం చేసేందుకు ముందుకు వచ్చిన కారుమంచి నారాయణ అనే రైతుతో పవన్ కళ్యాణ్ సెల్ఫి దిగారు. నారాయణను ఆదర్శంగా తీసుకొని ప్రజల అవసరాలు తీర్చేందుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ కృష్ణ తేజ, స్థానిక ఎమ్మెల్యే అరవ శ్రీధర్ బాబు, రైల్వేకోడూరు ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు, తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్ రాజు, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి కాటంశెట్టి నాగేంద్ర, స్థానిక సర్పంచ్ సంయుక్త, రాజంపేట సబ్ కలెక్టర్ నైదియా దేవి, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



శుక్రవారం స్వర్ణ వానపల్లి గ్రామసభ వద్ద సిఎం చంద్రబాబుకు సమస్యలు విన్నవిస్తున్న స్థానికులు

# అన్ని గ్రామాల్లో సిమెంట్ రోడ్లు

>> మండలంలోని వానపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న గ్రామ సభలో పాలొ ్గన డానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కోసం పి.గన్నవరం నియోజకవర్గం అయినవిల్లిలో కోనసీమ జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆధ్వర్యంలో హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేశారు. తొలుత కొత్తపేటలో హెలిప్యాడ్ ను ఏర్పాటు చేసినప్పటికీ వర్షం కారణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన షెడ్యూల్‌లో సైతం స్వల్ప మార్పులు చేశారు. కుంభవృష్టి ్గా కురుస్తు ్తన్న వర్షానికి ముఖ్యమంత్రి వానపల్లి పర్యటన ఉంటుందా లేదా అనే డైలమాలో అధికార యంత్రాంగం అంతా ఉన్న పర్యటనలో స్వల్ప మార్పుతో చంద్రబాబు గ్రామసభకు చేరుకున్నారు. అయినవిల్లిలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ్ద జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, అమలాపురం ఎంపి గంటి హరీష్ మాధుర్, ఎమ్మెల్యేలు బండారు సత్యానందరావు, సుబ్బా రాజు, టిడిపి పొలిటీబ్యూరో సభ్యుడు రెడ్డి ్డ సుబ్రహ్మణ్యం, చిక్కాల రామచంద్రరావు, నామ న రాంబాబు తదితరులు ముఖ్యమంత్రి చంద్ర బాబును కలిశారు.

# ఈ యేడాది 7లక్షల ఇళ్లు నిర్మిస్తాం

>> పార్థసారథి. పేదలకు మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం బాధ్యత రాహిత్యం కారణంగా సుమారు 4 వేల 500 కోట్ల రూపాయల నిధులు ఇతర అవసరాలకు వినియోగించడం జరిగిందన్నారు. పేదవాని సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని ఈ ఏడాది ఏడు లక్షల ఇళ్లను నిర్మించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికతో ముందుకు వెళ్తుందని కాలనీలలో అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గాజుల పేట లేఅవుట్, ఈలప్రోలు వద్దనిర్మిస్తున్న పక్కా గృహాలు లేఅవుట్, జి కొండూరు లేఅవుట్ మైలవరం మండలం పురాగుట్ట లేఅవుట్‌లను రాష్ట్ర గృహ నిర్మాణ సమాచారం పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్థానిక శాసనసభ్యులు వసంత సెక్రటరీ అజయ్ జైన్‌లతో కలిసి పరిశీలించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ 2016 నుండి ఇప్పటివరకు పేదలకు 21 లక్షల గృహాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గృహ నిర్మాణాలను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కాలనీల ద్వారా నిర్మిస్తున్న గృహాలను 2025 నాటికి పూర్తి చేయాలన్నా సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం గాజులపేటలో 33 ఎకరాలలో 1406 గృహాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈలప్రోలు సమీపంలో 12.97 ఎకరాలలో 709 గృహాలు జి కొండూరు సమీపంలో 12.42 ఎకరాలలో 360 గృహాలు మైలవరం సమీపంలోని పురాగుట్ట వద్ద 33.85 ఎకరాలలో 1147 గృహాలను ఒక వంతు మాత్రమే పూర్తయ్యాయని మిగిలిన గృహాలనిర్మాణం చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహిస్తున్నామన్నారు.

# ప్రశ్నపత్రాలు లీకైతే కఠిన చర్యలు

>> నివాసంలో శుక్రవారం సమీక్షించారు. ఈ సందర ్భంగా లోకేష్ మాట్లాడుతూ పాఠ్యపుస ్త కాలను సకాలంలో అందించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. అనకాపల్లి అనాథ శరణాలయంలో కలుషితాహారం తిని ముగ్గురు విద్యార్థులు మృతిచెందిన ఘటనపై మంత్రి విచారం వ్యక్తంచేస్తూ ఆ సంఘటన పూర్వాపరాలపై ఆరా తీశారు. ఏజెన్సీసూ ్ళతో పాటు ప్రైవేట్ వ్యక్తులు నడిపే ఆశ్రమాలు కూడా నిరంతరం ట్రాక్‌చేస్తూ పర్యవేక్షించాలన్నారు. పాఠశాలల్లో ఇంటర్నల్, ఎక్స్ టర్నల్ ప్రశ్నాపత్రా లు ఏ స్థాయిలో లీకైనా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష ్టంచేశారు. సెప్టెంబర్ లో మెగా పేరెంట్ - టీచర్స్ సమావేశాన్ని ఘనంగా నిర్వహిం చడానికి ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. అదేవిధంగా అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల్లో సైన్స్ ఫేయిర్, స్పోర్ట్ ్స మీట్స్ నిర్వహించాలని విద్యార్థుల్లో క్రీడానైపుణ్యాలను పెంపొందించేందుకు అవసరమైన స్పోర్ట్ ్స కిట్స్ అందజేయాలన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లికి బెయిల్ మంజూరు

>> పిన్నెల్లి ప్రస్తుతం నెల్లూరు సెంట్రల్ జైల్లో ఉన్నారు. హైకోర్టు బెయిల్ ఇవ్వడంతో ఆయన జైలు నుంచి విడుదల కానున్నారు. పిన్నెల్లి విడుదలవుతున్న నేపథ్యంలో నెల్లూరు జైలు వద్ద భద్రతను పెంచారు. జైలు వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 24-08-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
పంచమి ఉ.7.52, షష్ఠి తె.5.30,
అశ్వని సా.6.05,
వర్జ్యం మ.2.23-3.52, 2) తె.3.09-4.40
దు.ఉ.6.00-7.38
శుభసమయం : ఉ.7.40-8.20
సా.6.30-7.30
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ప్రత్యర్థులను సైతం అనుకూలంగా మార్చుకుంటారు. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

**వృషభం :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం వల్ల కొంత ఊరట చెందుతారు.

**మిథునం:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారు అరుదైన సత్కారాలు పొందుతారు.

**కర్కాటకం :** ఆర్థిక విషయాలలో ఒడిదుడుకులు ఎదురైనా అధిగమిస్తారు. అకారణంగా వివాదాలు ఏర్పడుతాయి.

**సింహం:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. షేర్లు, భూముల క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**కన్య :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**తుల :** కాంట్రాక్టుల కోసం చేసే యత్నాలలో ఆటంకాలు ఎదురైనా సన్నిహితులు సాయం అందిస్తారు.

**వృశ్చికం:** నిరుద్యోగులకు వచ్చిన వార్త కొంత ఊరట కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు.

**ధనుస్సు:** ఉద్యోగుల విధి నిర్వహణలో ఒత్తిడులు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

**మకరం:** ఎన్ని ఆటంకాలు ఎదురైనా పనుల నిదానంగా పూర్తి చేస్తారు. ఇతరుల విషయాల్లో జోక్యం తగదు.

**కుంభం:** సోదరుల నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి.

**మీనం :** దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకుంటారు. విలువైన వస్తు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

24-8Pg3exHMNWJQECLK.qxd:24-8Pg3exHMNWJQECLK.qxd 02/01/01 9:45 AM Page 1



# టంగుటూరి ఆశయ సాధనకు కృషి చేద్దాం



ఆంధ్రకేసరి ప్రకాశం పంతులకు నివాళి అర్పిస్తున్న మంత్రి సవిత

**విజయవాడ ఆగస్టు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ఆశయ సాధనకు ఐక్యంగా కృషి చేద్దామని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖా మాత్యులు ఎస్.సవిత పిలుపునిచ్చారు. టంగుటూరి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి తాడేపల్లి మంత్రి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆమె పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యోద్యమంలో టంగుటూరి ప్రకాశం పంతులు కీలకపాత్ర పోషించారన్నారు. తుపాకులు ఎక్కుపెట్టిన బ్రిటీష్ సైనికులకు తమ గుండెను చూపి, దమ్ముండే కాల్చండి అని ఎదురొడ్డి నిలిచిన ధీశాలి ప్రకాశం పంతులు అని ఆమె కొనియాడారు. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో మూడేళ్ల జైలు శిక్ష కూడా అనుభవించారన్నారు. తొలి భాషాప్రయుక్త రాష్ట్రమైన ఆంధ్ర రాష్ట్రానికి ఆయన మొదటి ముఖ్యమంత్రిగా సేవలందించారన్నారు. మద్రాసు ప్రెసిడెన్సీకి ప్రధాన మంత్రిగా కూడా పంతులు పనిచేశారన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు ప్రకాశం జిల్లా ఒంగోలు వాసి కావడం ఎంతో గర్వకారణమాన్నరు. టంగుటూరి జీవితం నేటి యువతకు ఎంతో ఆదర్శమని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు అందరమూ ఐక్యంగా కృషి చేద్దామని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**బిసి సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత**

# ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం స్ఫూర్తిదాయకం:సిఎం చంద్రబాబు

**విజయవాడ ఆగస్టు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా సేవలు అందించిన ప్రకాశం పంతులు 153 వ జయంతి నేడు. రాజకీయాలలో ప్రకాశం పంతులు అనేక పదవులు చేపట్టారు. 1899లో రాజమహేంద్రవరంలో హేమాహేమీలను ఓడించి పురపాలక కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. అనంతరం పుర పాలక సంఘం అధ్యక్షుడిగా, మద్రాస్ సౌత్ శాసనసభ ఎన్నికల్లో, కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడిగా పలు పదవులు చేపట్టారు. 1953 అక్టోబర్ 1న ఏర్పడిన ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా ప్రకాశం పంతులు ప్రమాణ స్వీకారం చేశారు. న్యాయవాదిగా క్షణం తీరక లేకుండా గడిపే ప్రకాశం పంతులు మహాత్మా గాంధీ పిలుపుతో న్యాయవాద వృత్తికి స్వస్తి పలికి స్వాతంత్ర సంగ్రామం వైపు కదిలారు. ఉప్పు సత్యాగ్రహంలో కీలకపాత్ర పోషించారు. ఒంగోలు మండలం దేవరంపాడులోని తన నివాసాన్నే ఉద్యమానికి శిబిరంగా మార్చుకున్నారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలు శిక్షను సైతం అనుభవించారు. స్వరాష్ట్ర సాధనలోనూ ప్రకాశం పంతులు కీలక పాత్ర పోషించారు. 1940లో ఏలూరు, విశాఖపట్టణం మహాసభల్లో ప్రత్యేక ఆంధ్ర ఆవశ్యకతపై ఆయన చేసిన ప్రసంగాలు తెలుగు ప్రజల హృదయాలను తాకాయి. కాంగ్రెస్ మహాసభల్లో ప్రత్యేక రాష్ట్ర తీర్మానానికి రాజగోపాలాచారి అంగీకరించుకుంటే ఈ విషయాన్ని అప్పటి జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ దృష్టికి ప్రకాశం పంతులే తీసుకెళ్లారు. తుపాకీ గుండుకు ఎదురుగా గుండె పెట్టి పోరాడిన ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నిరాడంబరత, నిజాయతీ, పట్టుదల, క్రమశిక్షణ,నమ్మిన సిద్ధాంతం కోసం ఎంతటి వారినైనా ఎదిరించడం ప్రకాశం పంతులు నైజమని ప్రశంసించారు. ప్రజా సంక్షేమమే ఊపిరిగా జీవించిన ఆంధ్రకేసరి, తెలుగువారి సాహసానికి, పౌరుషానికి ప్రతీక అని కొనియాడారు. టంగుటూరి ప్రకాశం పంతులు జయంతతి సందర్భంగా విశిష్ట వ్యక్తిత్వాన్ని, పోరాటాన్ని స్మరించుకుంటూ ఆయన స్మృతికి నివాళులు అర్పిద్దామన్నారు.

# తిరుమల సమాచారం

## తిరుమలేశుని దర్శించిన 'బంగారు' భక్తులు!



**తిరుమల,ఆగస్ట్ 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠవాసుడు అత్యంత సంపన్నవంతమైన దేవుడు... బంగారు దేవుడుగా కీర్తింపబడు తున్నాడు. అలాంటిది ఏకంగా స్వామివారి భక్తులు ఒంటినిండా బంగారు ఆభరణాలు ధరించి దర్శనానికి వస్తే సామాన్యభక్తులు వారిని చూసి నోటిన వేలువేసుకుని ఆశ్చర్యపోవడం కనిపించింది. అయితే ఈ బంగారుభక్తులు తిరుమల ఆలయంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వివరాల్లోకి వెళితే...మహారాష్ట్ర పూణేకు చెందిన గోల్డ్‌మాన్‌లు సన్నీనవవాగ్చోరీ, సంజయ్‌దత్తాత్రయ గుజార్, ప్రీతిసోనిలు మెడలో, చేతులకు అమూల్యమైన బంగారు కడియాలం, బ్రాన్‌లెట్లు, వ్రేళ్ళకు ఉంగరాలు, మెడలో అంతకుమించి పెద్దపెద్ద బంగారు ఆభరణాలు ధరించి మొత్తం 25కిలోలపైగా నగలు ధరించి తిరుమలకు వచ్చారు. శుక్రవారం ఉదయం శ్రీవాణి వివిపి బ్రేక్‌లో దర్శనానికి ఆలయంలోనికి చేరుకున్నారు. దర్శనం చేసుకుని ఆలయం వెలుపలకు రావడంతో అక్కడ ఉన్న భక్తుల దృష్టిని ఆకర్షించారు. ఒంటినిండా బంగారంతో బంగారుదేవుడు ఏడుకొండల స్వామిని దర్శించు కున్నారు. అయితే ఇంత భారీమొత్తంలో బంగారునగలు ధరించిన వీళ్ళకు 15మంది భద్రత సిబ్బంది కాపలాగా రావడం మరో విశేషం. చివరకు భక్తులు బంగారు భక్తులతో ఫోటోలు దిగడానికి ఉత్సాహం చూపారు. ఇదిలా ఉండగా ఈ భక్తులు వచ్చిన కారుకు కూడా బంగారు కోటింగ్‌తోనే ఉండటం ఆశ్చర్యం. వాళ్ళు కారెక్కి వెళ్ళేవరకు భక్తులు అలానే చూస్తూ నిల్చుండిపోయారు.


**IREL (ఇండియా) లిమిటెడ్**

(ఒక భారత ప్రభుత్వ రంగ సంస్థ - అణుశక్తి విభాగం)

ప్రభాదేవి, ముంబై-400 028

CIN: U15100MH1950GOI008187

ప్రకటన నం. CO/HRM/31/2024

IREL (ఇండియా) లిమిటెడ్, మినీ రత్న-I CPSE, క్రింది ఉద్యోగానికి రిటైర్డ్ మాజీ సైనికోద్యోగి నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతోంది. దరఖాస్తుల దాఖలుకు చివరి తేది: 11.09.2024.

| ఉద్యోగం పేరు | గ్రేడ్ | పే స్కేల్ (రూ.లలో) | ఉద్యోగాల సంఖ్య & రిజర్వేషన్ |
|---|---|---|---|
| సీనియర్ మేనేజర్ (సెక్యూరిటీ) | E-4 | 70000-200000 | 1 UR |

అర్హులైన మరియు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు పెట్టుకోవడానికి మరియు వివరాలకు IREL వెబ్‌సైట్ www.irel.co.in యొక్క కెరీర్ సెక్షన్ దర్శించ కోరుతున్నాము.

CBC 48129/12/0002/2425


# త్వరలో జాతీయ, అంతర్జాతీయ మద్యం బ్రాండ్లు:మంత్రి కొల్లు రవీంద్ర



**విజయవాడ ఆగస్టు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా హయాంలో రాష్ట్రం నుంచి తరిమేసిన జాతీయ అంతర్జాతీయ మద్యం బ్రాండ్లను త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రకటించారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఆల్కహాలిక్ బెవరేజస్ కంపెనీలు,గ్రెయిన్ బేస్డ్ డిస్టలరీస్ అసోసియేషన్ ప్రతినిధులతో సచివాలయంలో గురువారం ఆయన సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారులు కోరుకునే బ్రాండ్లన్నీ అందుబాటులో ఉంచుతామన్నారు. గ్రెయిన్ బేస్డ్ డిస్టలరీలు ఉత్పత్తి చేసే మద్యాన్ని విదేశాలకు ఎగుమతికి అవకాశం కల్పించాలని సంఘం ప్రతినిధులు కోరగా మంత్రి అంగీకరించారు.

# సంకట చతుర్థి హోమాలు, అభిషేకాలు



**శ్రీకాళహస్తి,ఆగస్టు 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అంజంజి వినాయక ఆలయం వద్ద శుక్రవారం సంకట చతుర్థి సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. ముఖ్యఅతిదిగా ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్ హాజరైన పూజల్లో గణపతి హోమాలను ఏర్పాటు చేసారు. గతంలో ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన తరువాత ఆలయంలో పలు సేవలకు శ్రీకారం చుట్టారు. ఈ నేపధ్యంలోనే సంకటహర చతుర్థశి ఏర్పాటు చేసారు.ప్రతి కుటుంబం గణపతి హోమాలు జరుపుకునే రీతిలో ఏర్పాట్లు చేసారు.ఆయన ఈ సేవను అర్జిత సేవగా మార్చారు. ఆలయంలోని మహిమాన్వితుడై అంజంజి వినాయక ఆలయం వద్ద పూజలు నిర్వహించారు.ఆలయార్చకులు, వేదపండితులు కలశ స్థాపన గావించారు. శాస్త్రోక్తంగా గణపతి హోమాన్ని నిర్వహించారు. స్వామి వారికి విశిష్ట అలంకారం నిర్వహించారు. ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పూజలు నిర్వహించారు. ఎఇఒ లోకేష్‌రెడ్డి ఆలయ ఇన్స్పెక్టర్ నాగభూషణం, ఆలయ ఇన్స్పెక్టర్ సుదర్శనంనాయుడు వేదపండితులు శ్రీవత్సవ, అర్చకులు అనిల్‌శర్మ, పరిచారకులు రాజేశ్ శర్మ,ధర్మకర్తల పాల్గొన్నారు. ఆలయంలోనిర్వహించేసేవలకు భక్తుల నుంచి ప్రత్యేక గుర్తింపు వస్తుంది.శుక్రవారం నాటి కార్యక్రమాల్లో పొరుగురాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు కూడా పాల్గొన్నారు.

# రాష్ట్రానికి రూ.2547 కోట్ల సర్దుబాటు

**విజయవాడ ఆగస్టు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ తరఫున ఆంధ్రప్రదేశ్ చెల్లిస్తూ వచ్చిన అప్పు మొత్తం రూ.2547 కోట్ల నిధులను కేంద్రం సర్దుబాటు చేసింది. ఆ నిధులను తెలంగాణ ఖాతా నుంచి ఏపీకి సర్దుబాటు చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విదేశీ ఆర్థిక సాయంతో అనేక పథకాలు చేపట్టారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన రుణాలను ఏపీ చెల్లిస్తూ వస్తోంది. ప్రాజెక్టులు తెలంగాణలో ఉన్నా అప్పుల విభజన జరగకపోవడంతో ఏపీ ఖాతా నుంచే వాటి చెల్లింపులు సాగిపోతున్నాయి. ఎప్పటి నుంచో ఈ నిధులను సర్దుబాటు చేయాటంటూ రాష్ట్రం పట్టుపడుతోంది. అనేక వేదికలపై ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ వస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం గురువారం రూ.2547 కోట్ల నిధులను ఏపీకి సర్దుబాటు చేసింది.

# వారధిలో భూములు ఆరోగ్య సమస్యలపై అర్జీలు ఎక్కువ : మంత్రి సత్యకుమార్



**విజయవాడ ఆగస్టు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** భారతీమ జనతా పార్టీ నిర్వహిస్తున్న వారధి కార్యక్రమంలో ప్రజల నుంచి భూములు, ఆరోగ్య సంబంధ సమస్యలపై ఎక్కువగా వినతులు వస్తున్నాయని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఆయన అర్జీలు స్వీకరించారు. వివిధ సమస్యలతో పాటు వైద్య ఆరోగ్య శాఖలో బదిలీలు, డిప్యుటేషన్లు కోరుతూ పలువురు ఉద్యోగులు వినతిపత్రాలు అందజేశారు. సీఎం సహాయ నిధికి సంబంధించి 15 వినతులు వచ్చాయి. మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాం. మూడు కేటగిరీలుగా సమస్యల్ని విభజించి, తక్షణం పరిష్కరించాల్సిన వాటిని ముందుగా చేపడతున్నాం అని తెలిపారు. మహిళలు ఎదుర్కొంటున్న ఎండోమెట్రియాసిస్ సమస్యపై తాను ప్రపంచమంతా తిరుగుతూ అవగాహన కల్పిస్తున్నానని లండన్‌కు చెందిన ఓ అంకుర సంస్త సీఈఓ నాటలీ మంత్రికి వివరించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని ఆమె వినతిపత్రం అందజేశారు. జూనియర్ డాక్టర్ల సమ్మె విరమించడం సంతోషకరమని మంత్రి సత్యకుమార్ అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. వైద్యులు రక్షణపై సుప్రీంకోర్టు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి హామీ లభించిందని తెలిపారు. పని ప్రదేశాల్లో వైద్యుల భద్రతకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. వైద్యుల డిమాండ్లు పరిశీలించి చిత్తశుద్ధితో అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలోనూ వైద్యుల రక్షణకు సీఎం చంద్రబాబు కృత నిశ్చయంతో ఉన్నారని సత్యకుమార్ చెప్పారు.

# నేషనల్ స్పేస్‌డేలో మురిసిన జాతీయ జెండా

## - చంద్రయాన్‌కి వాడవాడలా జేజేలు - ఇండియా స్పేస్ సాగా పేరుతో ముగిసిన తొలి ఉత్సవాలు



భారత అంతరిక్ష దినోత్సవంలో మాట్లాడుతున్న రాష్ట్రపతి ద్రౌపదిముర్ము

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 23 ప్రభాతవార్త** ప్రపంచంలో తొలిసారి చంద్రుని దక్షిణ ధ్రువంపైకి ఉపగ్రహాన్ని పంపించి చరిత్ర సృష్టించిన ఇస్రో శాస్త్రవేత్తలు ఇక ముందు చంద్రునిపైకి మనిషిని కూడా పంపిస్తామని సగర్వంగా ప్రకటించారు. చంద్రునిపై మట్టిని సేకరించి భూమికి తీసుకురావడం కూడా తమ ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు. శుక్రవారం అంతరిక్ష స్పేస్ దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలోని భారత మండపంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చంద్రయాన్-3 విజయం సరిగ్గా ఏడాది పూర్తి చేసు కున్న న వం య ా న ప్రధానమంత్రి ప్రకటించినట్లు ఆ రోజును దేశం గర్వంగా గుర్తుంచుకుంటూ నేషనల్ స్పేస్‌డేగా ప్రకటించారు. ఈ ప్రథమ ఉత్సవంలో ఒకవైపు సైన్స్ ప్రాధాన్యత తెలియజేస్తూ మరోవైపు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు విలువనిస్తూ ఈ కార్యక్రమాన్ని జరిపారు. భారత మండపంలో జరిగిన కార్యక్రమంలో దేశంలోని వివిధ ఇస్రో కేంద్రాల డైరెక్టర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. కేంద్రమంత్రి డాక్టర్ జితేంద్రసింగ్‌తో పాటు ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ తదితరులు ద్రౌపది ముర్ముతో కలిసి ప్రసంగించారు. ప్రత్యేకించి షార్ శాస్త్రవేత్తలు, అధికారులు ఈ కార్యక్రమానికి పెద్దసంఖ్యలో హాజరయ్యారు. షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్ తో పాటు కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి, పలువురు డిప్యూటీ డైరెక్టర్లు హాజరయ్యారు. చంద్రయాన్-3 ప్రయోగ విజయంలో కీలకపాత్ర పోషించిన ఎంతో మందికి ఈ సందర్భంగా ద్రౌపది ముర్ము చేతులు మీదుగా అవార్డులు ప్రదానం చేశారు. వారిలో శ్రీహరికోటలో రేంజ్ ఆపరేషనల్ డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్న గ్రహందొరై ఉన్నారు. యుఆర్ రావు శాటిలైట్ సెంటర్‌లో పనిచేసే మహిళా శాస్త్రవేత్త కల్పన, చంద్రయాన్-3తో దేశ వ్యాప్త ప్రచారం పొందిన యుఆర్ రావు శాటిలైట్ సెంటర్ శాస్త్రవేత్త వీరముత్తువేల్ తదితరులు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా న్యూఢిల్లీలో అంతరిక్ష విజయాల మీద శాస్త్రవేత్తలు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీతో పాటు పలువురు శాస్త్రవేత్తలను అభినందించారు. శ్రీహరికోటతో పాటు వివిధ ఇస్రో కేంద్రాల్లోను శాస్త్రవేత్తలు పరస్పరం నేషనల్ స్పేస్‌డే శుభాకాంక్షలు చెప్పుకు న్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రెండు తెలుగు రాష్ట్రాలు, దక్షిణాది రాష్ట్రాల్లోను పలు విద్యాలయాల్లో ఉత్సవాలు నిర్వహించి భారతదేశ శాస్త్ర సాంకేతిక రంగంపై భవిష్యత్ ప్రభావాన్ని చర్చించుకున్నారు.


ప్రకటన నం. 01/2024

నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ

స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థ

భారత ప్రభుత్వం

ఆయూష్ మంత్రిత్వ శాఖ

బ్లాక్ -GE, సెక్టార్-III

సాల్ట్ లేక్-కోల్‌కతా-700106

ఫోన్ నం. 033-2337-0969/70

వెబ్‌సైట్ : www.nih.nic.in

**NIH కోల్‌కతా మరియు నరేలా, ఢిల్లీ వద్ద డిప్యూటేషన్ /సంక్షిప్త గడువు కాంట్రాక్ట్ ప్రాతిపదికన క్రింది ఉద్యోగాలకు దరఖాస్తులు కోరబడుతున్నవి.**

నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ, భారత ప్రభుత్వ ఆయూష్ మంత్రిత్వశాఖ అధీనంలోని ఒక స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థ, డిప్యూటేషన్/సంక్షిప్త గడువు కాంట్రాక్ట్ కలిపిన డిప్యూటేషన్ ప్రాతిపదికన, ప్రతీ ఉద్యోగానికి ఎదురుగా క్రింద పేర్కొనబడిన పే లెవెల్‌లో, క్రింద పేర్కొనబడిన ఉద్యోగాల భర్తీ నిమిత్తం అర్హులైన, ఉద్దేశ్యంగల అభ్యర్థుల నుండి దరఖాస్తు కోరుతోంది. అర్హతా ప్రమాణం, అనుభవం, మరియు సాధారణ నియమాలు, నిబంధనలు, నిర్దేశిత దరఖాస్తు నమూనా వగైరాలకు అన్ని ఇతర వివరాలకు సంస్థ వెబ్‌సైట్ www.nih.nic.in నుండి డౌన్‌లోడెడ్ చేసుకొనవచ్చును. ఎంప్లాయ్‌మెంట్ న్యూస్‌లో ప్రకటన ప్రచురణ తేదీ నుండి (45) నలభై అయిదు రోజులలోపుగా ఆసక్తి గల అభ్యర్థులు వారి దరఖాస్తులను దాఖలు చేయవచ్చును. ఆపై సవరింపు, చేర్పు, సవరణలు ఏవైనా సంస్థయొక్క వెబ్‌సైట్‌లో మాత్రమే అప్‌లోడెడ్ చేయబడతాయి. ఏ ఇతర మీడియాలోనూ ప్రచురింపబడవు.

| క్ర. నం. | ఉద్యోగం పేరు | ఉద్యోగాల నం. | గ్రూప్ | పే మేట్రిక్స్ | 7వ CPC లో సంబంధిత లెవెల్ |
|---|---|---|---|---|---|
| 1. | జాయింట్ డైరెక్టర్ (అడ్మిన్) (NIH, నరేలా, ఢిల్లీ) | ఒకటి (01) | A | రూ.78,800-2,09,200 | 12 |
| 2. | అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (NIH, నరేలా, ఢిల్లీ) | ఒకటి (01) | A | రూ.56,100-1,77,500 | 10 |
| 3. | సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ (NIH, కోల్‌కతా) | ఆరు (06) | B | రూ.47,600-1,51,100 | 8 |
| 4. | అసిస్టెంట్ (NIH, కోల్‌కతా) | రెండు (02) | B | రూ.35,400-1,12,400 | 6 |

CBC 17209/11/0001/2425

డైరెక్టర్, NIH.


# వేర్వేరు కేసుల్లో 8 మంది ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

## 33 ఎర్రచందనం దుంగలు, కారు స్వాధీనం



**తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 23, ప్రభాతవార్త** అన్నమయ్య జిల్లా బాలపల్లి అటవీ ప్రాంతంలోనూ, తిరుపతి జిల్లా చంద్రగిరి టవునులో 33 ఎర్రచందనం దుంగలు, కారును స్వాధీనం చేసుకుని, 8 మంది స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్‌ఫోర్సు ఇన్చార్జి తిరుపతి జిల్లా ఎస్పి ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్సు ఎస్పి కె. శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం రెండు టీమ్‌లను ఆపరేషన్‌లో భాగంగా అన్నమయ్య జిల్లా బాలపల్లి, భాకరాపేట అటవీ ప్రాంతాల్లో కూంబింగ్ చేపట్టాయి. ఆర్ఐ కృపానందకు చెందిన ఆర్ఎస్ఐ కె. అల్లిభాషా టీమ్ స్థానిక అటవీ అధికారులతో కలిసి సిద్దలేరు నుంచి కూంబింగ్ చేపట్టారు. వీరు శుక్రవారం ఉదయం రాజంపేట డివిజన్ బాలపల్లి బీటు పరిధిలో దాట్లు సమీపానికి చేరుకునే సరికి కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకుని వస్తూ కనిపించారు. వీరిని టాస్క్‌ఫోర్స్ టీమ్ చుట్టుముట్టే సరికి దుంగలను పడేసి పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే వీరిలో ఆరుగురికి అదుపులోకి తీసుకోగలిగారు. వీరిని తమిళనాడు కల్లకురుచ్చి జిల్లాకు చెందిన చంద్రశేఖర్ (22), శంకర్ (29), వెంగటేశన్ (34), ఎంజీఆర్(46), లక్ష్మణన్(57), సెల్వరసు (21)లుగా గుర్తిం చారు. ఆ ప్రాంతంలో పడి వున్న 25 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా ఆర్ఐ కె. సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ః కేఎస్‌కే లింగాధర్ టీమ్ తిరుపతి జిల్లా చంద్రగిరి వైపు కల అటవీ ప్రాంతాల్లో కూంబింగ్ చేపట్టింది. కల్యాణి డ్యాం నుంచి ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను తనిఖీ చేపట్టారు. భాకరా పేట రేంజి, నాగపట్ల సెక్షన్ పరిధిలోని నరసింగాపురం రైల్వే బ్రిడ్జి కింద కొందరు వ్యక్తులు కారులో ఎర్రచందనం దుంగలను లోడింగ్ చేస్తూ కనిపించారు. వీరిని సమీపించడంతో గుర్తించిన స్మగ్లర్లను కారు నడుపుకుంటూ వేగంగా వెళ్లిపోయారు. వీరిని లింగాధర్ టీమ్ మోటారు సైకిళ్ల పై చేజ్ చేసి, చంద్రగిరి క్లాక్ టవర్ వద్ద అడ్డుకున్నారు. కారు డ్రైవరు సహా ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. కారులో ఏడు ఎర్రచందనం దుంగలు లభించగా రైల్వే బ్రిడ్జి కింద ఒక ఎర్రచందనం దుంగ లభించింది. వీరిద్దరిని తమిళనాడు తిరువన్నామలై జిల్లాకు చెందిన హరిస్టాటిల్ రవి (30), రంజిత్ చిన్న పయ్యన్ (30)లుగా గుర్తించారు.

# అంబేద్కర్ విగ్రహంపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి: ఆర్‌పిఐ

**విజయవాడ, ఆగస్టు 23, ప్రభాత'వార్త' :** రాష్ట్ర రాజధాని విజయవాడ నడిబొడ్డులో వున్న భారతరాజ్యాంగ నిర్మాత డా బాబా సాహేబ్ అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ఇ ఒడియా (ఆర్‌పిఐ అథవాలే) జాతీయ కార్యదర్శి పేరం శివనాగేశ్వరరావు గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత విగ్రహంపై అసాంఘిక శక్తులు దాడి చేస్తే దానిపై ముఖ్యమంత్రి, రాష్ట్ర డిజిపిలు మౌనం వహిస్తున్నారని నిందితులను వెంటనే పట్టుకుని కఠిన శిక్ష విధించాలని లేకుంటే నేషనల్ ఎస్సీ, ఎస్టీ కమీషన్ దృష్టికి తీసుకెళతామని హెచ్చరించారు. సిఎం చంద్రబాబు నిందితులపై చర్యలు తీసుకోకుంటే నిరాహారదీక్షలకు సిద్ధమంటూ ఆయన అన్నారు. అదేవిధంగా ఇటీవల తుంగభద్ర 19వ గేట్ కొట్టుకుపోవడం, కృష్ణానదిపై ప్రకాశంబ్యారేజ్ వద్ద లక్షల క్యూసెక్కుల నీరు వృథాగా సముద్రంలో కలిసి పోతోతందని, అచ్యుతాపురం ఫార్మాఫ్యాక్టరీ సంఘటనలపై విచారం వ్యక్తంచేశారు.


**CSB Bank** Trusted Heritage Smart Future

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank,the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 3rd September 2024 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S. No | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on date 19.08.2024 | Weight (Grams) |
|---|---|---|---|---|---|
| | MACHILPATNAM | | | | |
| 1 | ROWTHULA NANCHARAIAH | 7869664 | 4 | 458324.91 | 90 |
| 2 | VADDI NAGALAKSHMI | 4678758 | 1 | 57809.4 | 14.8 |
| 3 | GOLLERU RAMANJANEYULU | 4542122 | 1 | 77585.44 | 16 |
| 4 | RAYAVARAPU HEMALATHA | 7865033 | 1 | 435544.84 | 88.2 |
| 5 | BATTU JOSEPH THAMBI | 7513588 | 1 | 15403.15 | 3.1 |
| 6 | KOTTI ANKAMA RAO | 7861830 | 3 | 606091.38 | 115.7 |
| 7 | NANDETI RADHA NAGESWARI BAI | 4546420 | 1 | 104591.12 | 21.4 |
| 8 | ASHOK KUMAR CHINTALA | 4545124 | 1 | 27896.68 | 5.5 |
| 9 | VINNAKOTA SIVA RAMA KRISHNA | 7818226 | 3 | 926016.01 | 189.6 |
| 10 | KOPPINENI SRINIVAS | 7856539 | 2 | 239421.84 | 50.65 |
| 11 | BHUPATHI JEEVITESH | 7384233 | 1 | 27584.72 | 5.8 |
| 12 | KATRU RAVI KUMAR | 4544575 | 2 | 69046.84 | 14 |
| 13 | AMMIREDDY SATHISH | 7847662 | 1 | 17350.59 | 3.4 |
| 14 | SALAPATI AMALA MANIKANTA | 4507658 | 5 | 726024.98 | 143.8 |
| 15 | YARRAPOTHU NAGARJUNA | 7448764 | 1 | 99828 | 19.35 |
| 16 | POLANA PANDURANGARAO | 7515172 | 1 | 450295.34 | 88.2 |
| 17 | CHINNA SWAMY SAKTHIVEL | 7492650 | 1 | 208671.52 | 42 |
| 18 | VEERANKI NAGA KOTI VENKATA RATNAM | 7492643 | 1 | 64364.91 | 13.3 |
| 19 | KOLLU RAMU | 7727155 | 6 | 561330.44 | 108.9 |
| 20 | SHAIK MAHABOOB SUBHAANI | 4361207 | 3 | 143489.46 | 28.9 |
| 21 | SHAIK RABBANI | 4417525 | 1 | 20549.16 | 4.2 |
| 22 | NANDURI MOHANA MURALI KRISHNA | 7745115 | 3 | 1040213.32 | 233.3 |
| 23 | PERNI LEELARAM LIKITH | 7552056 | 2 | 1794301.04 | 358.2 |
| 24 | PITCHUKA GOWTHAMI | 7713061 | 2 | 2175122.73 | 464.4 |
| 25 | YANDRAPATI SAMBASIVARAO | 7671609 | 1 | 131231.25 | 28.5 |
| 26 | MUMMADISETTI VEERESWARARAO | 4797252 | 2 | 120221.26 | 25.8 |
| | GANNAVARAM | | | | |
| 27 | TIRIVEEDHI AVILA | 7795975 | 1 | 14321.03 | 2.8 |
| 28 | VALLAVARAPU HARI BABU | 7715247 | 2 | 52364.08 | 10.4 |
| 29 | SUROJU RAMYA KRISHNA | 7838062 | 3 | 693871.89 | 130.5 |
| 30 | PANTAGANI MANI KUMARI | 7873318 | 1 | 116459.15 | 23 |
| 31 | MADUPALLI PRASANTH KUMAR | 4486729 | 1 | 153973.42 | 87 |
| 32 | INTURI SEETHA RAMAIAH | 7683659 | 2 | 86101.05 | 17 |
| | VIJAYAWADA | | | | |
| 33 | KAKANI ANANDRAO | 7744959 | 1 | 112283.56 | 26.9 |
| 34 | MADU VENKATA MOHAN CHAND | 7253102 | 3 | 2892217.07 | 640.9 |
| 35 | THOTA MURALI KRISHNA | 7450098 | 6 | 3989142.24 | 894.2 |
| 36 | GODAVARTHI VAMSI | 7852321 | 2 | 530236.39 | 103.5 |
| 37 | KANCHARLA USHA RANI | 7401457 | 1 | 289534.13 | 61.4 |
| 38 | MAVULURI RAHUL | 7416975 | 1 | 97807.45 | 19.2 |
| 39 | HEMANTH PRASAD MADHYANAPU | 3209274 | 2 | 334246.42 | 66.6 |
| 40 | MULLAPUDI RAMAMOHAN RAO | 7853611 | 3 | 2121755.83 | 424.2 |
| 41 | DARAPU TRINADH | 7737492 | 1 | 120546.73 | 24.1 |
| 42 | LAKKISETTI KANAKARAO | 7431850 | 1 | 98305.68 | 24.4 |
| 43 | ANNE SRUTHI | 7861907 | 1 | 596777.56 | 117.5 |
| 44 | ADEPU NAGENDRA BABU | 7471778 | 2 | 127476.97 | 26.1 |
| 45 | KOLLIPARA SRI LATHA | 7308507 | 1 | 409292.15 | 80.6 |
| 46 | KOKKU MURALI KRISHNA | 7778369 | 3 | 708513.63 | 140.4 |
| 47 | KARUPATI ANIL KUMAR | 7614406 | 1 | 294062.52 | 57.7 |
| 48 | MALLELA MAHALAKSHMI | 7865813 | 2 | 610273.55 | 121.4 |
| 49 | KADAVAKOLLU DAYAKAR | 7563610 | 3 | 493129.05 | 93.3 |
| 50 | MUPPIDI NAGA LAKSHMI | 7395461 | 3 | 953350.79 | 183.2 |
| 51 | INDUPALLY RAJESH MANOAH | 7386852 | 1 | 237594.17 | 47.7 |
| 52 | APPIKATLA ROSE MANI KUMAR | 4323463 | 1 | 651792.12 | 127.7 |
| 53 | VEMULA KRANTHI KUMAR | 7653925 | 3 | 2540337.68 | 563.2 |
| 54 | GOSALA ESWAR | 4213815 | 1 | 55566.76 | 11.1 |
| 55 | AVULA BAJI | 3922369 | 2 | 228351.52 | 44.1 |
| 56 | REPALLE SASIREKHA | 7389310 | 1 | 200997.2 | 77.9 |
| 57 | LANKE ARUNA | 3708541 | 1 | 41205.44 | 10.2 |
| 58 | CHENNAKESAVULU PAGADALA | 7733555 | 2 | 618441.38 | 123.3 |
| 59 | SURESH TAYYALA | 1596398 | 3 | 170504.17 | 40.1 |
| 60 | RAJESH MULUPURI | 3926981 | 1 | 326241.82 | 69.4 |
| 61 | POKALA SRI LAKSHMI P | 4137351 | 3 | 1541418.95 | 297.7 |
| 62 | KANITHI SAI KIRAN | 7541687 | 7 | 759907.14 | 150.3 |
| 63 | MANGA PONAGANTI | 7415366 | 1 | 161561.23 | 31.3 |
| 64 | LINGAMSETTI RAMALINGESWARA RAO | 1596456 | 4 | 315751.41 | 64.9 |
| 65 | DHOODA VENKATESWARA RAO | 1596510 | 2 | 391615.36 | 101.5 |
| 66 | SHAIK NAGUR VALI | 7082213 | 1 | 79843.14 | 16 |
| 67 | DUBA DHARMA KISHORE | 7359644 | 1 | 807833.39 | 162.5 |
| | HANUMAN JUNCTION | | | | |
| 68 | KESIREDDY NAGARAJU | 7670459 | 3 | 445929.01 | 83.9 |
| 69 | VANGALA RANGARAO | 7746368 | 2 | 118048.44 | 24 |
| 70 | POLIMETLA PREM CHAND | 4800978 | 1 | 19372.39 | 3.8 |
| 71 | PATTIPATI JEEVANE KUMAR | 7768193 | 2 | 263684.99 | 50.4 |
| 72 | ANNAMANENI SRINIVASARAO | 7716828 | 1 | 53668.08 | 10.4 |
| 73 | SESHAM SURESH | 4597293 | 2 | 209434.79 | 43.3 |
| 74 | HAZRA SOWMIK | 7689037 | 2 | 122570.46 | 24 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

**Authorised Officer**
**CSB Bank**

VIJAYAWADA | 24 August 2024

మన జీవితానికి ఒక ఉద్దేశ్యం,
ఒక లక్ష్యం ఉంటేగాని
అది జీవితం అనిపించుకోదు.

-రాఛెల్

# అప్పుల సాగులో అన్నీ తిప్పలే!

గ్రామాల్లో ఉంటూ భూమిపైనే ఆధారపడుతూ వ్యవసాయమే జీవనాధారంగా బతకడం ఒక శాపంగా పరిణమించే దురదృష్టపు రోజులు దాపురించాయి. ప్రకృతి సహాయ నిరాకరణ, మరో పక్క తోటిమనిషి చేస్తున్న దోపిడీతో అన్నదాతలు కుదేలైపోతున్నారు. విత్తేదగ్గర నుంచి విక్రయించే దాకా అనేక మోసాలకు గురవుతున్నాడు. మరో జీవనం లేక,రాక, ఏ అవకాశం లేక విధిలేని పరిస్థితుల్లో గ్రామాల్లోనే ఉంటున్నారు.ఏమాత్రం అవకాశం దొరికినా వ్యవసాయాన్నిపుట్టిన గ్రామాన్ని వదిలిపెట్టి పట్టణాలబాట పట్టేందుకు వెనుకాడడం లేదు. ఇప్పటికే దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులు నగరాలబాట పట్టారు. అందుకే నగరాలు ఊహాకందకుండా విస్తరిస్తుంటే గ్రామాలలో జనాభా తగ్గిపోతున్నది.కరోనా ఉధృత సమయంలో ఎన్ని కోట్లమంది వ్యవసాయ కూలీల రైతులు వలసలు వెళ్లారో బయటపడింది. మరొకపక్క ప్రకృతి కూడా రైతులపై పగపట్టినట్లు వ్యవహరిస్తున్నది. అతివృష్టి అనావృష్టితో రైతుల జీవితాలతో ఆటలాడుకుంటున్నది. కురిస్తే కుంభవృష్టి, లేకపోతే అనావృష్టి అన్నట్లుగా ఉంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా రైతులకు చేయూతనిచ్చేందుకు వారి అభ్యున్నతికిలక్షలాది కోట్ల రూపాయలతో ఎన్నోపథకాలు చేపట్టారు, చేపడుతున్నారు. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం రైతులకు రుణ భారం తగ్గించేందుకు రెండు లక్షల రూపాయల వరకు ఉన్న అప్పులను మాఫీచేస్తున్నది.అయితే ఇందులో కొన్ని ఆంక్షలు పెట్టడంతో కొందరు ఈ మాఫీకి దూరమవుతున్నారు. ఇక సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు అందించే కార్యక్రమం ఏనాటి నుంచో కొనసాగుతున్నది. విద్యుత్ వ్యవసాయానికి ఉచితంగానే ఇస్తున్నారు. ఇన్ని ప్రోత్సాహకాలు ఇస్తున్నా రైతుల పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేదు.రోజురోజుకు అన్నదాత కృంగిపోతున్నాడు. ఎందుకు జరుగుతున్నది. మూలాల్లోకి ఎందుకు వెళ్లడం లేదు. అసలు పాలకులు ఇస్తున్న సబ్సిడీలు, ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నప్పుడు ప్రకటిస్తున్న కోట్లాది రూపాయలు ఏ మేరకు అందుతున్నాయి? తదితర విషయాల జోలికి వెళ్తున్నట్లు కన్పించడంలేదు. అన్నింటికంటే ముఖ్యంగా రుణసహాయం అందించడంలో విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. బ్యాంకర్లకు, అధికారులకు మధ్య సమన్వయం లేకపోవడంవల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారు. ప్రైవేట్ వ్యాపారుల వద్దకు అప్పుకోసం వెళ్లాల్సిన పరిస్థితుల నుండి రైతులను బయటవేయలేక పోతున్నారు. ఇప్పటికీ రైతులు చేస్తున్న ప్రతి వెయ్యిరూపాయల అప్పులో సగానికిపైగా వడ్డీవ్యాపారుల నుంచే తెచ్చుకుంటున్నారు. ఇక వడ్డీల గురించి చెప్పాల్సిన పనిలేదు.నలభైశాతం మందికి పైగా రైతులకు సాధారణ వడ్డీకి అప్పు లభిస్తుండగా పదిశాతం, ముప్పైశాతం మంది వరకు చక్రవడ్డీలకు తెచ్చుకుంటున్నా రు. ఇదంతా ఒక ఎత్తయితే వ్యవసాయ రంగాన్ని నకిలీ, నాసిరకం విత్తనాలు సంక్షోభంలో నెట్టివేస్తున్నాయి. నాసిరకం, నకిలీ విత్తనాలు, క్రిమిసంహారక మందులు,ఎరువులను అరికట్టడంలో పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ఈ యేడాది కూడా నాసిరకం, నకిలీ విత్తనాలతో ఎందరో రైతులు దగాపడ్డారు. వ్యవసాయానికి మూలం విత్తనాలు అనేది అందరికి తెలిసిందే. విత్తనాలు కల్తీ జరిగో, నాసిరకం అయితేనో అవి విత్తిన రైతుల పరిస్థితి మాటల్లో వర్ణించలేం. తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో పెట్టుబడిపెట్టి నెలల తరబడి ఇంటిల్లిపాది కాయాకష్టం చేసి పంట నోటికందుతున్న దశలో తాము మోసపోయామని తెలిస్తే ఆ రైతే కాదు ఆ కుటుంబం మొత్తం కుప్పకూలిపోతుంది. ఏంచేయాలో దిక్కుతోచదు. ఎవరు ఆదుకుంటారో అర్థంకాదు.పంటకోసం చేసే అప్పులు ఎలా తీర్చాలో ఆలోచనలకు అందని పరిస్థితి ఇంకొక పక్క అప్పుల వాళ్ల ముందు ఆత్మాభిమానం చంపుకొని తలవంచుకోలేక ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. గిట్టుబాటు ధర కూడా సమస్యే. ఆటుపోట్లు తట్టుకొని పంట చేతికి వచ్చిన తర్వాత అమ్ముకోవడం కూడా ఇటీవల కాలంలో గగనమైపోతున్నది. ఈ సమస్యలన్నీ ఇప్ప టికిప్పుడు పుట్టుకొచ్చినవి కావు. మూడు, నాలుగు దశా బ్దాలుగా వ్యవసాయరంగానికి పాలకులు నిర్లక్ష్యం చేశారనే చెప్పొచ్చు. మనదేశంలో మొత్తం భూభాగంలో నలభైఆరు శాతానికిపైగా వ్యవసాయయోగ్యమైనదనే అంచనా. చైనా వంటి దేశాల్లో పది, పదకొండు శాతం మించిలేదు. పారి శ్రామికంగా సాఫ్ట్‌వేర్ వంటి రంగాలు ఎంతటి అభివృద్ధి సాధించినా ఇప్పటికీ భారత్‌లో నూటికి అరవైశాతం మందికిపైగా గ్రామాల్లో వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. కానీ మన పాలకపెద్దలు అగ్రభాగంలో ఉన్న అధికశాతాన్ని విస్మరించి ముప్పైనలభై శాతం ఉన్న ప్రజల మీదనే దృష్టి కేంద్రీకరిస్తున్నారు. అందుకే నగరాల్లో, పట్టణాల్లో లక్ష్మీపతుల సంఖ్య ఎంత పెరిగిపోతున్న దో గ్రామాల్లో నిరుపేదల సంఖ్య అంతకు పదిరెట్లుగా పెరుగుతున్నది. ఇక పొరుగునున్న చైనా, తైవాన్, కొరియా, జపాన్ వంటి దేశాలు వ్యవసాయ రంగంలో నూతన పరిశోధనల ద్వారా పంటల దిగుబడి పెంచడమే కాక వ్యవసాయరంగాన్ని లాభసాటిగా మార్చుకుంటూ పురోగాభివృద్ధివైపు పరుగు లీడుతుంటే మనం మాత్రం వ్యవసాయ పరిశోధనలను దాదాపు ఒకమూలకు పెట్టి దశాబ్దాల నాటి కాలంచెల్లిన వంగడాలతో పొద్దుపుచ్చుతున్నాం. ఫలితంగా వ్యవసాయం నష్టాల ఊబిలోకి కూరు కుపోతున్నది. ఖర్చులు పెరిగి రాబడి తగ్గి అన్నదాతలు అప్పులపాలవుతున్నారు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం దేశానికి ఏమాత్రం క్షేమం కాదు.



ప్రతి వ్యక్తి గొప్పవాడు కావడానికి ప్రయత్నించవచ్చు. కాని అది ఇతరుల పతనం ద్వారా మాత్రం కాకూడదు.

జాన్సన్



బాధ్యత తెలిసిన వ్యక్తికి పనే ప్రపంచం, బాధ్యతారహితులకు సోమరులే ఆదర్శం.

లోవెల్

# ప్రజావాక్కు



## అవినీతి అంతం కావాలంటే..

**నేడు** దేశమంతా అవినీతి పెచ్చుమీరడంతో అన్ని రంగాలలోనూఅవినీతి జలగలు పాతుకుపోయాయి. సామాన్యుడు ప్రభుత్వ కార్యాలయాలకు పనుల కోసం వెళ్లినప్పుడు అక్కడ అవినీతిపరులతో తీవ్ర ఇబ్బందులకు గురవడం చూస్తున్నాం. వారి చేయి తడపకపోతే ఏదొక సమస్యను సృష్టించి, వాయిదా వేస్తుంటారు. నాయకులు అవినీతిని అరికడతామని చెబుతారేకాని,అవినీతి పరుల ఆగడాలను అదుపు చేయలేకపోతున్నారు.ప్రజలు చేసేదేమీలేక వారు అడిగినంత ఇచ్చి తమ పనులను చేయించుకుంటున్నారు. ఈ అవినీతి భూతాన్ని అంతంచేయడానికి ఒకబలమైన స్వయం ప్రతిపత్తిగల చట్టంరావాలి. ఆచట్టాన్ని చిత్తశుద్ధితో అమలుపరిచేవారు కావాలి. అవినీతి లేని సమాజాన్ని చూడాలం టే ప్రతి ఒక్కరూ నీతి నిజాయితీగా ఉండాలి.

-కె. నాగేంద్ర, హైదరాబాద్

## కాలుష్యాన్ని నివారించాలి

**పర్యావరణ** పరిరక్షణ కొరకు నీటి కాలుష్యం నుండి మనం కాపాడుకోవాలి, మట్టి వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే విధంగా కలర్స్ లేని పెద్ద వినాయక విగ్రహాలు మట్టితో చేసి నీటిలో కరిగేవిధంగా విగ్రహాలు తయారు చేయడానికి తయారీదారులను చైతన్యపరచాలి. ఇప్పటికే వాతావరణం అంతా కలుషితమైనది. ఈ కలుషితమైన వాతావరణాన్ని నిర్మూలించడం చాలా అవసరం.

-సింగు లక్ష్మీనారాయణ, కొత్తపల్లి, కరీంనగర్‌జిల్లా

## ప్రజలపై పన్నుల భారం

**రాష్ట్రంలో** సంక్షేమ పథకాలతో ఎన్నికల్లో గెలుస్తామన్న భ్రమతో రాజకీయపార్టీలు పోటాపోటీగా జనాకర్షక పథకాలను ప్రకటించాయి.ఏప్రభుత్వ రాయితీలైనా ఆసరా లేని నిరుపేదలకే దక్కాలి అన్నది నీతి ఆయోగ్ మూల సిద్ధాంతం.అయితే ఈ జనాకర్షక పథకాల భారం పన్నుల రూపంలో మధ్యతరగతి ప్రజానీకంపై భారం పెరుగుతూపోతోంది. అంతేకాక బడ్జెట్‌లోటును పూడ్చేందుకు విద్యుత్ ఇంధన ధరలు, ఇంటి పన్నులు, బస్సు చార్జీల వంటివి భారీగా పెంచుతూపోతున్నాయి. ఈ జనాకర్షక పథకాలను పొందని, ఆశించని సామాన్యులు ఈ అదనపు భారాలు మోయలేకపోతున్నారు. పిల్లల చదువుల కోసం పెట్టే ఖర్చు గతంతో పోలిస్తే చాలా వరకు పెరిగింది.

-ఎం. నాగరాజు, నల్గొండజిల్లా

## పెరుగుతున్న సీజనల్ వ్యాధులు

వర్షాకాల నేపథ్యంలో మురుగునీరునిల్వ ఉండటం వలన దోమలు, ఈగలు పెరిగి మలేరియా,టైఫాయిడ్,డెంగీ, చికెన్‌గున్యా, అతిసారంవంటి విషజ్వరాలు వస్తున్నాయి. ప్రజలు నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగిస్తూ పూల మొక్కల కుండీలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. అదే విధంగా సంబంధిత అధికారులు రోడ్లు, డ్రైనేజీ, క్లీన్‌గా ఉండేలా చూస్తూ దోమల మందు కొడుతూ సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉంది.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

## సరైన నిర్ణయం

**ఇటీవల** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సినీ అవార్డ్స్ ప్రకటించేందుకు సిద్ధం అయింది. గతంలో నంది అవార్డులను గద్దర్ పేర్న ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుంది. మొదట్లో దీనికి సినీ రంగం నుండి అంత ఉత్సాహం రాలేదు. దానికి స్వయంగా ముఖ్యమంత్రి సినీ పెద్దలకు తెలిపారు. వారిని ఒక కమిటీ వేయమని కోరారు. వెంటనే మనసు మార్చుకున్న సినీ పెద్దలు ఒక కమిటీని ఏర్పాటు చేశారు.దాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దాన్ని ఆమోదించారు ముఖ్యమంత్రి. ఇది శుభ తరుణం. గత ప్రభుత్వం సినీఅవార్డ్స్‌పై దృష్టి పెట్టలేదని కొంద రు సినీ నటీనటులు విమర్శలు చేశారు.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## చేనేతను ప్రోత్సహించాలి

**అవును** నిజమే. మళ్లీ తెలంగాణ అభివృద్ధి మంత్రం అంతా భాగ్యనగరం చుట్టూ పరిభ్రమనం చేయబోతుంది. ఇది నిజంగా విచారకరం. ఇప్పటికే హైదరాబాద్ సైబరాబాద్ లాంటి అభివృద్ధి జోన్స్ ఉండగా మరింతఒత్తిడి అక్కడే ఎందుకో అర్థం కాదు. సిరిసిల్ల లాంటి ప్రాంతాలు ఉపయోగకరంగా ఎందుకు లేవు. వాటి మీద పాలకుల దృష్టి పెట్టకపోవడం వల్లే కదు. కేంద్రమే ఎందుకు సహాయం చేయాలి. సిరిసిల్లలో దుబ్బాకలో నారాయణపేట కొడకండ్ల లాంటి ప్రాంతాలలో ఎందుకు చేనేత క్లస్టర్లును అభివృద్ధి చేయకూడదు. ఎందుకు చేనేత హబ్‌గా తెలంగాణ మారకూడదు. చేనేత రంగంలో పద్మశ్రీలు అందుకున్న నేపథ్యం మనది. నూతన ఆర్థిక సంస్కరణల రూపంలో తెలంగాణలో చేతి వృత్తులు గిడుసబారిపోయిన నేపథ్యంలో ఇప్పుడు వికేంద్రీకరణ ప్రక్రియ ద్వారా నూతన మార్పులకు శ్రీకారం చుట్టాలి. అప్పుడే చేనేత బాగుపడుతుంది.

-భారత అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఈ అఘాయిత్యాలకు అంతమెప్పుడు?

**మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు కానీ, దాడులు కానీ నిందితుల్లో అధికశాతం మత్తులో ఉండే ఈ దురాగతాలకు పాల్పడుతున్నట్లు పోలీసు రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఈ నేరాలకు సంబంధించి తిరుగులేని సాక్ష్యాలను సేకరించి న్యాయస్థానాల ముందు రుజువు చేసి నేరస్తులకు శిక్షలు వేయించడంలో దర్యాప్తు అధికారులు అంత సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారనేందుకు శిక్షల శాతమే అద్దంపడుతున్నది. కొత్త చట్టాలు తెస్తే మంచిదే. కానీ ఉన్న చట్టాలను త్రికరణశుద్ధిగా రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా వ్యవహరించగలిగిన సత్తా, సమర్థత ఉన్న అధికారులు కావాలి. ఏదిఏమైనా రాజకీయాలకు అతీతంగా పాలకులు, స్వచ్ఛంద సంస్థలు, సమాజం సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ఈ దారుణాలు ఇలానే నిరాటంకంగా సాగిపోతాయి. మరెందరో మహిళలు సమిధలు కాకతప్పదు.**

దామెర్ల సాయిబాబ

ఎన్ని చట్టాలు చేసినా కఠిన చర్యలు తప్పవని ఎన్నిసార్లు ఎందరు నేతలు హెచ్చరించినా మహిళలపై దాడులు, అత్యాచారాలు, వేధింపులు అంతకంతకు పెరిగిపోతున్నాయి. వికృత రూపం దాలుస్తున్నాయి. ఒర్లిఒర్లి వారుపోతారు వండకతిని మనం పోదాం అన్నట్టుగా చట్టాలన్నా, అధికారులన్నా పాలకులన్నా ఏమాత్రం భయభక్తులు లేకుండాపోతున్నాయి. యావత్ దేశాన్ని నిర్ఘాంతపరిచిన కోల్‌కతా వైద్యవిద్యార్థిని హత్యాచార సంఘటనలో ఒక్కొక్కటి వెలుగు చూస్తున్న విషయాలు గుండెలను పిండేస్తున్నాయి. చదువు సంధ్యలు పెరిగేకొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పురావాలి. సభ్యతాసంస్కారం మరింత పెరగాలి. సాంకేతికంగా అభివృద్ధి చెంది విజ్ఞానం ఆర్జించే కొద్దీ మంచి ఏదో, చెడు ఏదో గ్రహించే విచక్షణాజ్ఞానం పెరగాలి. కానీ దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా పయనిస్తున్నామనిపిస్తున్నది. జరిగిన, జరుగుతున్న సంఘటనలు ఆవేదనేకాదు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రధానంగా అత్యంత పాశవికంగా చేసిన ఈ హత్యను ఆత్మహత్యగా బయట ప్రపంచానికి చెప్పేందుకు బెంగాల్ పోలీసులు చేసిన ప్రయత్నాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానంతోసహా సమాజం మొత్తం తప్పుపడుతున్నది. వాస్తవంగా ఢిల్లీలో నిర్భయపై జరిగిన అత్యాచార సంఘటన ఒక్క భారత్‌లోనేకాదు అప్పట్లో యావత్ ప్రపంచాన్ని కుదిపేసింది.స్వచ్ఛందంగా పార్టీలకు అతీతంగా యువత ముందుకువచ్చి ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపట్టడంతో దిగివచ్చిన ప్రభుత్వం చర్యలకు శ్రీకారం చుట్టింది. ఏకంగా భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతం కాకుండా పటిష్టమైన చట్టాన్ని రూపొందించారు.ఆ చట్టానికి 'నిర్భయ' చట్టంగా నామకరణం చేశారు. నేరం రుజువైతే జీవితకాలంతోపాటు, నేర తీవ్రతను బట్టి మరణశిక్ష విధించే విధంగా చట్టానికి పదును పెట్టారు. దీని తర్వాత అయినా కొంతమేరకు మహిళలపై నేరాలు తగ్గుతాయని ఆశించారు. కానీ ఆ తర్వాత కూడా ఏమాత్రం తగ్గలేదు కదా పెరిగిపోతున్నాయి. మాతృమూర్తిగా, అర్థాంగిగా, సోదరిగా, కన్న కూతురిగా, సమున్నత గౌరవ మర్యాద,మన్ననలను అందుకోవాల్సిన మహిళలపై హింస పెరిగిపోతున్నది. బాలికలపై లైంగిక హింస, వేధింపులు, అత్యాచారం సైబర్ నేరాలు లాంటి దాష్టీకాలు ఎన్నో జరుగుతున్నాయి. ఆ వేధింపులు, బాధలు భరించలేక మరోదారి లేక దేశవ్యాప్తంగా యేటా వేలాది మంది బాలికలు, మహిళలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మరోపక్క ఎన్నో నేరాలు వెలుగు చూడడం లేదు. అందుకు రకరకాల కారణాలున్నాయి. పోలీసు స్టేషన్‌ల్లో నమోదైన కేసుల్లో కూడా అధికశాతం న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. మరికొన్ని యేళ్లతరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. తాజాగా కోల్‌కతా ఆర్జీకర్ వైద్యకళాశాలలో జరిగిన సంఘటన దేశాన్ని ఒక్కసారిగా నివ్వెరపరిచింది. దేశవ్యాప్తంగా నిరసన జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. దేశవ్యాప్తంగా వైద్యం అందించాల్సి వైద్యులు రోడ్లపైకి వచ్చి పది రోజులకు పైగా ఆందోళనలు చేసి రోగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సుప్రీం ధర్మాసనంచేసిన సూచనమేరకు గురువారం సమ్మె విరమించారు. ఈ దారుణ సంఘటన చోటు చేసుకున్న తర్వాత అక్కడ స్థానిక పోలీసులు వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్యవాదులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ ఘోరాన్ని సుమోటోగా స్వీకరించిన అత్యున్నత న్యాయస్థానం మంగళవారం విచారణ చేపట్టడంతో విస్తుపోయే విషయాలు వెలుగు చూస్తున్నాయి. న్యాయస్థానం ఆదేశం మేరకు విచారణ చేపట్టిన సిబిఐ బుధవారం వరకు దర్యాప్తులో తమకు అందిన సమాచార నివేదికను సుప్రీం కోర్టు ముందు పెట్టడంతో బెంగాల్ పోలీసులు ఈ కేసును


**ఒక్క మాట**

పక్కతోవ పట్టించడానికి ఎంత బరితెగించిపోయారో వెలుగు చూసింది. ఆగస్టు 9వతేది అర్ధరాత్రి జరిగిన ఈ సంఘటన గూర్చి ఉదయం స్థానిక పోలీసులకు వైద్యురాలు అపస్మారక స్థితిలో ఉందని ఆస్పత్రి వర్గాలు సమాచారం ఇచ్చాయి. వాస్తవానికి ఆమె అంతకు ముందే చనిపోయింది. ఆ తరువాత అక్కడికి చేరుకొన్న పోలీసులు మృతదేహం దజనుకు పైగా గాయాలున్నా, ఆమె పెనుగులాడినట్లు సీన్‌లో కన్పిస్తున్నా ఆత్మహత్య అంటూ తల్లితండ్రులకు చెప్పారు.కనీసం తమ కుమార్తె శవాన్ని చూడడానికి కూడా అనుమతించకుండా మూడుగంటలకు పైగా వేచి చూసేలా చేశారు. అటు విద్యార్థులు, ఇటు ప్రజలు పెద్దఎత్తున గుమికూడడంతో విధిలేని పరిస్థితుల్లో సాయంత్రం ఆరుగంటల నుండి ఏడు గంటల వరకు పోస్టుమార్టం చేయించారు. అంటే అప్పటి వరకు వారు ప్రచారం చేస్తున్న ఆత్మహత్య కాదని అసహజ మరణమని తేలిపోయింది. పోస్టుమార్టాన్ని వీడియో తీయాల్సిందేనని ఆ వైద్యురాలి సహచరులు, సీనియర్ డాక్టర్లు పట్టుపడితే తప్ప తీయించలేదు. అంతదాకా ఎఫ్ఐఆర్ చేయలేదు. ఎట్టకేలకు రాత్రి పదకొండున్నర గంటలకు అంత్యక్రియలు పూర్తయిన తరువాత ఎఫ్ఐఆర్ చేశారు. ఇందులో పోలీసులతోపాటు ఆ కాలేజి ప్రిన్సిపాల్ వ్యవహరించిన తీరు అనేక అనుమానాలకు తావిస్తున్నది. సంఘటనా స్థలంలో సీన్ మొత్తం మార్చేశారని, ఈ కేసు తమకు సవాలుగా మారిందని దర్యాప్తు చేస్తున్న సిబిఐ గురువారం సుప్రీంకు తెలిపింది. మొత్తం మీద ఈ కేసులో బెంగాల్ పోలీసులు వ్యవహరించిన తీరు తమ ముప్పైయేళ్ల సర్వీసులో ఎన్నడూ చూడలేదని ఈకేసును విచారిస్తున్న ధర్మాసనం వ్యాఖ్యానించింది.యావత్ దేశాన్ని కదిలించిన యువ వైద్యురాలి పాశవిక హత్యోదంతంలో ఎందుకో ఏమో కానీ, వెనుక ఎవరు ఉన్నారో కానీ సంఘటన జరిగినప్పటి నుంచి పోలీసులు వ్యవహరించిన తీరు అనేక అనుమానాలకు తావిస్తున్నది. దారుణ ఘోరానికి గురైన వైద్యురాలి మృతదేహం కళ్లముందు ఒంటినిండా గాయాలతో కన్పిస్తున్నా దాన్ని ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ఎందుకు ప్రయత్నం చేశారు? మొత్తంమీద ఈ కిరాతకం వెనుక మరి కొందరి హస్తం ఉండ వచ్చుననే వాదనలు వినిపిస్తున్నాయి. నిందితుడు సంజయ్ రాయ్‌ను తప్పించేందుకే ఇంతపెద్ద ఎత్తున ప్రయ త్నాలు జరిగాయంటే నమ్మశక్యంగా లేదు. ఆ ఆస్పత్రిలో అవినీతి రాజ్యం ఏలుతున్నట్లు మందులే కాదు, శవాలను కూడా అమ్ముకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ అవి నీతిని హత్యకు గురైన యువ డాక్టర్ ప్రశ్నించేదని, అందుకే కొందరు పెద్దలు ఒక వ్యూహం ప్రకారం మట్టుపెట్టారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మానసిక రోగి అయిన ఒక కిరాతకుడిని ఈ కేసులో ముద్దాయిని చేసి తాము బయట పడేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. అందుకు బెంగాల్ పోలీసుల వ్యవహారశైలి బలం చేకూరుస్తున్నది. ఏదిఏమైనా సిబిఐ దర్యాప్తులోనైనా వాస్తవాలు వెలుగుచూస్తాయని ప్రజాస్వామ్యవాదులు ఆశా భావం వ్యక్తం చేస్తు న్నారు. ఇకపోతే అభంశుభం తెలియని మూడు, నాలుగేళ్ల వయసున్న ఇద్దరు బాలికలను బాత్ రూమ్‌కి వెళ్లినప్పుడు టాయిలెట్ శుభ్రం చేసే వంకతో వారి వద్దకు వెళ్లి దారుణంగా ఒక స్వీపర్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. మహారాష్ట్రలోని థానే జిల్లాలోని బద్లాపూర్ పట్టణంలో ఒకపాఠశాలలో ఈ ఘోరం జరిగింది. పెద్దఎత్తున ప్రజలు వీధుల్లోకి రావడంతో ప్రభుత్వం చర్యలకు శ్రీకారం చుట్టింది. ఏదిఏమైనా మహిళలు, బాలికలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు, బలత్కారాలు, వెంటపడి వేధించే కీచకులు పెచ్చరిల్లిపోతున్నారు. దీన్ని అడ్డుకునేందు కు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు అంతగా ఫలించడం లేదు. మహిళలపై జరు గుతున్న అత్యాచారాలు కానీ, దాడులుకానీ నిందితుల్లో అధికశాతం మత్తులో ఉండే ఈ దురాగతాలకు పాల్పడుతున్నట్లు పోలీసు రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఈ నేరాలకు సంబంధించి తిరుగులేని సాక్ష్యాలను సేకరించి న్యాయస్థానాల ముందు రుజువు చేసి నేరస్తులకు శిక్షలు వేయించడంలో దర్యాప్తు అధికారులు అంత సమర్థవంతంగా వ్యవహరించ లేకపోతున్నారనేందుకు శిక్షల శాతమే అద్దంపడుతున్నది. కొత్తచట్టాలు తెస్తేమంచిదే. కానీ ఉన్న చట్టాలను త్రికరణశుద్ధిగా, రాజకీయ ఒత్తిడిలకు లొంగ కుండా వ్యవహరించగలిగిన సత్తా, సమర్థత ఉన్న అధికారులు కావాలి. ఏదిఏమైనా రాజకీయాలకు అతీతంగా పాలకులు, స్వచ్ఛంద సంస్థలు, సమాజం సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ఈ దారుణాలు ఇలానే నిరాటంకంగా సాగిపోతాయి. మరెందరో మహిళలు సమిధలు కాకతప్పదు. ●

# నీటి పరిరక్షణ సామాజిక బాధ్యత

రామ కిష్టయ్య సంగనభట్ల

నీరు ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు ప్రాణాధారం. మనిషి జీవించడానికి గాలి ఎంత అవసరమో నీరూ అంతే అవసరం. నీరులేకపోతే పచ్చని చెట్లు,పారే నదులు, జీవులు, మహాసముద్రాలు ఏమీ ఉండవు. ఇవేమీ లేకుండా ఎండిపోయిన మట్టిగడ్డలా ఉంటుంది భూమి. భూమి మీద వృక్షాలు, జంతువులు, మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. నీరు ఘన ద్రవ, వాయురూపంలో ఉంటుంది. భూ మండలంపై 71 శాతానికిపైగా ఆవరించి ఉంది. కొత్త కొత్త సమ్మేళన పదార్థాలతోను, విషపూరిత రసాయన పదార్థాలతోనూ నీరు కలుషిత మవుతున్నది.అలా కలుషితమైన జలం, జలచక్రం ద్వారా తిరిగి ఆవిరి రూపం ధరిస్తుంది. ఈ క్రమంలో ఆ జలం తనలోని ఇతర కలుషిత పదార్థాలను, అనగా రసాయన పదార్థాలను కూడా కలుపుకొని వాయురూపంలో మేఘాలుగా మారి అక్కడి వాతావరణం అనుకూలించగానే ద్రవించి తిరిగి వర్షరూపంలో తిరిగి భూమిని చేరుతున్నది. ఆ కలుషిత మేఘాలు వర్షించినప్పుడు రంగులలో వర్షం కురవడం, ఆమ్లవర్షాలు కురవడం సర్వ సాధారణం.దాంతో ప్రకృతికి అపార నష్టం జరుగుతున్నది. జీవ వ్యవస్థలో నీరు మంచి ద్రావణి. ఇందులో చాలా వరకు లవణాలు కరుగుతాయి. అందుకే దాన్ని విశ్వవ్యాప్త ద్రావణి అంటారు. ఇంచుమించు అన్ని జీవరసాయనాలు నీటిలో కరుగుతాయి. ఇందువల్ల నీరు జీవ పదార్థాల రవాణాకు తోడ్పడుతుంది. నీటి ఎద్దడిని ప్రపంచంలో 80దేశాలు ఎదుర్కొంటున్నాయి. గొంతు తడుపుకునే చుక్క నీటికోసం మైళ్లకు మైళ్లు నడిచి పోవాల్సిన పరిస్థితిలో కూడా ప్రజలున్నారు. మంచి నీళ్లు దొరకక కుంటల్లో, గుంటల్లో అడుగు బొడుగుమురికి నీటినే




తాగాల్సిన దుస్థితిలో ఎంతో మంది ఉన్నారు. వేసవిలో చాలాచోట్ల నీటికొరత మూలంగా, కనీసం తాగునీరు దొరకక ఎంతో మంది బిందెలతో బహుదూరం కిలోమీటర్ల వరకు నడిచివెళ్లి తాగునీటి ని తెచ్చుకునే అనివార్య పరిస్థితులను చూస్తూనే ఉన్నాం. మంచినీటి కంటే సముద్రపు నీరుచాలా ఎక్కువ పరిమా ణంలో ఉంది. మనం నివసించే భూగోళంలో ఉన్న నీటి వనరులలో 99శాతంఉన్నది ఉప్పు నీరే. ఇది 97 శాతం సముద్రాల్లోనే ఉంది. మిగతాది నదులు, చెరువుల్లో ఉంది. తాగడానికి పనికొచ్చే నీరు ఒకశాతం మాత్రమే. ఇందులో చెరువుల్లో 0.86శాతం, నదుల్లో 0.02 శాతం ఉండగా మిగిలినవి భూగర్భజలాలు. ప్రపంచవ్యాప్తంగా తాగడానికి ఉపయోగపడే నీరు 0.3శాతం మాత్రమే.ప్రకృతి మనుగడ నీటితోనే కొనసాగుతోంది. ఇవన్నీ తెలిసినా,నీటిని వృథా చేస్తున్నాం.నీటి వనరుల్ని వ్యర్థాలతో కలుషితం చేస్తున్నాం. ప్రపంచంలో కోట్లాది మంది తాగడానికి నీరులేక దాహంతో అల్లాడిపోతుంటే మనకు అందుబాటులో ఉన్న నీటిని వృధా చేస్తున్నాం. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే 2050 నాటికి ఈ భూమ్మీద తాగడానికి పుష్కలమైన నీరు ఉండనే ఉండదని, ప్రజలు స్నానాలు చేయడం మానేసి శరీరానికి రసాయనిక లేపనాలు రాసుకుంటారనీ,దేశ సరిహద్దులో కాపలాకా యాల్సిన సైనికులు నీటి వనరులచుట్టూ కాపలా కాసే పరిస్థితి ఉంటుందని తలంటుకోవడానికి నీరు సరిపోక ప్రజలందరూ బోడిగుండుతో జీవిస్తారనీ, స్త్రీ, పురుషులందరూ రోజు తల షేవ్ చేసుకునే పరిస్థితి వస్తుందని, దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వ్యాఖ్యానించారంటే పరిస్థితి ఎలా ఉంటుందో అంచనా వేయవచ్చు.భారత చరిత్రంతా జలవనరులతోనే ముడిపడి ఉంది. భారతీయులకు నీటి విలువ తెలుసు కనుకే నదులను పూజించే ఆచారం ఉంది.నీటిసంరక్షణ చర్యల్లో భాగంగాఉన్న నీటినసద్వినియోగం చేసుకోవడం,వృధాను అరికట్టడం, పొదుపుగా వాడటం, పునర్వినియోగం తదితరాలన్నింటికీ ప్రాధాన్యమివ్వాలి. ●

# నిరుద్యోగ పెరుగుదలను కట్టడి చేయాలి



డాక్టర్ ఏనుగొండ నాగరాజు నాయుడు

దేశంలో నిరుద్యోగిత 3.2 శాతానికి తగ్గిపోయినట్లు పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే వెల్లడించిందని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. 2014-23 సంవత్సరాల మధ్యకాలంలో 125 మిలియన్ ఉద్యోగాలను సృష్టించినట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిశోధక విభాగం నివేదిక వెల్లడించిందని ఆర్థికమంత్రి తెలిపారు. అవి రెండు ప్రభుత్వ నివేదికలే. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకనామీ (సిఎంఐ) ఈ డేటా ఆ నివేదికల వివరాలకు విరుద్ధంగా ఉన్నది. దేశంలో నిరుద్యోగిత ప్రస్తుతం9.2 శాతంగా ఉన్నదని ఆ ప్రతిష్టాత్మక పరిశోధనా సంస్థ పేర్కొంది. భారత్‌లో నిరుద్యోగులుగా ఉన్నవారిలో 83 శాతం మంది యువజనులేనని అంతర్జాతీయ కార్మిక సంస్థ ఐఎల్ఓ వెల్లడించింది. 2030నాటికి దేశంలో 14.8 కోట్ల ఉద్యోగాలు అవసరమట. ఇవి ఎవరికి? నిరుద్యోగులకా? పెట్టుబడిదారులకా? ఉద్యోగ అవకాశాలు పెరిగిపోతున్నాయని ఒకవైపు చెబుతూనే కోట్లకుకోట్ల నిరుద్యోగులు ఉన్నారని చెప్పడం పాలకుల మాటల చాతుర్యమే కదా. ఇండియా ఎంప్లాయిమెంట్ రిపోర్టు అనుబంధంగా ఉన్న అంతర్జాతీయ శ్రామిక సంస్థ ప్రకారం మనదేశంలో నిరుద్యోగం ముఖ్యంగా యువతల్లో ఉందని చెప్పడం చూస్తుంటే పాలకులు చెప్పే మాటలకు అధికారిక గణాంకవివరాలు తెలియచేసే సంస్థలకు పొంతన లేకుండాపోయింది. రాజకీయ లెక్కలేగాని అధికారిక సంఖ్యాపరమైన సమాచారం నిరుద్యోగంపై ప్రభుత్వాలు ఎందుకు దృష్టిపెట్టలేకపోతున్నాయి? ఉద్యోగాల కల్పన విషయంలో భారత్ జి20 సభ్యదేశాలన్నిటికంటే వెనుకబడిందని అంతర్జాతీయ ద్రవ్యనిధి ఐఎంఎఫ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అన్నారు. దేశంలో 2030 నాటికి 14.8 కోట్ల అదనపు ఉద్యోగాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. 2010లో ప్రారంభమైన దశాబ్దంలో భారత్ సగటున 6.6శాతం జిడిపి వృద్ధిని నమోదు చేయగా ఈ కాలానికి ఉద్యోగాల కల్పన రేటు మాత్రం రెండు శాతానికి పరిమితమైంది. జి20లోని ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లోఉద్యోగాల కల్పన చాలా తక్కువగా ఉంది. అయితే మన రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా ప్రచురించిన కెలమ్స్ డేటా ప్రకారం మనదేశంలో 2017-18లో 47.5 కోట్ల ఉద్యోగాల నుండి 2023-24లో 64.33 కోట్లకు పెరిగారని చెబుతున్నారు. దీనిని వ్యతిరేకిస్తూ ఆర్థిక శాస్త్రవేత్తలు కరోనా కాలంలో వలస కూలీలందరూ తమ ఊర్లకు వచ్చి వ్యవసాయరంగంలో పనిచేయడంకూడా ఉద్యోగకల్పన జరిగినట్లుగా భావించి 2017-18లో 47.5 కోట్ల నుంచి 2023-24 నాటికి 64.33 కోట్లకు పెరిగిందని చెప్పడం ఇది ఏ కొలబద్ధ ప్రకారమని అది ఉద్యోగిత కాదని గత్యంత



రం లేని బతుకుతెరువు మాత్రమేనని అంటున్నారు. 2010-20 మధ్యకాలంలో దేశంలో వృద్ధిరేటు 6.6 శాతం మాత్రమే ఉండగా ఉద్యోగ కల్పనరేటు రెండు శాతం మాత్రమే నమోదైంది. ఇటువంటి పరిస్థితుల్లో ఇన్ని కోట్ల మందికి ఉద్యోగ కల్పన ఎలా జరిగిందనేది సందేహమే. 1980లో 14 శాతం జిడిపి పెరిగితే తద్వారా 28 లక్షల ఉద్యోగాలు రాగా తద్వారా 1990-2000 మధ్యకాలంలో ఉద్యోగాలు పెరుగుదల రేటు జిడిపి పెరుగుదల రేటుకు సగానికి పడిపోయింది. 2000-2010 మధ్యకాలంలో ఒకశాతం జిడిపి పెరుగుదల రేటుకి 52,000 కొత్త ఉద్యోగాలు మాత్రమే వచ్చాయి.ఇలా వరుసగా సగానికి సగం ఉద్యోగాల పెరుగుదల రేటు తగ్గిపోతున్నది కాబట్టి జిడిపి పెరుగుదల రేటు ఉద్యోగ కల్పన సూచిక కాదు. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకనామిక్ ప్రకారం 2020-24 సంవత్సరాల వయసు వారిలో 63శాతం నిరుద్యోగులున్నారు. యువతలో ప్రతి పదిమందిలో ఆరుగురు నిరుద్యోగులు సెప్టెంబర్ 2021లో 19యేళ్ల వయసు వాళ్లలో 67.21శాతం, 20-24 సంవత్సరాల వారిలో 46.28శాతం,25-29 వయసు వాళ్లలో 13.24 శాతం నిరుద్యోగులున్నారు. దేశ భవిష్యత్తు యువశక్తిపై ఆధారపడి ఉంటుంది. పనిచేసే వయసులో ఉన్నవారి శాతం పెరగడం యువశక్తి పెరుగుదలకు చిహ్నం. ఆర్థికాభివృద్ధిలో క్రియాశీలకంగా పాలుపంచుకునేది దేశాన్ని ముందుకు నడిపించేది వారే. అటువంటి వారే నిరాశనిస్పృహలతో పనిపాట లేకుండా ఉంటే ఎలా? 1991 నుంచి సరళీకృత ఆర్థిక విధానాలు లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ చేపట్టిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేట్‌పరం చేయడం జరుగుతున్నది. 2021 నాటికి ప్రభుత్వరంగ సంస్థలు 365కు చేరాయి. ఆ మేరకు ఉద్యోగాల కల్పన జరిగింది. 2013లో కేంద్రప్రభుత్వరంగ సంస్థల్లో 17.3 లక్షల ఉద్యోగాలు ఉండగా, 2022లో ఉద్యోగాలు పది లక్షలు తగ్గిపోయాయి.అందులోనూ కాంట్రాక్ట్ కార్మికులుగా 43 శాతం మందికి నియామకాలు జరిగాయి. ఇలా దేశంలో మెల్లగా ప్రైవేట్‌రంగం విస్తరించి కార్పొరేట్ రంగానికి పునాదులు బలంగా ఏర్పడడంతో ఉద్యోగ కల్పన లేక నిరుద్యోగులు గిగ్ వర్కర్లుగా జీవనం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2011నుంచి నేటివరకు 16లక్షల మంది భారత దేశ పౌరసత్వం వదులుకున్నారు. దీనినే బ్రెయిన్‌డ్రెయిన్ అంటారు. మరొకపక్క విద్యార్థులు కూడా దేశంలో తగిన విద్యాఉపాధి సౌకర్యాలు లేక విదేశీ విద్యకు ఉపాధికి పరిగెడుతూ అక్కడే స్థిరపడిపోతున్నారు. 2024 నాటికి 1.8 మిలియన్ భారతీయులు 85 బిలియన్ డాలర్లను విదేశీ విద్యపై ఖర్చు పెడుతున్నారంటే ఈ ఆదాయం ఎటుపోతున్నదో అర్థం చేసుకోవచ్చు. గిగ్ ఎకనామీ పెరిగిపోయిన నేపథ్యంలో ఉపాధి అవకాశాలు జీతభత్యాలు పర్మెనెంట్‌గా లభించకపోవడంతో వాటికి చట్టబద్ధత కూడా లేకపోవడంతో నిరాశవాదంతో యువత వలసబాటపడుతున్నారు. అభివృద్ధి అంటే అందరి వృద్ధి అంతేగాని కొందరి వృత్తి కాదనిగాంధీజీ అన్నారు. దేశపు ఆదాయం ఎంత అనేది ముఖ్యం కాదు. ప్రజలకు కనీస అవసరాలు తిండి, వసతి, విద్య,వైద్యం ఏ మేరకు జరుగుతున్నది అనేదిముఖ్యం. దేశ ప్రజల స్వయం పోషకత్వం ఉద్యోగ కల్పనతోనే సాధ్యం. ●

# గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం

తిరువూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త : తిరువూరు మండలం లక్ష్మీపురం గ్రామ పంచాయతీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 13,326 అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభ నిర్వహించడం జరిగినది. ఆ క్రమంలో లక్ష్మీపురం గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పథకంపై గ్రామ సభ నిర్వహించడం జరిగినది. పదశకం యొకర్క 82 రకాల పనుల గురించి వ్యక్తిగత లబ్ధి గురించి


ఉపాధి హామీ పథకం వేదికపై ప్రభుత్వ ప్రతినిధులు

గ్రామ పంచాయతీ అభివృద్ధి గురించి వివరించడం జరిగింది. కార్యక్రమంలో ఆర్డీవోమాధవి లక్ష్మీపురం సర్పంచ్ గొల్లమండల శ్రీనివాస్‌రావు, ఎంపిడివో నాగేశ్వరరావు, ఆర్డీవో సెక్రటరీ రవికాంత్ గ్రామ నాయకులు బొల్లినేని రాజా, నెక్కడపు శ్రీనివాసరావు బొల్లినేని నాగు, నున్న కిరణ్ వార్డు సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

# దేశానికి పట్టుకొమ్మలు గ్రామ పంచాయతీల అభివృద్ధికి గ్రామ సభలు

**ఎ కొండూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త :** మహాత్మాగాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మన పంచాయతీ మన సాధికారతలో బాగంగా శుక్రవారం జరిగిన గ్రామసభ మండలంలోని రామచంద్రాపురం


గ్రామసభలో మాట్లాడుతున్న గడ్డి కృష్ణారెడ్డి

గ్రామంలో ఎంఎన్ఆర ఇజిఎస్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల టిడిపి ప్రెసిడెంట్ గడ్డికృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడతుతూ గత వైసిపి ప్రభుత్వంలో నిర్వీర్యమైన గ్రామ పంచాయతీలను తిరిగి జాతిపిత మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం దేశానికి పట్టుకొమ్మలు గ్రామ పంచాయతీల పరిపుష్టికి సిఎం చంద్రబాబు, డిసిఎం పవన్‌కళ్యాణ్ కృషి చేస్తూ వాటి అభివృద్ధి, సర్పంచ్‌లకు విధులు నిధులు సమకూర్చి గత నాలుగేళ్లుగా నిస్తేజంగా ఉన్న సర్పంచ్‌లను ఉత్తేజపరుస్తూ వారిలో ప్రజా సేవ స్థానిక సంస్థల అభివృద్ధికి వారిని కంకణబద్దులు చేయడం ముదావహమని కృష్ణారెడ్డి అన్నారు. ఈ గ్రామాల్లో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చెత్త డబ్బాలో గిరిజన ప్రజా దర్బార్ అర్జీలు

**ఎ కొండూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త :** తిరువూరు ఎమ్మెల్యే గిరిజనుల కోసం ఈ నెల 16న ఎ కొండూరు మండల ప్రజా పరిషత్ వద్ద ఏర్పాటు చేసిన గిరిజన ప్రజాదర్బార్‌లో ఇచ్చిన వినతిపత్రాలు ఎంపిడివో కార్యాలయం ఆవరణలో చెత్తడబ్బాలో పడేశారని వాటిని తీసుకుని ప్రస్తుతం తనవద్దనే ఉంచానని, కృష్ణారావుపాలెం ఎంపిటిసి మెంబర్ భరోతు వెంకటేష్‌నాయక్ ఆరోపించారు. తాను ఇచ్చిన సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణంపై ఇచ్చిన అర్జీ కూడా చెత్తడబ్బాలో దొరికిందని, అలాగే బి.కొండా అనే గిరిజనుడు బస్‌షెల్టర్ నిర్మాణం ఆగిపోయిన వైనంపై గ్రాంటు కొరకు అందచేసిన అర్జీ, అలాగే గొల్లమండల తండా గ్రామంలో కొందరు గిరిజనులు సమస్యలపై ప్రజాదర్బార్‌లో ఇచ్చిన అర్జీలు చెత్త డబ్బాలో తనకు దొరికాయని, ఇటువంటి సమస్య పరిష్కారం కాని అర్జీలు అధికారుల చేతికి అందించకుండా చెత్తడబ్బాల్లో తనకు దొరికాయని ఇటువంటి సమస్య పరిష్కారం కాని అర్జీలుఅధికారుల చేతికి అందించకుండా చెత్తడబ్బాలో తనకు దొరికాయని ప్రస్తుతం అర్జీలు తన వద్దనే ఉన్నాయని అర్జీల పట్ల బాధ్యతరాహిత్యంగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకోవాలని కృష్ణారావుపాలెం ఎంపిటిసి మెంబర్ భరోతు వెంకటేష్ నాయక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# రెవిన్యూ అధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నాయకులు

నందిగామ ఆగస్టు 23 ప్రభాతవార్త: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నందిగామ సంఘ నాయకులు నూతనంగా మండల రెవెన్యూ అధికారిగా పదవి బాధ్యతలు చేపట్టిన నూతక్కి సురేష్ బాబును శుక్రవారం మర్యాదపూర్తం గా కలిశారు. ఈ సందర్భంగా వారు మండల రెవెన్యూ అధికారి వారిని శాలువాలతో సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా రోజుల్లో చేయు పలుసేవ కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించాలని వారు రెవిన్యూ అధికారిని కోరారు. అనంతరం



మండల రెవెన్యూ అధికారి నూతక్కి సురేష్ బాబు మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వావరు చేసే ప్రతి సేవా కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారలను తప్పక అందిస్తామని మరియు రెడ్ క్రాస్ నూతన సభ్యత్వం కోసం కృషి చేస్తా అని ఎమ్మార్వో తెలియజేశారు. ఈనాటి కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ నందిగామ సబ్ బ్రాంచ్ చైర్మన్ పారేపల్లి సాయిబాబు, సెక్రటరీ పటాపంచలరామారావు సీనియర్ జర్నలిస్ట్ రాష్ట్ర మేధావుల ఫారం సంఘ అధ్యక్షులు ట్రెజరర్ గంటా విజయకుమార్ రిటైర్డ్ రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ దాదా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# పలు ఆలయాల్లో శ్రావణ వేడుకలు

**నందిగామ ఆగస్టు 23 ప్రభాతవార్త:** నందిగామ మండల పరిధిలోగల పలు దేవి ఆలయాల్లో శ్రావణమాసం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా మూడో శుక్రవారం పల్లగిరి గట్టుపై వేంచేసి ఉన్న శ్రీ త్రీ శక్తి పీఠంలో కనకదుర్గ కనకమహాలక్ష్మి జ్ఞాన సరస్వతి అమ్మవార్లకు కుంకుమార్చనలు విశేష పూజలు జరిగాయి. నందిగామ పట్టణంలో గల శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక అలంకరణలో కుంకుమార్చన పూజలు జరిగాయి. ఆయా దేవాలయాల్లో భక్తులు బారులు తీరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# చేతివృత్తుల కళాకారులకు షోకేస్‌గా ఆర్టిజన్స్ ఆఫ్ ఇండియా

**అమరావతి, ఆగస్టు 23, ప్రభాత'వార్త' :** ఆర్టిజన్స్ ఆఫ్ ఇండియా పేరిట స్థానికచేతివృత్తుల కళాకారుల నైపుణ్యాలను ప్రదర్శించడానికి తమ యాప్‌ద్వారా అవకాశం కల్పిస్తున్నట్లు ప్రముఖ టెలికం దిగ్గజం వీ ప్రతినిధులు వెల్లడించారు. దేశంలోని మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, కేరళ, పశ్చిమబెంగాల్, న్యూఢిల్లీ తదితరాలతో పాటు ఏపి తెలంగాణ, గుజరాత్‌లోని వి స్టోర్స్ స్థానిక ఎన్‌జివోలతు జట్టుకట్టాయన్నారు.

# ఏపి తెలంగాణల్లో ఉత్పత్తి, పంపిణీ పెంచిన పిడిలైట్ రాఫ్

**విజయవాడ, ఆగస్టు 23, ప్రభాత'వార్త' :** ఏపి తెలంగాణల్లో తో పాటు ఈశాన్య కర్ణాటక ల్లో తమ రాఫ్‌ను ఉత్పత్తి, పంపిణీని పెంచినట్లు టైల్ ఎడ్హేసివ్ ఉత్పత్తి సంస్థ పిడిలైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఎండి భరత్‌పూరి ప్రకటించారు. జడ్జర్లలో కొత్త తయారీ కేంద్రాన్ని ప్రారంభించామన్నారు.


# విజయవాడ వార్త

# శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారికి గాజులు అలంకరణ

**కంచికచర్ల ఆగస్టు 23 ప్రభాతవార్త:** కంచికచర్ల మండల పరిధిలోని గొట్టుముక్కల గ్రామంలో మూడోవ శ్రావణ శుక్రవారం సందర్భంగా కొలువైన శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారు రంగు రంగు గాజులతో భక్తులకు దర్శనమిస్తున్నారు. భక్తుల నుంచి స్వీకరించిన అందమైన గాజులతో అమ్మవారిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఐదోతనంతో చిహ్న మైన మట్టి గాజులతో ముస్తాబైన అంకమ్మ అమ్మవారిని ముత్తైదువులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమనుంచి గాజులు స్వీకరించి అమ్మవారిని అలంకరించడం ఆనందంగా ఉందని భక్తులు తెలిపారు. తెల్లవారుజామున నుంచే ఆలయంలో భక్తుల తాకిడి పెరిగింది, తెల్లవారుజాము నుండి అమ్మవారికి విశేష అభిషేకాలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు రంగనాథ్ నిర్వహించారు. శ్రావణ మాసం అంటే అమ్మవారికి ఎంతో ప్రీతికరమైన మాసమని ఈ మాసంలో భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తే అంతా మంచే జరుగుతుందని రంగనాథ్ భక్తులకు వివరించారు. భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి త ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోగినేని రామారావు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు రూ.5 కోట్ల నిధులు మంజూరు

**నందిగామ ఆగస్టు 23 ప్రభాతవార్త:** నందిగామ మండల పరిధిలోని పలు గ్రామ సచివాలయాల్లో శుక్రవారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం గ్రామీణ అభివృద్ధి పనులపై ప్రభుతవం ఆదేశాల మేరకు అధికారులు పాలకులు గ్రామ సభలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నందిగామ మండలం 23 గ్రామాలకు 5 కోట్ల రూపాయల గ్రామీణ అభివృద్ధి పనులకు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నిధులు ప్రభుత్వం ద్వారా మంజూరయ్యాయని పాలకులు తెలిపారు. గ్రామాలలో జరిగిన గ్రామసభల్లో ఉపాధి హామీ ద్వారా వార్షిక లో వంద రోజులు పనులు ప్రభుత్వం కల్పించడం ద్వారా ఉపాధి తో పాటు గ్రామ అభివృద్ధి జరుగుతుందని ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు తెలిపారు. కాగా నందిగామ మండలం అంబారుపేట గ్రామంలో ఈవోపీఆర్డి పద్మజ్యోతి ఆధ్వర్యంలో సర్పంచి అయిలపోగు రమ ఎంపీటీసీ సభ్యుడు అనే పిచ్చయయ్య పలువురు గ్రామ నాయకులు ఆధ్వర్యంలో గ్రామంలో జరిగే ఉపాధి పనులు గ్రామాభివృద్ధి పనులపై ప్రజలకు తెలియజేయడం జరిగినది.



గ్రామసభ నిర్వహిస్తుండగా గ్రామానికి చెందిన విశ్రాంత ఉద్యోగి ఐలపోగు భాస్కరరావు గ్రామసభ లో పనులు రాజకీయ రంగు పొలుము తున్నారని ప్రోటోకాల్ పాటించడం లేదని ఒకింత అధికారులపై తన ఆగ్రహాన్ని వ్యక్త పరుస్తూ వాగ్వివాదానికి దిగాడు, గ్రామాభివృద్ధి ప్రజల భాగస్వామ్యంతో జరుగుతుందని రాజకీయాలకు తావు లేదని అధికారులు పాలకులు తెలిపిన భాస్కరరావు అసహనాన్ని వ్యక్తం చేస్తూ గ్రామ సభను నేను బహిస్కరిస్తున్నాని వెళ్లిపోయారు కాగా, గ్రామాల్లో గత ప్రభుత్వ హయాంలో గ్రామ అభివృద్ధికి మంజూరైన నిధులు మరిగిపోయాయని వాపోయారు. ప్రస్తుతం రాష్ట్ర కూటమి ప్రభుత్వం గ్రామ అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని పలువురు అందంతో గ్రామసభలో గందరగోళం నెలకొంది. ఎంపీటీసీ పిచ్చయ్య గ్రామాభివృద్ధికి ఎవరు రాజకీయ కోణంలో చూడకూడదని గ్రామాభివృద్ధి లక్ష్యంగా ప్రజల అవసరాలను తీర్చేందుకు రాష్ట్ర ప్రబుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ గ్రామ సభలను మనం సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సభలో విజ్ఞప్తి చేశారు. ప్రజలు కూడా గ్రామాభివృద్ధి ఎవరు అడ్డుపడద్దని వాదించడంతో గ్రామసభలో పలువులను అధికారులు తెలిపి ముగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు చుండూరు వెంకట శ్రీనివాసరావు అయిలపోగు ప్రశాంత్ ఐలపోగు రాంబాబు మంచాల మాధవ్ పలువురు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రావణమాస వేడుకలు

**నందిగామ ఆగస్టు 23 ప్రభాతవార్త:** పవిత్ర శ్రావణమాసము మూడవ శుక్రవారం పర్వదినము సందర్భముగా నందిగామ మునేటి తీరాన పల్లగిరి గట్టుపై త్రిశక్తి నిలయంలో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గ శ్రీ కనకమ హాలక్ష్మి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవార్ల దేవాలయంలో కనకమహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజా కార్యక్రమము మరియు సామూహిక వరలక్ష్మి వ్రత పూజా కార్యక్రమంలు నిర్వహించటంం జరిగినది. ఈ సందర్భంగా వరలక్ష్మి వ్రత పూజా కార్యక్రమాన్ని అర్చకులు రాజేశ్ శర్మ వేదోక్తంగా నిర్వహించినారు. ఈ సామూహిక వరలక్ష్మి వ్రతము కార్యక్రమములో నా చుట్టుపక్కల గ్రామాలలోని ముత్తైదువులు పాల్గొని అమ్మవారికి భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రత పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



# విద్యుత్ ట్రాన్స్ఫారంను వెంటనే మార్చండి

నందిగామ ఆగస్టు 23 ప్రభాతవార్త: నందిగామ పట్టణం రెండో వార్డ్‌లో రాత్రి రెండు గంటల నుండి ఇప్పటివరకు విద్యుత్ అంతరాయం ఏర్పడిందని విద్యుత్ అధికారులు ఎక్కడ అని పలువురు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ సందర్భంగా గత నెల నుండి ఈ ట్రాన్స్ఫారంను వారం రోజుల్లో నాలుగు సార్లు రిపేరు చేయడమే పరిపాటిగా మారిందని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. రాత్రి రెండు గంటల నుండి ఇప్పటివరకు విద్యుత్ లేని కారణంగా పిల్లలు, పెద్దవారు ఉదయం విద్యుత్తు లేని కారణంగా మోటార్ లో నీరు లేక ఇబ్బందులకు తలెలత్తుతూన్నరు. దీనిపై ఇప్పటికి స్పందించని విద్యుత్ అధికారులు రెండో వార్డ్‌లో ప్రజలు ఈ విద్యుత్ ట్రాన్స్ఫారంను వెంటనే మార్చాలని, వారం రోజుల్లో నాలుగు రోజులు ఇక్కడే రిపేర్ చేస్తున్నారని దయచేసి ఇలాంటి ట్రాన్స్ఫారం వెంటనే మార్చి రెండో వార్డు ప్రజలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని వార్డు ప్రజలు కోరుతున్నారు. విద్యుత్ అధికారులు వచ్చేవరకు వార్డులో నివాసం ఉంటున్న ప్రజలందరూ విద్యుత్ ట్రాన్స్ఫారం దగ్గరే వేచి ఉన్నారని తెలియపరచడమైనది. దయచేసి విద్యుత్ అదికారులు వెంటనే స్పందించి ఈ ట్రాన్స్ఫారం మార్చి రెండో వార్డు ప్రజలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని ప్రజలముక్తకంఠంతో కోరుతున్నారు.



# మండల పరిషత్ కార్యాలయంలో గుంతలను పూడ్చండి మహాప్రభో

కంచికచర్ల ఆగస్టు 23 ప్రభాతవార్త: కంచికచర్ల పట్టణం ల ప్రధాన జాతీయ రహదారి ప్రక్కనగల మండల పరిషత్ కార్యాలయం ఎదుట వర్షపు నీరు నిలిచి మురికి కయ్యలుగా మరి ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులను గురి చేస్తుందని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ రహదారి మార్గంలో అనేక ప్రబుత్వ సంస్థల కార్యాలయాలు నెలకు ఉన్నాయని, ప్రజలు అనునిత్యం ప్రతిరోజు వివిధ పనుల నిమిత్తం వందలాది మంది ప్రజలు ఈ రహదారి మీదుగా కార్యాలయాలకు వెళ్లాలంటే బురదమయంతో నరకమయంగా మారింది. ఒక పక్క వర్షపు నీటితో మండల పరిషత్ కార్యాలయంలో గుంతల మయంగా మారి ఆ గుంతలో వర్షపు నీరు చేరడంతో ఆ గుంతల ఎంత లోతు ఉన్నది తెలియకపోవడంతో అధికారులతో పాటు పలు వాహనదారులు ఆ దారిలోవెళ్లాలంటే వాహనదారులు ఎక్కడ ఆ గుంతల లో పడిపోతామో అని భయాంతోళనలకు గురి కావాల్సిన పరిస్థితులు నెలకున్నాయని ద్విచక్ర వాహనదారులు పలువురు అధికారులు మీడియా వద్ద వాపోతున్నారు. వర్షం పడితే మండల పరిషతుకార్యాలయం చెత్త చెత్తగా బురద మయంగా మారి దుర్గంధ వాసనతో వెదజలుతున్నయని పలువురు తెలియజేస్తున్నారు. కనీసం బ్లీచింగ్ చల్లిన పరిస్థితిలు కూడా లేవని ప్రజలంటున్నారు. మండల అభివృద్ధి కార్యాలయం ఎదుటే పరిస్థితి ఇలా ఉంటే మండలంలో అభివృద్ధి ఇంకెలా ఉంటుంది అని పలువురు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో



అధికారులు ఉన్నట్టా? లేనట్టా? నెలల తరబడి ఇదే పరిస్థితి నెలకొని ఉండటం ప్రజల్ని తీవ్ర అసహనానికి గురిచేస్తుంది. ఇప్పటికైనా మండల పరిషత్ కార్యాలయంలో ఆ గుంతల నందు పూడ్చే మార్గం చొరవ చూపాలని మండల అధికారులను ప్రజలు కోరుకుంటున్నారు.

# సామ్‌సంగ్ గెలాక్సీ వాచీల్లో క్రమరహిత గుండెలయ నోటిఫికేషన్

**విజయవాడ, ఆగస్టు 23, ప్రభాత'వార్త' :** గెలాక్సీ వాచీలకోసం సామ్‌సంగ్ హెల్త్ మానిటర్ యాప్‌లో ఇర్రెగ్యులర్ హార్ట్ రిథమ్ నోటిఫికేషన్ ఫీచర్‌ను తీసుకొచ్చినట్లు సామ్‌సంగ్ ప్రతినిథులు ప్రకటించారు. యాప్‌లో వున్న బ్లడ్‌ప్రెజర్, ఎలక్ట్రో కార్డియోగ్రామ్, మానిటరింగ్ సామర్థ్యాలతో కూడిన కొత్త ఫీచర్, గుండె దడను సూచించే గుండెలయలను గుర్తించడంలో సహాయపడుతుందన్నారు. తద్వారా గెలాక్సీ వాచ్ వినియోగదారులకు తమ గుండె ఆరోగ్యంపై మరింత సమగ్రమైన అవగాహనను అందిస్తుందన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కోగంటి

**కంచికచర్ల ఆగస్టు 23 ప్రభాతవార్త:** కంచికచర్ల బైపాస్ రోడ్డునందు గల శ్రీ అన్నపూర్ణ హెవీ మోటర్ డ్రైవింగ్ స్కూల్ నందు ఉచిత కంటి వైద్య శిబిరం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని టిడిపి మల్ల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు కోగంటి బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా కోగంటి బాబు మాట్లాడుతూ శిక్షణ పొందుతున్న హెవీ డ్రైవర్లకు రోడ్డుభద్రత తో పాటు వారి వారి ఆరోగ్యాలు కూడా ముఖ్యమని కోగంటి డ్రైవర్లు సూచించారు. డ్రైవర్లకు ముఖ్యంగా కంటి చూపే దానికి ప్రతి ఒక్కరు విధిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని కోగంటి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నందిగామ ఐకాన్ కంటి ఆసుపత్రి వారిసహకారంతో ఉచితకంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం. చేయడమే కాక వారి ఉచితంగా వారికికండ్లను చెకప్ చేశారు. ఈ కార్యక్రమం లో కంటి వైద్యా నిపుణులు సిహెచ్ జాహ్నవి ఆప్తమాలజిస్ట్, బి రాజేశ్వరి టి రవి ఐ ప్రవీణ్ ల ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న హెవీ డ్రైవర్లు మరియు పరిసర ప్రాంత ప్రజలు ఉచిత కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో డ్రైవింగ్ స్కూల్ అధినేత నారాయణరావు గుదే గోపిచంద్ రావూరి సాయి రావూరి రవి, గుదే అప్పారావు డ్రైవింగ్ స్కూల్ సిబ్బంది సిహెచ్ రామారావు ఏ ప్రేమ్ కుమార్, టీవీ సాయికుమార్ కంతేటి లక్ష్మి, మరియు శిక్షణ పొందుతున్న డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఐఎల్ట్స్ 19ని ప్రారంభించిన కేంబ్రిడ్జ్ యూనివర్శిటీ ప్రెస్ అండ్ అసెస్‌మెంట్

**అమరావతి, ఆగస్టు 23, ప్రభాత'వార్త' :** ఐఎల్ట్స్ పరీక్షకు సహభాగస్వాములుగా కేంబ్రిడ్స యూనివర్శిటి ప్రెస్ అండ్ అసెస్‌మెంట్ అధికారిక కేంబ్రిడ్జల తయారీ రిసోర్సు ఐఎల్ట్స్‌ను ప్రారంభించిందని ప్రతినితులు ప్రకటించారు. న్యూఢిల్లీలోని కేంబ్రిడ్జి యూనివర్శిటీ ప్రెస అండ్ అసెస్‌మెంట్, కంబైన్డ్ ఇంగ్లీష్ సౌతేషియా హెడ్ టికె అరుణాలం నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా ఆంగ్లభాషా ప్రావీణ్యాన్ని గుర్తించే మొదటి అంచనాగా, ఐఎల్ట్స్ విద్యాసంస్థలు యాజమానులు, ఇమ్మిగ్రేషన్ అధికారులచే భాషాపరమైన సామర్థ్యానికి ప్రయాణంగా గుర్తించబడిందన్నారు.

# ఆర్సెలార్ మిట్టల్, నిప్పన్ స్టీల్ నుండి ఆప్టిగల్

**అమరావతి, ఆగస్టు 23, ప్రభాత'వార్త' :** ఆప్టిగల్ పేరుతో సంయుక్తంగా ఉత్పత్తిని ప్రారంభించామని ఆర్సెలార్ మిట్టల్ సిఇఒ దిలీప్ ఉమెన్, నిప్పన్‌స్టీల్ సంస్థ ప్రతినిథులు ప్రకటించారు. జింక్, అల్యూమినియం, మెగ్నీషియం లోపపూతతో రూపొందిస్తామన్నారు. ఆప్టిగల్ ఏదైనా కలర్‌కోటెడ్ స్టీల్ ఉత్పత్తికి 25 సంవత్సరాలవరకు పొడిగించే సుదీర్ఘవారంటీని అందిస్తామన్నారు. హెక్సావాలెంట్ క్రోమియం మరియు హెవీ మెటల్స్ లేని పర్యావరణానుకూల ఉత్పత్తి అన్నారు. గృహ, వాణిజ్య ప్రాజెక్టులు రూఫింగ్, ఫెన్సింగ్, క్లాడింగ్, ప్రీఇంజనీరింగ్ భవనాలకు పనిచేసే ఈ ఆప్టిగల్ విమానాశ్రయాలు, పారిశ్రామిక గిడ్డంగులు మరియు స్టేడియంల నిర్మాణంలోకూడా ఎంతో ఉపయుక్తమన్నారు.

# గోద్రేజ్ ఆగ్రోవెట్ గ్రేసియాతో ఆరోగ్యమైన మొలకలు

**విజయవాడ, ఆగస్టు 23, ప్రభాత'వార్త' :** గ్రేషియాతో శుద్ధిచేసిన మొలకలు ఆరోగ్యంగా వుంటాయని, నర్సరీ యాజమానులకు మరింత వ్యాపారం జరిగేందుకు ఇది తోడ్పడుతుందని గోద్రేజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సిఇఒ రాజవేలు ఎస్‌కె ప్రకటించారు. ఈ గోద్రేజ్ ఆగ్రోవెట్‌యొక్క గ్రేసియా ఆరోగ్యకరమైన నారు పంపకంలో చురుకైన విధానాన్ని అందిస్తుందని, సరైన సమయంలో సరిఅయిన పరిమాణంలో గ్రేసియాను వినియోగిస్తే నర్సరీ యాజమానులు ప్రధాన పొల్లాల్లో మెరుగైన నాట్లకోసం ఆరోగ్యకరమైన తెగులు లేని నారును నిర్ధారించవచ్చున్నారు.

# గిన్నీస్ వరల్డ్ రికార్డుల్లో డా రెడ్డిస్ గైసెమిక్ హ్యాపీనెస్

**విజయవాడ, ఆగస్టు 23, ప్రభాతవార్త:** అతిపెద్ద బ్రోచర్ మొజాయిక్ ఇన్‌స్టాలేషన్‌ను ఏర్పాటు చేసి సరికొత్త గిన్నీస్ వరల్డ్ రికార్డును నెలకొల్పామని గ్లోబల్ ఫార్మాస్యూటికల్ కంపెనీ డాక్టర్ రెడ్డిస్ లాబోరేటరీస్ ప్రతినిథులు ప్రకటించారు. టైప్2 డయాబెటిస్ మెల్లిటస్ రోగులకు గైసెమిక్ హ్యాపీనెస్ అవేర్‌నెస్ కార్యక్రమంలో భాగంగా దీన్ని ఏర్పాటు చేశామని, గిన్నీస్‌వరల్డ్ రికార్డులో ప్రవేశించిన అతిపెద్ద ఇన్‌స్టాలేషన్ 162 చ.మీటర్ల విస్తీర్ణంలో వుందన్నారు. భారతదేశంలోని ఆరోగ్య సంరక్షణ నిపుణుల అబిప్రాయాన్ని ఈ గ్లైసెమిక్ హ్యాపీనెస్ స్కేల్ కలిగి వుందన్నారు.

# ఆదర్శప్రాయులు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు : ఏఎన్‌యు ఉపకులపతి ఆచార్య కె.గంగాధరరావు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు 23,ప్రభాతవార్త : ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు నేటి తరానికి ఆదర్శప్రాయు లుగా నిలుస్తారని విశ్వవిద్యాలయ ఇన్‌చార్జ్ ఉపకులపతి ఆచార్య కె.గంగాధరరావు పేర్కొన్నారు.శుక్రవారం ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతి వేడుకలను నిర్వహించాలని అధికారికంగా ఉత్తర్వులు జారీచేశారు.ఈ క్రమంలో వర్సిటీలో ప్రకాశం పంతులుకు ఘన నివాళులర్పించారు.తొలుత టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం ఆచార్య గంగాధరరావు మాట్లాడుతూ పేద కటుంబంలో జన్మించి ఉన్నత విద్యావంతునిగా ఎదిగిన ప్రకాశం పంతులు విలువలను కొనసాగింపులో రాజీలేకుండా ఉండే వారన్నారు.ఇన్‌చార్జ్ రెక్టార ఆచార్య కె.రత్నషీలా మణి మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు పాటించిన విలువలను ప్రతి ఒక్కరం ముందుకు తీసుకెళ్ళాలని



సూచించారు.ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం మాట్లాడుతూ సాధారణ వ్యక్తి అసాధారణ స్థాయికి చేరిన అతికొద్ది మందిలో టంగుటూరి ప్రకాశం పంతులు ఒకరని పేర్కొన్నారు.తెలుగు ప్రాచ్యభాష విభాగాధిపతి ఆచార్య ఈ.మాధవి,అధ్యాపకులు,డిగ్రీ పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య ఎన్.వి.కృష్ణారావు లు టంగుటూరి ప్రకాశం జీవిత విశేషాలను,ఆయన పొందిన సత్కారాలను, రాష్ట్రానికి ఆయన చేసిన మేళ్ళను వివరించారు.కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిద్దయ్య,ఓఎస్‌డి ఆచార్య ఆర్‌విఎస్ఎస్ఎన్ రవికుమార్,కోఆర్డినేటర్లు ఆచార్య పద్మావతి,డాక్టర్ పి.సుధాకర్,ఆచార్య రామచంద్రన్,డాక్టర్ బ్రహ్మాజీరావు,డాక్టర్ దివ్యతేజోమూర్తి, డాక్టర్ ఎల్వి భూషణం,తెలుగు విభాగం అతిధి అధ్యాపకులు డాక్టర్ పిల్లి వాసు,డాక్టర్ సిహెచ్ పవన్‌కుమార్,డాక్టర్ కె.బలరామ్,డాక్టర్ కె.లలిత కుమారి, పరిశోధకులు,తదితరులు పాల్గొన్నారు.


**కెనరా బ్యాంక్** | తెల్లదేవరపల్లి బ్రాంచ్ (13356) ఫోన్: 08673-259240, 9440905142

**సీల్డ్ టెండర్/బహిరంగ వేలం ద్వారా వాహనము వేలం**

| వాహనము వివరములు | రిజర్వు ధర |
|---|---|
| HONDA CB SHINE, 2020 MODEL, REG. NO: AP 39DW 5117, ENG. NO. JC6 5ED 030 6717 CHASSIS NO. ME4 JC6 5DA LD1 768 68 | రూ. 25,000/- <br> ధరావత్తు: రూ.2,500/- |
| ఋణగ్రహీత: నాగేశ్వరరావు విలసల అలియాస్ నవీన్, తండ్రి: వీరప్పయ్య, బకాయి: రూ. 71,085.95/- | |

• వాహనం తనిఖీ కొరకు బ్రాంచ్‌ను తేది 06.09.2024లోపుగా బ్యాంక్ పనిదినములలో సంప్రదించవలెను. • వేలము తేదీ, సమయము: 09.09.2024 ఉ॥ 10:30 గం॥లకు (టెండర్లు తేది 06.09.2024, సా॥ 5:00 గం॥ల వరకు స్వీకరించబడును). • వేలం వేయు ప్రదేశము: కెనరా బ్యాంక్, తెల్లదేవరపల్లి బ్రాంచ్, కృష్ణా జిల్లా • ధరావత్తు డ్రాఫ్ట్: "కెనరా బ్యాంక్, తెల్లదేవరపల్లి బ్రాంచ్" పేరున తీయవలెను. లేనిచో "కెనరా బ్యాంక్, తెల్లదేవరపల్లి బ్రాంచ్ వారి A/c No.209272434, IFSC Code:CNRB0013356" ద్వారా జమచేయవచ్చును. • "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే" పద్ధతిలో విక్రయించబడును. • బ్యాంక్ సంతృప్తి మేరకు కె.వై.సి. డాక్యుమెంట్ తప్పనిసరిగా సమర్పించవలెను. • వేలం రద్దు చేయుటకు / వాయిదా వేయుటకు బ్యాంక్ వారికి సర్వ హక్కులు కలవు.

తేది: 22-08-2024 సం/- అధీకృత అధికారి

MN 6 PAGE-GNT:MN 6 PAGE-GNT 02/01/01 7:51 AM Page 1



# కూటమి ప్రభుత్వంతోనే పంచాయతీలకు మహర్దశ : ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల, ఆగస్టు 23 ప్రభాతవార్త:** జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో పంచాయతీలు చితికి పోయాయని, కూటమి ప్రభుత్వంలో పంచాయతీలకు మహర్దశ పట్టనుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల్లో జరిగిన ఉపాధిహామీ గ్రామ సభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రామ స్వరాజ్యాని కి పెద్దపీట వేశారని, జీవం కోల్పోయిన పంచాయతీలకు ఊపిరిని ఊది బతికిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రెండు నెలల వ్యవధి లోనే పంచాయతీల అభివృద్ధికి 15వ ఆర్థిక సంఘం నుంచి రూ. 990 కోట్లు, జలజీవన్ మిషన్ పథకం కింద రాష్ట్ర వాటాగా రూ. 500 కోట్లు పంచాయతీలకు సంబంధించిన ఖాతాలకు జమ చేశారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి తన ఐదేళ్ల కాలంలో పంచాయతీ లకు చెందాల్సిన సుమారు రూ. 13 వేల కోట్లు తన సొంత ఖాతాలకు మళ్లించు కొని గ్రామాలకు ద్రోహం చేశారన్నారు. టీడీపీ హయాంలో పంచాయతీలలో 25 వేల కి.మీ.ల సీసీ రోడ్లు నిర్మించారని గుర్తు చేశారు. రానున్న ఐదేళ్లలో గ్రామీణ ప్రాంతాల్లో 17,500 కి.మీ. సీసీ రోడ్లను నిర్మిం



చేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. గ్రామాల్లో మురుగునీటి సమస్యను పరిష్కరించేందుకు పదివేల కి.మీ.ల డ్రైనేజీ నిర్మాణాలను చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు వివరించారు. టీడీపీ హయాంలో చెత్త నుంచి సంపద సృష్టించేందుకు కేంద్రాలను ఏర్పాటు చేస్తే జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఆ సంపద కేంద్రాలను అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా చేశారన్నారు. టీడీపీ హయాంలో 25 లక్షల విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తే జగన్ ప్రభుత్వం వాటిలో 60 శాతం వీధిదీపాలను ఏర్పాటు చేసిన మిగిలిన నిర్వహణ గాలికి వదిలేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అత్యవసర పరిస్థితుల్లో బ్లీచింగ్ చల్లే పరిస్థితి లేకుండా నిర్వీర్యం చేశారన్నారు.

**కలిసికట్టుగా ఉండి పట్టణాభివృద్ధికి కృషి చేద్దాం:** అందరం కలిసికట్టుగా ఉండి పట్టణాభివృద్ధి కృషి చేద్దామని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. పట్టణంలోని పురపాలక సంఘంలో శుక్రవారం నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజకీయ పార్టీలకు అతీతంగా పట్టణాభివృద్ధి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. అందరూ కలిసివస్తే పట్టణాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు రాజీనామాను ఆమోదించారు. అనంతరం ఇన్‌ఛార్జ్ చైర్మన్‌గా పోలూరి నరసింహారావును కౌన్సిలర్లు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నరసింహారావును ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి దుశ్శాలువలతో సన్మానించి అభినందించారు. నరసింహారావు మాట్లాడుతూ తనకు పదవి దక్కడానికి కారణమైన ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డికి, కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# కూటమి ప్రభుత్వంతో పల్లెసీమల్లో పండగ వాతావరణం: ఎమ్మెల్యే జీ.వీ

**నూజెండ్ల, ఆగస్టు23,ప్రభాతవార్త:** ఐదేళ్ల అంధకారంలో మగ్గిన రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే పండగ వాతావరణం నెలకొందని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మండలంలోని ఐనవోలు గ్రామంలో జరిగిన గ్రామసభ కార్యక్రమంలో ఎమ్మెల్యే జీ.వీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ ఐదేళ్ల వైకాపా పాలనలో గ్రామ పంచాయితీ వ్యవస్థ భ్రష్టు పట్టిందని, కూటమి పాలనలో



తిరిగి పల్లెలకు పూర్వ వైభవం వస్తుందన్నారు. గ్రామాల్లో సంక్షేమాన్ని గాలికొదిలేసిన జగన్ అనేక అక్రమాలు చేసిన వందల కోట్లు దోచిన చేశారని గ్రామాల్లో కనీసం ఒక్క రోడ్డు ఒక్క కాలువ కూడా వేయలేదన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కృషి చేస్తున్నారన్నారు. గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి: సిఐ

**మాచర్ల, ఆగస్టు 23 ప్రభాతవార్త:** ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని పట్టణ సీఐ ప్రభాకరరావు సూచించారు. పట్టణ పోలీస్‌స్టేషన్ వద్ద శుక్రవారం ఆటో డ్రైవర్లకు ఆయన కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్‌కు ఇబ్బంది లేని ప్రదేశాల్లో ఆటోలను నిలపాలన్నారు. ఆటో సర్వీసు చేసే సమయం లో అనుమానంగా ఉన్న వ్యక్తుల వివరాలను తమకు తెలియజేయాలన్నారు. నేరాలు అరికట్టేందుకు పోలీసులకు సహకరించాలన్నారు.పట్టణ ఎస్ఐ అరుణ పాల్గొన్నారు.



## జాబుకార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పని దినాలు కల్పించాలి

**నూజెండ్ల, ఆగస్టు23,ప్రభాతవార్త:** జాబు కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పని దినాలు కల్పించాలని మండల స్పెషల్ ఆఫీసర్ వరదా సుబ్బారావు అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో జాబుకార్డు లేనివారు ఆధార్‌కార్డు, పోస్టల్ అకౌంట్ తీసుకొని ఫీల్డ్ అసిస్టెంట్‌ని కలిసి జాబుకార్డుకు అప్లై చేసుకోవచ్చని తెలిపారు. వారం రోజుల్లో కార్డు ప్రదానం జరుగుతుందని చెప్పారు.



## పలు గ్రామాల్లో ఉపాధిహామీ గ్రామసభలు

**రెంటచింతల, ఆగస్టు 23 ప్రభాతవార్త:** మండలంలోని 11 గ్రామాల్లో శుక్రవారం ఉపాధిహామీ గ్రామసభలను నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీడీవో మహాలక్ష్మి, స్పెషలాఫీసర్ శర్మ మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం కింద సిమెంట్ రోడ్డు కాలువలు నిర్మించుకోవచ్చని తెలిపారు. గోకుల షెడ్లు, బీటీ రోడ్లు వేసుకునే అవకాశం ఉదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ ఏపీవో జయచంద్ర, మండలపు విజయలక్ష్మి, గొట్టం ప్రమీల, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# గ్రామ సభల ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం :ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు ఆగస్టు 23 (ప్రభాతవార్త : ప్రజా సమస్యలు పరిష్కారం ధ్యేయంగా అన్ని గ్రామ పంచాయితీలలో గ్రామసభలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని గ్రామ సభల్లో వచ్చిన సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పని చేయడం జరుగుతుందని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలియజేశారు. శుక్రవారం వేమూరు పంచాయితీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఎమ్మెల్యే ఆనందబాబు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గ్రామ పంచాయితీ వ్యవస్థను నిర్వీర్యం చేశారని, పంచాయితీ ఉపాధి హామీ నిధులను దోచుకున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ నిర్వాకం మూలంగా అన్ని వ్యవస్థలు దెబ్బతిన్నాయని, అటువంటి పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని సక్రమైన గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. గ్రామ సభల ద్వారా గ్రామాభివృద్ధికి కావలసిన అంశాల గురించి చర్చించుకుని గ్రామాలను బాగు చేసుకునే ఉద్దేశ్యంతో పంచాయితీరాజ్ శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ గ్రామ సభలు ఏర్పాటు



చేస్తున్నట్లు గుర్తు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సభకు వచ్చిన ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సజ్జా శ్రీలక్ష్మీ తిరుపతమ్మ, తహశీల్దార్ సుశీల, ఇన్‌చార్జి ఎంపీడీవో శేఖర్, జనసేన పార్టీ సమన్వయకర్త ఊసా రాజేష్, పశుసంవర్ధకశాఖ జేడిఏ జనార్ధనరావు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం: మాజీ ఎమ్మెల్యే మక్కెన

**వినుకొండ, ఆగస్టు23,ప్రభాతవార్త:** గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని గ్రామాల సర్వతోముఖాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెదేపా నాయకులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు అన్నారు. మండలంలోని హసన్నాయునిపాలెం గ్రామంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే మక్కెన



మల్లికార్జునరావు మాట్లాడుతూ ఐదేళ్ళ వైకాపా పాలనలో గ్రామ పంచాయితీ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయిందన్నారు. గ్రామాల్లో అనేక సమస్యలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయని చెప్పారు. తాగునీరు, రోడ్లు, సైడు డ్రైన్లు లేక ప్రజలు అవస్థలు చూశారన్నారు. ప్రభుత్వం కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో గ్రామాల అభివృద్ధికి, సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని గ్రామాల్లోని ప్రతి సమస ్యను పరిష్కరించి మోడ్రన్ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధ ం చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిడివో వీరభద్రాచారి, ఉపసర్పంచ్ కూచిపూడి మంగమ్మ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలి

**కొల్లూరు, ఆగస్టు 23 (ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలని కృష్ణ పశ్చిమ డెల్టా కమిటీ మాజీ ఛైర్మన్ కమిటీ మైనేని మురళీకృష్ణ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్డీఏ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గ్రామసభలో భాగంగా శుక్రవారం మండల కేంద్రమైన కొల్లూరు గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గ్రామ సభకు గ్రామ పంచాయితీ సర్పంచ్ రామావత్ విజయ



అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మైనేని మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ఉపాధి హామీ పనుల కల్పన ఆవశ్యకత గురించి గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు గ్రామ పంచాయితీ కార్యదర్శి మల్లిఖార్జున్‌రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.సత్యనారాయణరావు, ఎనర్జీ ఎస్ ఏపీవో శ్రీలక్ష్మీ, కొల్లూరు గ్రామ పంచాయితీ కార్యదర్శి బి.మల్లిఖార్జునరావు, ప్రభుత్వ వైద్యాధికారిణి కావ్య, వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జాబ్‌కార్డున్న ప్రతి ఒక్కరికి పని కల్పించాల్సిందే! : ఎమ్మెల్యే ధూళిపాళ్ళ

**పొన్నూరు, ఆగస్టు 23,ప్రభాతవార్త:** జాబ్ కార్డున్న ప్రతి ఒక్కరికి పని కలి ్పంచాల్సిందేనని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు.



గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, ఇతర అధికారులు

మండల కేంద్రమైన చేబ్రోలు రెండవ సచివాలయంలో జరిగిన ఉపాధిహామీ పథకం గ్రామ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కొంత మంది కూలీలు జాబ్‌కార్డు ఉన్నప్పటికీ పని కల్పించడం లేదని, పనులు కల్పించడంలో కూడా వంద రోజులు కల్పించ కుండా కొన్ని రోజులే కల్పిస్తున్నారని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ దృష్టికి తీసుకెళ్ళారు. ఈ విషయంపై ఉపాధిహామీ పథకం సిబ్బందిని ప్రశ్నించగా వారు ఒకరిపై ఒకరు నిందారోపణలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్రకుమార్ ఉపాధిహామీ పథకం సిబ్బంది ఒకరిపై ఒకరు నిందించుకోవడం కాదని, కూలీలకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రతి రాయితీని వర్తింప చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు సంవత్సరంలో ఎన్ని పనిదినాలు కల్పించాల్సి ఉందో అన్ని పని దినాలు కల్పించాల్సిందే నన్నారు. గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు ఉపాధిహామీ పథకం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని తూ.చ తప్పకుండా నెరవేరుస్తామన్నారు. అవసరమైన ప్రతి ఒక్కరికి జాబ్ కార్డులు కూడా ఇవ్వాల్సిందేనన్నారు. ఉపాధిహామీ పథకంలో అవకతవకలకు పాల్పడితే క్షమించబోమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధికి సంబంధించిన కొన్ని పనులను నమోదు చేసుకున్నారు. మండల ప్రత్యేకాధికారి అనంత లక్ష్మీకుమారి, తహశీల్దార్ శ్రీనివాసశర్మ, ఎంపిడిఓ బాబూరావు, ఎపిడి బాలమ్మ, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మైలా వెంకటరామ రాజు, జనసేన పార్టీ మండలాధ్యక్ష డు చందు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వెంకయ్యస్వామి ఆరాధనా మహోత్సవం

పొన్నూరు, ఆగస్టు 23,ప్రభాతవార్త: మండల పరిధిలోని కట్టెంపూడి అడ్డరోడ్డు సమీపంలో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయి, భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి మందిరంలో ఈ నెల 24వ తేదీన భగవాన్ వెంకయ్యస్వామి ఆరాధనా మహోత్సవాలు జరుగుతాయని నిర్వాహకులు కొల్లిపర సాంబశివరావు, పి.త్రినాథగుప్త తెలిపారు. ఉదయం 9గంటలకు పంచామృత అభిషేకాలు, 10గంటలకు సహస్రనామార్చన, 11గంటలకు హారతి, నైవేద్యం, తీర్థప్రసాద వినియోగం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 12గంటలకు అన్న ప్రసాద వితరణ జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు వేలాదిగా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# గ్రామాభివృద్ధికి ఉపాధిహామీ పథకం దోహదం : ఎంపిడిఓ

**పొన్నూరు, ఆగస్టు 23,ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధిలో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకం ప్రధాన భూమిక పోషిస్తుందని ఎంపిడిఓ అడిగోలపు శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని ఆరెమండ గ్రామంలో జరిగిన ఉపాధిహామీ గ్రామ సభలో ఆయన మాట్లాడారు. గ్రామాలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను నమోదు చేసేందుకు ఈ గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రైతులు, ప్రజలు అభివృద్ధికి సంబంధించిన పనులను తెలియజేస్తే వాటిని నమోదు చేసుకొని ఎస్టిమేషన్ వేసి



ఉపాధిహామీ గ్రామ సభలో మాట్లాడుతన్న ఎంపిడిఓ అడిగోపుల శ్రీనివాసరావు

ప్రభుత్వానికి పంపించడం జరుగుతుంద న్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి పెట్టిన ఈ పథకం ఎంతో ప్రయోజనక రంగా ఉంటుందన్నారు. గ్రామ సీమలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రాభివృద్ధి, దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ పథకం ద్వారా కూలీలకు వంద రోజులు పని కల్పించడం జరుగుతుందన్నారు. వలస కూలీలను నివారించేందుకు ఈ పథకం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. జాబ్ కార్డున్న ప్రతి ఒక్కరికి పని కల్పించడం జరుగుతుందన్నారు. అర్హులైనవారికి నూతనంగా జాబ్ కార్డులు కూడా మంజూరు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మాజీ సర్పంచి గరిగంటి సాయిబాబు, జనసేన గ్రామాధ్యక్షుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ప్రకాశం పంతులు సేవలు చిరస్మరణీయం : తహశీల్దార్

**పొన్నూరు, ఆగస్టు 23,ప్రభాతవార్త:** ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు సేవలు



ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న తహశీల్దార్ ఇసుకపల్లి ప్రశాంతి, ఇతర సిబ్బంది

చిరస్మరణీయమ ని తహశీల్దార్ ఇసుకపల్లి ప్రశాంతి అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశాంతి మాట్లాడుతూ స్వాతంత్రోద్య మంలో తనదైన శైలిలో సేవలందించిన ప్రకాశం పంతులు స్వాతంత్ర్యం సిద్ధించాక ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా సేవలందించార న్నారు. ఆంగ్లేయులను ఎదిరించిన నాయకుడు ప్రకాశం పంతులు అని చెప్పారు. ఆంధ్ర కేసరి అంటే ఆంధ్రులలో సింహం వంటివాడని అర్ధమన్నారు. ప్రకాశం పంతులు సూచించిన మార్గం ప్రతి ఒక్కరికీ అనుసరణీయం, ఆచరణీయమన్నారు. తొలుత ప్రకాశం పంతులు చిత్రపటాని కి పూలమాల లు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, సీనియర్ అసిస్టెంట్ వెంకయ్య, జూనియర్ అసిస్టెంట్లు సీసీల్, రాజన్, పోతురాజు, కంప్యూటర్ ఆపరేటర్ బుజ్జి, పాములరెడ్డి, మౌలాలి తదితరులున్నారు.

# ఘనంగా ఆంధ్రకేసరి జయంతి వేడుకలు

పెదకూరపాడు, ఆగస్టు 23 ప్రభాతవార్త : ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, గొప్ప దేశభక్తుడు, పేరుమోసిన న్యాయవాది ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను స్థానిక జెడ్పీ హైస్కూల్ నందు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి హెచ్ఎం కె.వి.రమణ, పాఠశాల ఉపాధ్యాయు లు, సిబ్బంది పూల మాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం హెచ్ఎం రమణ మాట్లాడు తూ సైమన్ కమీషన్‌ను గోబ్యాక్ అని



గర్జించి వెన్నులో వణకు పుట్టించాడు. ఎలా సంపాదించాడో అలానే తన యావదాస్తిని దేశం కోసం అర్పించి మాతృదేశంపై తన మమకారాన్ని చాటిన గొప్ప యోధుడు ప్రకాశం అని తెలిపారు. ప్రకాశం బ్యారేజ్, ప్రకాశం చౌక్, ప్రకాశం జిల్లా ఇలా ప్రకాశం పంతులు పేరు సదా చిరస్మరణీయంగా వుండటం అతిశయోశక్తి కాదు. ఆయన ధైర్యం, దేశభక్తి, త్యాగనిరతి, దూరదృష్టి నేటి విద్యార్థులకు, యువతకు ఎంతో ఆదర్శమని కొనియాడారు.

## రహదారిని విస్తరించండి: తెదేపా నేతల వినతి

**రెంటచింతల, ఆగస్టు 23 ప్రభాతవార్త:** మాచర్ల – గుంటూరు ప్రధాన రహదారిని విస్తరించాలని, ట్రాఫిక్‌తోపాటు పాదచారులు, ద్విచక్ర వాహనదారుల ఇక్కట్లను ఎదుర్కొంటున్నారని టీడీపీ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు గొంటు



సుమంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రతినిధుల బృందం తహసీల్దార్‌కు వినతిని అందజేశారు. ఇటీవల కాలంలో రహదారి వెంట ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు అడ్డదిడ్డంగా ఉన్నాయని, తహసీల్దార్ కార్యాలయం నుంచి రైల్వే స్టేషన్ వరకు ఆక్రమణలు తొలగించాలని కోరారు. రహదారి అధ్వాన్నంగా ఉండడంతో పాదచారులు అత్యంత దయనీయంగా రాకపోకలు సాగిస్తున్నారన్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తహసీల్దార్ కరుణకుమార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ ప్రతినిధి రత్నం, టీడీపీ పట్టణ అధ్యక్షుడు మూలి రాజారెడ్డి, బి రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ రాజ్‌కుమార్, సిద్ధయ్య, శ్రీను పాల్గొన్నారు.

## అనారోగ్యంతో విఆర్వో మృతి

నాదెండ్ల, ఆగష్టు23, ప్రభాతవార్త: మండలంలోని తూబాడు విఆర్ఒగా పనిచేస్తున్న విప్పర్ల కోటేశ్వరరావు అకాల మరణం చెందారు. కొంతకాలంగా లివర్ సంబందిత అనారోగ్యంతో బాధపడుతున్న కోటేశ్వరరావు సమస్య తీవ్రం కావడంతో శుక్రవారం ఉదయం మణిపాల్ ఆసుపత్రిలో చేరారు. సాయంత్రం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. కాగా ఆయన మృతిపట్ల నాదెండ్ల రెవెన్యూ అధికారులు, సిబ్బంది తమ సంతాపాన్ని తెలియచేశారు.



# మెరుగైన సేవలు అందించండి : ఎమ్మెల్యే ధూళిపాళ్ళ

పొన్నూరు, ఆగస్టు 23,ప్రభాతవార్త: ప్రేక్షకులకు మెరుగైన, నాణ్యమైన సేవలను, ప్రసారాలను అందించాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సిటికేబుల్ యాజమాన్యానికి సూచించారు. పట్టణంలో జీబిసిరోడ్డు సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయం సమీపంలో సిటికేబుల్ ప్రసారాల కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ప్రేక్షకుల వద్ద చార్జీలు వసూలు చేయడమే కాకుండా వారికి నాణ్యమైన హెచ్‌డి క్వాలిటీతో



ప్రసారాలను అందించాలన్నారు. కేబుల్ ఆపరేటర్లు ప్రసారంలో వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు అధిగమిస్తూ ప్రజల మన్ననలను అందుకునేవిధంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిటికేబుల్ యాజమాన్యం, పలువురు ఆపరేటర్లు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే 17,500 కిలోమీటర్ల సిసి రోడ్లు, 10వేల కిలోమీటర్ల డ్రైనేజీల నిర్మాణం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**నాదెండ్ల,,ఆగష్టు23,ప్రభాతవార్త:** గ్రామాల రూపురేఖలు మార్చేలా రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే 17,500 కిలోమీటర్ల సిసి రోడ్లు, 10వేల కిలోమీటర్ల డ్రైనేజీల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని మాజీమంత్రి, సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన నాదెండ్లలో జరిగిన గ్రామసభలో ప్రత్తిపాటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు ఆ దిశగా స్పష్టమైన కార్యాచరణ కూడా రూపొందిచారని అన్నారు. దేశ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయితీలలో ఒకేసారి గ్రామసభలు నిర్వహించడం అందుకు నాంది ప్రస్తావనగా ప్రత్తిపాటి పేర్కొన్నారు. మాజీ సిఎం జగన్‌రెడ్డి పంచాయితీ వ్యవస్థలను నిర్వీర్యం చేశారని, రూ13వేలకోట్లు నిధులను పక్కదారి పట్టించి గ్రామాలలో కనీసం బ్లీచింగ్ కు కూడా డబ్బులు లేకుండా చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సిమెంట్ రహదారులు, సైడ్ కాలువల నిర్మాణం, పారిశుధ్యం, రాత్రిపూట విధిగా వీధి దీపాలు వెలగటానికి కావలసిన నిధులను విడుదల చేసి గ్రామసీమలు బాపూజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కలలు నిజం చేసేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.చంద్రబాబు 2014-19లో అధికారంలో ఉన్నప్పుడు లోకేష్ నాయకత్వంలో 25వేల కిలోమీటర్ల సిసి రోడ్లు వేయడం జరిగిందన్నారు. అలానే ఇప్పుడు 2014-19 ఉన్న అన్ని పథకాలను తీసుకురావడం జరుగుతుందని అన్నారు. గ్రామ సభల



మహిళలకు చెక్కులను పంపిణీ చేస్తున్న మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి

ద్వారా అధికారులలో జవాబుదారితనం, అవినీతి నిర్మూలన కూడా అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. ప్రజలకు స్వేచ్ఛగా మాట్లాడే అవకాశం వచ్చిందని అధికారులు కూడా భాద్యతగా పనిచేస్తారని అన్నారు. గాడి తప్పిన రాష్ట్రాన్ని తిరిగి ప్రగతిపథంలో నడిపించేందుకు చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. ఉపాది హామీ పథకం పనిదినాలు పెంచితే రైతులు, పేదలు బాగుపడతారని అన్నారు. పంచాయితీలలో వైసిపి పార్టీ వారే 70శాతంఅప్రజా స్వామ్యక పద్దతులలో గెలిచారని, తరువాత వాళ్లతో పాటు వైకాపా ఎంపిటీసీలు, ఎంపిపిలు దిక్కులేకుండా పోయారన్నారు. అప్పులు పాలై ఆత్మహత్యలు చేసుకునే విధంగా జగన్‌రెడ్డి చేశారని ప్రత్తిపాటి మండిపడ్డారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే పవన్‌కళ్యాణ్ కృషితో పంచాయితీలకు రూ 990 కోట్లు, మున్సిపాలిటీలకు రూ454 కోట్లు విడుదల చేశారని అన్నారు. గ్రామ సీమలు బాగుండాలని నిధులు విడుదల చేశారన్నారు. ఉపాధి హామీ పథకం పనిదినాల మీదనే గ్రామాలు అభివృద్ది చెందుతాయని, నాదెండ్లకే రూ 55 లక్షలు వచ్చాయన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి రూ 100 కోట్లు ప్రతిపాదనలు పంపామని తెలిపారు. అవన్నీ వస్తే ఏ గ్రామంలో కూడా తమకు రహదారిలేదు, డ్రేనేజి లేదు, డొంకలేదు, బ్లీచింగ్ ఫౌడర్ లేదు, విద్యుత్ బిల్లులకు డబ్బులు లేవు అని ఇటువంటి సమస్యలు రావని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. జగన్‌రెడ్డి మొత్తం నిధులను దారి మళ్లించారన్నారు. నియోజకవర్గంలో ప్రతి ఎకరానికి నీరు అందించాలనే ఉద్దేశంతో ఎత్తిపోతల పథకాల మరమ్మత్తులకు అంచనాలు రూపొందించామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబును అడిగి వీలైనంత వరకు నిధులు తీసుకువస్తామని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల తహసిల్దార్ ఎవి రమణ, యంపిడిఒ జాకిర్‌హుస్సేన్, యంపిపి తలతోటి రాణి, రెవెన్యూ సిబ్బంది, జనసేన పార్టీ సమన్వకర్త తోట రాజారమేష్, నాదెండ్ల మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్యేక తనిఖీలు చేసిన అధికారులు

**యడ్లపాడు, అగష్టు 23, ప్రభాతవార్త :** మండల కేంద్రం యడ్లపాడు గ్రామంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. హోటల్స్, బేకరీలు, మోకినిక్ షెడ్లు, పలు వ్యాపార సంస్థల్లో శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. కార్యక్రమంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సంస్థ లేబర్ అఫీసర్ కోటేశ్వరరావు, ఏటిహెచ్‌యు శివ కోటేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ మనోహర్, న్యూ ఎడ్యుకేషనల్ అండ్ ఎకనామిక్ డెవలప్మెంట్ సోసైటీ తరపున యూసిస్ టు జస్టిస్ ఫర్ చిల్డన్ కో-అర్డినేటర్ డి శ్యాంపాల్ పాల్గొన్నారు.




షాపులు తనిఖీలు నిర్వహించిన బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అధికారులు

# పేకాట రాయుళ్ళు అరెస్టు

**యడ్లపాడు, అగష్టు 23, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కారుచోల గ్రామంలో పేకాట అడుతున్న స్థావరం పై దాడులు నిర్వహించి అయిదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవటం జరిగిందని ఎస్సై వి బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ ముందస్తు సమాచారంతో సిబ్బందితో కలసి దాడులు చేయటం జరిగిందని ఇందులో అయిదుగురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద నున్న 3610రూపాయలు స్వాదీనం పర్చుకొని వారిపై కేసు నమోదు చేయటం జరిగిందన్నారు.

## సౌకర్యాలు పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,ఆగష్టు23,(ప్రభాతవార్త): ఐదేళ్ల వైకాపా పాలనలో బిక్కుబిక్కుమన్న ఆలయాలు కూడా కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఊపిరి పీల్చుకుంటున్నాయి అని మాజీమంత్రి, సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆలయాల్లో ఆధ్యాత్మిక వాతావరణానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడటం, భక్తుల మనోభావాలు గౌరవించడం, సౌకర్యాలు పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో



వేంచేసియున్న శ్రీ షిర్డి సాయినాధుని మందిరంలో సహస్ర కలశాభిషేకం నయనానందకరంగా జరిగింది. ఆలయ 6వ వార్సికోత్సవ వేడుకలలో బాగంగా కలశాలతో స్వామివారి అభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు సుగంధ ద్రవ్యాలతో, వేదమంత్ర పఠనాలతో అభిషేక మహపర్వాన్ని వేద పండితులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి,నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు, వేదాశ్వీరచనాలు, తీర్థప్రసాదాలు ప్రత్తిపాటికి అందచేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ నిరంతరం ప్రజల మేలుకోసమే ఆలోచిస్తున్న ప్రభుత్వ ప్రయత్నాలకు ఆ దేవుడి ఆశీర్వాదాలు కూడా తోడవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## గ్రామాలలో అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా గ్రామ సభలు : ఎమ్మెల్యే అరవింద్‌బాబు

నరసరావుపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త : గ్రామాలలో అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా గ్రామ సభలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో గ్రామ సభలలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయన వెంట పార్టీ నాయకులు కపలవాయి విజయ్‌కుమార్, జనసేన ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ, ఆర్డీవో సరోజిని, గ్రామ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడారు. సిఎం నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు గ్రామ సభలు జరుగుతున్నాయన్నారు. గ్రామానికి ఏం కావాలో గ్రామస్తులే నిర్ణయించి ప్రభుత్వానికి నివేదిక అందించే అవకాశం ఈ సభల ద్వారా లభిస్తుందన్నారు. గ్రామాలలో ప్రతి వీధికి రోడ్డు, వీధిలైట్లు, ప్రతి ఇంటికి త్రాగునీటి కనెక్షన్, విద్యుత్ కనెక్షన్, మరుగుదొడ్లు, వంట గ్యాస్ తదితర సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా



గ్రామ సభలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

ఉందన్నారు. దీంతో పాటు విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. ఉపాధిహామీ పథకం ద్వారా పాఠశాలలు, ఆసుపత్రి భవనాల నిర్మాణాలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాలలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ద్వారా పంచాయితీలకు ఆదాయం సమకూర్చుకోవాలన్నారు. చెరువులను బాగు చేసుకొని మంచినీరు, వ్యవసాయ అవసరాలకు నీటిని నిల్వ చేసుకోవాలన్నారు. గ్రామానికి ఏం కావాలో మనమే ఎజెండా తయారు చేసుకోవచ్చని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు.

**రొంపిచర్ల మండలంలో:** రొంపిచర్ల మండలంలో జరిగిన గ్రామ సభలలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పాల్గొని మాట్లాడారు. గత ఐదేళ్ళ పాలనలో గ్రామాలలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. డ్రైన్లలో సిల్ట్ తొలగించలేదన్నారు. త్రాగునీరు అందక ప్రజలు అవస్థలు పడ్డారని తెలిపారు. గ్రామాలలో ఏం కావాలి, సమస్యల పరిష్కారం ఏ విధంగా జరుగుతుందో తెలియజేసేది గ్రామ సభలు అని ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు, మొండితోక రామారావు, పులుకూరి జగ్గయ్య, నాగిరెడ్డి, సురేష్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూటమితోనే గ్రామాల అభివృద్ధి : ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

**సత్తెనపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త :** కూటమితోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ముఖ్యమ ంత్రి నారా చంద్రబాబునాయుడు గ్రామీణ స్వరాజ్యానికి పెద్దపీట వేశారన్నారు. జీవం కోల్పోయిన పంచాయితీ వ్యవస్థకు చంద్రబాబు ఊపిరి ఊది బ్రతికిస్తున్నారన్నారు. జగన్‌రెడ్డి ఐదేళ్ళ పాలనలో చీకట్లో మగ్గిన గ్రామాలు నేడు వెలుగులతో నిండబోతున్నాయన్నారు. జగన్ పాలనలో కనీసం పంచాయితీల్లో బ్లీచింగ్ చల్లే పరిస్థితులు లేవన్నారు. ఐదేళ్ళలో జగన్‌రెడ్డి పంచాయితీలకు చెందాల్సిన రూ.13 వేల కోట్లను తన సొంత ఖాతాకు మళ్ళించుకొని గ్రామాలకు ద్రోహం చేశారని, 2014-2019 మధ్యకాలంలో చంద్రబాబు గ్రామీణ ప్రాంతాల్లో 25 వేల కిలో మీటర్ల సి.సి.రోడ్లను నిర్మించారని, జగన్ పాలనలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు నరకప్రాయమైన గుంతల రాజ్యాన్ని పరిచయం చేశారన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రెండు నెలల్లోనే గ్రామీణాభివృద్ధి కోసం 15వ ఆర్థిక సంఘం నుండి వచ్చిన రూ.990 కోట్లు, జల్ జీవన్ మిషన్ పథకం కింద రాష్ట్ర వాటాగా రూ.500 కోట్లు మొత్తం రూ.1490 కోట్లను గ్రామ పంచాయితీల ఖాతాలకు జమ చేశారని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఉన్న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన వెంట వైద్యశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఆర్డీవో, వైద్యులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. సీజనల్ వ్యాధులపై ఆయన ఆరా తీయడం జరిగిందన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల సిబ్బంది అందించే వైద్యసేవలను అడిగి తెలుసుకున్నామన్నారు. సాధారణ జ్వరాలు, జలుబు, ఒళ్ళు నొప్పులు వంటి సాధారణ ఆరోగ్య సమస్యలతో బాధపడేవారికి మెరుగైన వైద్య సేవలను అందించి వారు త్వరగా కోలుకునే విధంగా చికిత్స ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు సూచించారు. అదే విధంగా రోగ నిర్ధారణకు సంబంధించి చేసే వైద్య పరీక్షల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఖచ్చితమైనటువంటి రోగ నిర్ధారణ చేయాలన్నారు. గత మూడు నెలలుగా డెంగ్యూ, మలేరియా వ్యాధులపై ప్రభుత్వం అప్రమత్తంగా ఉందన్నారు. ఎటువంటి నిర్లక్ష్యానికి స్థానం లేకుండా వైద్యులు, సిబ్బంది ముందుకు వెళ్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.



ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

## రైతులు సుస్థిర ప్రకృతి వ్యవసాయం చేయడం అలవర్చుకోవాలి

**పెదకూరపాడు, ఆగస్టు 23 ప్రభాతవార్త :** వ్యవసాయానికి పశువులు అనుబంధంగా ఉన్నప్పుడే పాడి పంటలు సమృద్ధిని సాధిస్తాయని, రైతులు స్థానిక వనరులతో సుస్థిర ప్రకృతి వ్యవసాయం చేయడం అలవర్చుకోవాలని రిటైర్డ్ డిడిఏ బి.శ్యాంసుందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం 75 తాళ్ళూరు రైతు సేవా కేంద్రంలో సుగంధ పంటలపై అవగాహన సదస్సు నిర్వహించారు. పెదకూరపాడు వ్యవసాయ అధికారి కె.శాంతి మాట్లాడుతూ పంట మార్పిడి, విత్తన శుద్ధి, వానపాముల ఎరువు, ఘన జీవామృతం, ద్రవ జీవామృతం ఉపయోగాలను వివరించారు. రిటైర్డ్ ఏఓ సాయిబాబు మాట్లాడుతూ నేడు రైతులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో పంటలు పండించాలని, దిగుబడులు సాదించినా పంట నాణ్యత లోపాలు ఉంటున్నాయని, అందుకు భూసార లోపాలు గుర్తించి భూసాంద్రతను పెంచుకోవాలని సూచించారు. ఆర్ఎఫ్ఏ ఎన్‌జివో నీలకంఠ మాట్లాడుతూ సుగంధద్రవ్య పంటలను జీవవైవిధ్యం పద్ధతుల్లో పండించాలని, ఆయా ఉత్పత్తులకు సర్టిఫికెట్ అందించడం, తద్వారా పంట ఉత్పత్తులకు అధిక ధర లభిస్తుందని తెలిపారు. రసాయన ఎరువులు, పురుగు మందులు, ట్రైకో డెర్మా విరిడి, పక్షి స్థావరాలు, లింగాకర్షక బుట్టలు, మిత్ర పురుగులు, కంచేపంట, బంతి మొక్కలు, ఆముదం చెట్లు ఉపయోగాలను గుర్తించి నీలగిరి ఫౌండేషన్ కోఆర్డినేటర్ రత్తయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూతం నరసయ్య, ఆర్గానిక్ రైతు గుత్తికొండ కోటిరెడ్డి, అభ్యుదయ రైతు భవనం జయరామిరెడ్డి, పరిసర గ్రామాల రైతులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న రిటైర్డ్ డిడిఏ శ్యాంసుందర్‌రెడ్డి

## తెలుగు పౌరుషానికి ప్రతీక ప్రకాశం పంతులు

**తెనాలి, ఆగస్టు 23 (ప్రభాతవార్త :** స్వాతంత్రోద్యమంలో టంగుటూరి ప్రకాశం పంతులు బ్రిటీష్ వారి తుపాకులకు గుండెను ఎదురొడ్డి ఉద్యమించారని, తెలుగు పౌరుషానికి ప్రతీకగా రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ఆయన అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ రావి చిన వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక ఐటిఐ కళాశాలలో శుక్రవారం టంగుటూరి ప్రకాశం పంతులు 152వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రకాశం పంతులు రాష్ట్రానికి అందించిన సేవలను స్మరించుకుంటూ ఆయన చిత్రపటం చెంత పుష్పలుంచి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రావి చిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ధైర్య సాహసాలకు నియమ నిబద్ధతకు నిలువుటద్దంలా టంగుటూరి ప్రకాశం పంతులు రాష్ట్ర ముఖ్యమంత్రిగా విలువైన సేవలు అందించారని, నేటితరం నాయకులకు ప్రకాశం పంతులు ఆదర్శ ప్రాయులన్నారు. కార్యక్రమంలో ఎం.రామారావు, కె.శా య్మ్‌సుందర్, షేక్ అబ్బాస్‌బాషా, ఐటిఐ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉపాధి అవకాశాలు మెండు : మాజీ సర్పంచ్ నిమ్మగడ్డ

**సత్తెనపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త :** రాబోయే వంద రోజుల్లో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని మాజీ సర్పంచ్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు అన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం వినియోగంపై శుక్రవారం మండలంలోని ఫణిదం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా అధికారుల పనితీరు ఉండాలన్నారు. గత పాలకులు గ్రామ సభలు నిర్వహించకపోగా పంచాయితీల నిధులను దుర్వినియోగం చేశారన్నారు. గ్రామ సభలు నిర్వహించడం ద్వారా అధికారులు, నాయకులు, ప్రజలకు అనుసంధానంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రజల నుండి పలు అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి బి.దయాసాగర్, పంచాయితీ సెక్రటరీ దాచేపల్లి వీరాంజనేయులు, సర్పంచ్ వేమవరపు బుల్లిబాబు, ఉప సర్పంచ్ పంచుమర్తి లక్ష్మయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయం

### - బీరవల్లిపాయ సర్పంచ్ పసుపులేటి వెంకటస్వామి

**రాజుపాలెం, ఆగస్టు 23 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ బాధ్యత వహిస్తున్న పంచాయితీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా మండలంలోని గణపవరం గ్రామంలోని సచివాలయంలో గ్రామ సభను నిర్వహించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా గణపవరం-2, బీరవల్లిపాయ గ్రామ సర్పంచ్ పసుపులేటి వెంకటస్వామి ఆధ్వర్యంలో సభ జరిగింది. ఈ సందర్భంగా గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించి స్వర్ణ గ్రామాల అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అలాగే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ సంబంధిత అధికారులకు సమస్యలను పరిష్కరించాలని తెలియజేశారు. సర్పంచ్ వెంకటస్వామి మాట్లాడుతూ చెక్‌పవర్ ఉన్న ఏకైక నాయకుడు సర్పంచ్ అని తెలిపారు. గత వైకాపా ప్రభుత్వం సర్పంచ్‌లను కేవలం ఉత్సవ విగ్రహాలుగా చూసిందన్నారు. కానీ సంపద సృష్టించి అభివృద్ధి చేయటం కూటమి ప్రభుత్వంకే సాధ్యమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 13,326 పంచాయితీల్లో ఒకే రోజు గ్రామ సభలు దేశంలోనే మొదటిసారి భారీ స్థాయిలో ఒకే రోజు గ్రామ సభల నిర్వహణ ఉపాధిహామీ పథకం ద్వారా రూ.4500 కోట్ల నిధులతో, 87 రకాల పనులకు ఆమోదం, 9 కోట్ల పని దినాలు, 54 లక్షల కుటుంబాలకు ఉపాధికల్పన, స్వయంసమృద్ధితో పంచాయితీలు కళకళలాడాలి, గ్రామాలకు ఆదాయం, అభివృద్ధి పెంచేలా ప్రణాళిక పంచాయితీల పునరుజ్జీవానికి నలుదిశలా విప్లవం గ్రామ ప్రత్యేకతలకు బ్రాండ్ రావాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ సూరారెడ్డి, సచివాలయ సిబ్బంది, పసుపులేటి శ్రీను, వెంకటేశ్వర్లు, చక్రపాణి, ఓబయ్య, చిన్నపుల్లయ్య, సుబ్బారావు, వెంకట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ స్థాయి నుండి సుపరిపాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం -మాజీ మంత్రి ఆలపాటి

తెనాలి, ఆగస్టు 23 (ప్రభాతవార్త : ప్రజలకు సుపరిపాలన, స్వపరిపాలన అందించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలకు శ్రీకారం చుట్టడం సంతోషకరమని తెనాలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామ సభలలో భాగంగా శుక్రవారం తెనాలి మండలం కొలకలూరు గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సభలో పాల్గొని ప్రజలు అందించిన అర్జీలను స్వీకరించి గ్రామంలోని సమస్యలను గురించి చర్చించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయిపోయాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని గ్రామాల్లో పంచాయితీ వ్యవస్థలను బలోపేతం చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిధులు, విధులను బదలాయిస్తే వైసిపి ప్రభుత్వం వాటిని దోచుకున్నారని విమర్శించారు. రాజ్యాంగ వ్యతిరేక విధానాలను అవలంభించి పంచాయితీ వ్యవస్థనే కాక అన్ని వ్యవస్థలను గత ప్రభుత్వం నాశనం చేయాలని దుయ్యబట్టారు. ప్రజలకు మెరుగైన పాలన అందించే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. గ్రామాలలో గ్రామ సభల ద్వారా పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు చర్యలు చేపట్టనట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం అధికారులు ముందుకు వెళ్తూ గ్రామాల అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి తోడ్పడాలని పేర్కొన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రణాళిక బద్ధంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోనున్నట్లు రాజేంద్రప్రసాద్ వివరించారు. సభలో గ్రామ సర్పంచ్ చొప్పర ప్రీతి, పలువురు అధికారులు ప్రసంగించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, స్థానిక నేతలు, ప్రజలు పాల్గొన్నారు.



## ప్రత్యేక అలంకరణలో వాసవి అమ్మవారు

**సత్తెనపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ వాసవి కన్యాకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో వాసవి అమ్మవారు శ్రావణమాసం, మూడవ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలను నిర్వహించారు.



## 75 తాళ్ళూరు హైస్కూల్లో ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం

**పెదకూరపాడు, ఆగస్టు 23 ప్రభాతవార్త :** మండలంలోని 75 తాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం చంద్రయాన్-3 చంద్రునిపై విజయవంతంగా దక్షిణ ధ్రువం వైపు ల్యాండింగ్ అయిన సందర్భంను గుర్తు చేసుకుంటూ జాతీయ అంతరిక్ష దినోత్సవంను ఘనంగా జరిపారు. విద్యార్థులు తయారు చేసిన ఉపగ్రహ నమూనాలు, వారు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ పలువురిని ఆకర్షించింది. అంతరిక్ష పరిశోధనలపై, అంతరిక్ష సాంకేతికత ప్రయోజనాలపై విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించే విధంగా కార్యక్రమాలను రూపకల్పన చేశారు. ఇస్రో చంద్రయాన్-3 ల్యాండర్‌ను, రోవర్‌ను చంద్రునిపై విజయవంతంగా ల్యాండ్ చేయడం ద్వారా సాంకేతిక పరిజ్ఞానంలో ఒక మైలురాయిను చేరుకుందని ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. చంద్రయాన్-3 మిషన్ -2023 ఆగస్టు 23న చంద్రుని ఉపరితలంపై విక్రమ్ ల్యాండర్‌ను సురక్షితంగా ల్యాండింగ్ చేసి, చంద్రునిపై దిగిన నాల్గవ దేశంగా మరియు చంద్రుని దక్షిణ ధ్రువ ప్రాంతానికి సమీపంలో ల్యాండ్ అయిన మొదటి దేశంగా భారత్ అవతరించిందని భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు కె.వి.సుబ్బారావు అన్నారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా విద్యార్థుల సృజనాత్మక శక్తిని ప్రముఖ విద్యావేత్త బి.శివరామయ్య అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం. ఎ.శ్రీనివాసరెడ్డి, ఎస్.ఎం.సి.ఛైర్మన్ జి.పున్నారావు, భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు కె.వి.సుబ్బారావు, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమరావతి, మునుగోడు లో గ్రామ సభలు

**అమరావతి, ఆగస్టు 23 ప్రభాతవార్త :** మండలంలోని అమరావతి, మునుగోడు లో శుక్రవారం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనుల గుర్తింపు గ్రామ సభలలో అమరావతి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మేకల హనుమంతరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి మండలంలోని ప్రతి గ్రామంలో సాధ్యమైనంత ఎక్కువ పనులు గుర్తించాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏపి రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని కొనియాడారు. గ్రామాలలో సిమెంట్ రోడ్లు, సిమెంట్ సైడ్ కాలువలు, పంట పొలాలలో నీటి కుంటలు, కందకాలు నిర్మాణం కోసం, పలు పండ్ల తోటలకు, పశువుల మేతకు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులు ఎంతగానో ఉపయోగపడతాయని సూచించారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో రానున్న ఐదు సంవత్సరాలలో అమరావతి మండలం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అమరావతి మండల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించారని, వారి హయాంలో అమరావతి మండలం అభివృద్ధి చెందుతుందని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు షేక్.జానీ, అమరావతి ఎంపిడిఓ పావులూరి ఉమాదేవి, మండల ఉపాధ్యక్షులు మంగిశెట్టి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ పాలపర్తి రాజేశ్వరి, బిజెపి నాయకులు మద్ది ధాత్రి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి డాక్టర్ బాషా కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి పరామర్శ

**నరసరావుపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త :** పట్టణంలోని ఇస్లాంపేటలో నివాసం ఉంటున్న ఆర్ఎంపి డాక్టర్ బాషా కుటుంబసభ్యులను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. బాషా మాతృమూర్తి మరణించడంతో ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా ఆమె మృతి పట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అదే విధంగా ఇస్లాంపేటకు సంబంధించిన నాయకులతో డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కొద్దిసేపు మాట్లాడారు. ఆర్ఎంపి డాక్టర్ బాషా కు వారి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో ఆయన వెంట వైకాపా నాయకులు కరిముల్లా, జిలానీ, గౌస్‌పీరా ఉన్నారు.



## వాగ్దేవి కళాశాలలో ముగిసిన ఔత్సాహక పారిశ్రామికవేత్తల శిక్షణ

నరసరావుపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త : వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు నిర్వహిస్తున్న అవగాహన సదస్సు శుక్రవారం ముగిసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు అంతర్జాతీయ కార్మిక సంస్థ సౌజన్యంతో ఏపి రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జనరేట్ యువర్ బిజినెస్ అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా నూతనంగా వ్యాపారం ప్రారంభించే వారికి ఉచిత శిక్షణ ఇచ్చామని జిల్లా మేనేజర్ కె.ఎస్.రామ్‌ప్రసాద్ అన్నారు. నూతనంగా వ్యాపారం ప్రారంభించే వారికి బ్యాంక్‌ల నుండి ఏ విధంగా రుణాలు పొందాలో, వారికి అవసరమైన ధృవీకరణ పత్రాలు, నమోదు చేసుకోవాల్సిన వివరాలు, ప్రభుత్వ రాయితీలు, నూతన వ్యాపారంలో ఎదురయ్యే సమస్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సంజీవరావు, కళాశాల ప్రిన్సిపాల్ కపలవాయి రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్‌కు ప్రతిష్టాత్మక అబెట్ అక్రిడిటేషన్

పొన్నూరు, ఆగస్టు 23,ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకి ప్రతిష్టాత్మక యూఎస్ఏ బేస్డ్ అబెట్ (అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ) అక్రిడిటేషన్ లభించిందని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో కేవలం 12 యూనివర్సిటీలకు మాత్రమే అబెట్ అక్రిడిటేషన్ ఉందని, అందులో విజ్ఞాన్స్ యూనివర్సిటీ కూడా ఒకటని తెలియజేశారు. రెండు తెలుగు రాష్ట్రాలలో అబెట్ అక్రిడిటేషన్‌ను సాధించిన మొట్ట మొదటి యూనివర్సిటీగా విజ్ఞాన్ నిలిచిందన్నారు. యూనివర్సిటీలోని 5బ్రాంచ్‌లకు(సీఎస్ఈ, ఈఈఈ,ఈసీఈ, మెకానికల్, బయోటెక్నాలజీ) అబెట్ అక్రిడిటేషన్ 6సంవత్సరాల పాటు లభించిందని వెల్లడించారు. అమెరికా నుంచి వచ్చిన 10మంది సభ్యులతో కూడిన తనిఖీ బృందం యూనివర్సిటీలో మూడు రోజులపాటు తనిఖీ నిర్వహించి అక్రిడిటేషన్ అందించిందన్నారు. అబెట్ అక్రిడిటేషన్ వల్ల విదేశాలలో ఉన్నత విద్యతో పాటు ఉపాధి అవకాశాలు బాగా మెరుగవుతాయన్నారు. వీటితో పాటు విదేశాలలో ఉన్న యూనివర్సిటీలతో విద్యార్థులకు ట్రైనింగ్ ప్రోగ్రామ్స్, ఎక్స్‌చేంజ్ ప్రోగ్రామ్స్, అవగాహన ఒప్పందాలు కుదుర్చుకో వడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయన్నారు. అబెట్ అక్రిడిటేషన్ ఉన్న యూనివర్సిటీలకు ఎప్పటికప్పుడు సెల్ఫ్ అసెస్‌మెంట్‌తో పాటు కంటిన్యూస్ ఇంప్రూవ్‌మెంట్ ఉంటుందని పేర్కొన్నారు. యూఎస్ఏ బేస్డ్ అబెట్ అక్రిడిటేషన్ పొందడంలో కృషి చేసిన ఐక్యఏసీ సిబ్బందిని విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు ప్రత్యేంగా అభినందించారు.



## ఐదేళ్ళలో రూ.100 కోట్ల రుణాలు మంజూరు

**నరసరావుపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త :** రానున్న ఐదేళ్ళలో నరసరావుపేట విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ ద్వారా రూ.100 కోట్ల రుణాలు ఇవ్వడమే లక్ష్యమని ఛైర్మన్ చలసాని రాఘవేంద్రరావు అన్నారు. శుక్రవారం నరసరావుపేట బ్రాంచ్‌ను ఆయన ప్రారంభిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాన్య, మధ్యతరగతి ప్రజలు, చిరు వ్యాపారులు చేతివృత్తిదారులు, వ్యవసాయ అనుబంధ రంగాలకు రుణాలు ఇస్తామన్నారు. 52వ బ్రాంచ్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. భారతదేశం లోనే అతి పెద్ద సహకార బ్యాంక్‌గా తమ బ్యాంక్ నిలిచిందన్నారు. జూలై నాటికి రూ.4211 కోట్ల మేర డిపాజిట్లు, రూ.3284 కోట్ల రుణాలతో బ్యాంక్ వ్యాపార లావాదేవీలను నిర్వహించిందన్నారు. ఆర్‌బిఐ విడుదల చేసిన నివేదికలో తమ బ్యాంక్ మొదటి 15 స్థానాల్లో ఉందని ఛైర్మన్ చలసాని రాఘవేంద్రరావు అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పి.వి.నరసింహమూర్తి, చిన్నం కోటేశ్వరరావు, సి.హెచ్.సుబ్రహ్మణ్యం, బి.ఎం .బంగారు బాబు తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు


**నరసరావుపేట టౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త :** బాపట్ల జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ కార్యదర్శి వై.వి.సుబ్బారెడ్డి తెలిపారు. పదవ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆక్వాటిక్ ఛాంపియన్‌షిప్‌ను ఎస్ఎస్ఎన్ కళాశాల స్విమ్మింగ్ ఫూల్‌లో జరుపుతామన్నారు. ఈ నెల 25వతేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుండి పోటీలు ప్రారంభమవుతాయన్నారు. ఈ ఛాంపియన్‌షిప్ పోటీలలో 150 మంది బాల బాలికలు పాల్గొంటారని కార్యదర్శి వై.వి.సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

## 25న స్వరలయ వేదిక సినీ సంగీత విభావరి

**తెనాలి, ఆగస్టు 23 (ప్రభాతవార్త :** దాశరధి కృష్ణమాచార్యులు శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని స్వరలయ వేదిక ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదిన సినీ సంగీత విభావరిని నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సాయి లక్కరాజు పేర్కొన్నారు. శుక్రవారం మారీసుపేటలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సాయి లక్కరాజు మాట్లాడుతూ తెలంగాణా ప్రాంత నిజామ్ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా తెలంగాణా కోటిరతనాల వీణ అని అగ్నిధారలు కురిపించి రుద్రవీణలు పలికించి తన 19వ ఏటనే జైలుకు వెళ్ళిన కవి దాసరి కృష్ణమాచార్యులు తదుపరి సినీ కవిగా ఆంధ్రప్రదేశ్ ఆస్తాన కవిగా తమ సాహిత్య సేవలను అందించారని ఆ మహనీయుని సమర్పించుకుంటూ నిర్వహించే సంగీత విభావరి కార్యక్రమం బోసురోడ్డులోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థాన ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమానికి హైదరాబాద్‌కు చెందిన గాయకులు సత్యవర్ధన్, కత్తి సౌజన్యల సినీ గీతాలు కళాభిమానులను అలరించనున్నాయన్నారు. దాశరధి సాహిత్యంలో యువతను ఓలలాడించిన ఏ దివిలో విరిసిన పారిజాతమా అనే పాట ఎప్పుడు విన్నా కొత్తగానే ఉంటుందన్నారు. ఈ సమావేశంలో విశ్రాంత తపాలా అధికారి తిరుమలరావు, బ్యాంక్ అధికారి రవిమోహన్, తదితరులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ తల్లి దేవస్థానంలో ఎమ్మెల్యే ప్రవీణ్ ప్రత్యేక పూజలు

పెదకూరపాడు, ఆగస్టు 23 ప్రభాతవార్త : మండల పరిధిలోని కాశిపాడు గ్రామంలో పోలేరమ్మతల్లి జాతరను పెద్దలు, ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలంతా పాడి పంటలతో సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రవీణ్ వెంట మండల టిడిపి నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



# 141 అదనపు థియేటర్లలో 'తంగలాన్'



ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చిన 'తంగలాన్' సినిమా భారీ నిర్మాణ విలువలు, చియాన్ విక్రమ్ అద్భుత నటనతో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని కలిగించింది దర్శకుడు. దర్శకుడు పా రంజిత్ మరోసారి తన వెండితెర మాయాజాలం చేశాడు. ఈ పీరియాడిక్ యాక్షన్ మూవీ ఈ నెల 15న థియటర్స్‌లోకి వచ్చి బ్లాక్‌బస్టర్ సక్సెస్ అందుకుంది. అన్ని సెంటర్స్ నుంచి సక్సెస్ ఫుల్ టాక్‌తో పాటు మంచి కలెక్షన్స్ రాబడుతోంది. మొదటి వారంతో చూస్తే రెండో వారంలో 'తంగలాన్' సినిమాకు తెలంగాణ, ఏపీలో అదనంగా 141 థియేటర్స్ పెరిగాయి. నైజా ఏరియాలోనే 90 థియేటర్స్ జోడించారు. తెలుగ స్టేట్ సినిమాలతో పాటు విడుదలైన 'తంగలాన్' గట్టి పోటీని తట్టుకుని బాక్సాఫీస్ వద్ద నిలబడింది. ఈ సినిమా దిగ్విజయానికి రెండో వారం లోనూ భారీగా పెరిగిన ఈ థియేటర్స్ నిదర్శనంగా నిలుస్తున్నాయి. 'తంగలాన్' చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందించగా.. నీలమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత కే ఈ జ్ఞానవేల్ రాజా నిర్మించారు. పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటించారు. పీరియాడిక్‌యాక్షన్ డ్రామా కథతో మ్యూజికల్ రియలిజం స్క్రీన్‌ప్లేతో తెరకెక్కిన 'తంగలాన్' అన్ని వర్గల ప్రేక్షకుల్ని అలరిస్తుంది. నటీనటులు: చియాన్ విక్రమ్, మాళవికమోహనన్, పార్వతీతిరువోతు, పశుపతి, హరి కృష్ణన్, అన్బు దురై తదితరులు. టెక్నికల్ టీమ్: సంగీతం: జీవీ ప్రకాష్‌కుమార్, ఆర్ట్: ఎస్ఎస్ మూర్తి, ఎడిటింగ్: ఆర్కే సెల్వ, స్టంట్స్: స్టన్నర్ సామ్, పీఆర్ఓ: జీఎస్‌కే మీడియా.

# 'ఆయ్' చూసి ఎన్టీఆర్, బన్నీ మెచ్చుకున్నారు

**డైరెక్టర్ అంజి**



మ్యాడ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులు ఆకట్టుకున్న ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్.. తాజాగా ఫన్ ఎంటర్‌టైనర్ 'ఆయ్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. నయన్ సారిక హీరోయిన్ నటించిన ఈ సినిమాకి అంజి.కే. మణిపుత్ర దర్శకత్వం వహించారు. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాస్ నిర్మాతగా వ్యవహరించిన ఈ సినిమా ఆగస్ట్ 15న విడుదలైంది. గోదావరి నేపథ్యంలో కామెడీ ఎంటర్టైనర్‌గా ప్రేక్షకుల ముందుకి వచ్చింది. విడుదలకి ముందు నుంచి మంచి బజ్ అందుకున్న ఈ సినిమా విడుదలైన తరువాత బాక్స్ ఆఫీస్ వద్ద మంచి కలెక్షన్లు అందుకుంటూ బ్లాక్‌బస్టర్ దిశగా పరుగులు తీస్తోంది. తాజాగా ఈ సినిమా డైరెక్టర్ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా మీడియాతో ముచ్చటించారు.

**సినిమా చూశాక ఎన్టీఆర్, అల్లుఅర్జున్ ఎలా రియాక్ట్ అయ్యారు?**

– సినిమా చూశాక ఎన్టీఆర్ బావుంది. కామెడీని బాగా డీల్ చేశావు. క్లైమాక్స్ కూడా చాలా బాగా డీల్ చేశావు అన్నారు. అల్లు అర్జున్ మాటలు మీరు వినే ఉంటారు. అందరూ థియేటర్లకి రావడం లేదు అంటారు కానీ మంచి సినిమా వస్తే ఖచ్చితంగా థియేటర్లకు వస్తారని నిరూపించావు. సెకండ్ సినిమా ఎప్పుడు తీస్తున్నావు అని అన్నారు.

**ఇన్ని డబ్బులు వచ్చినందుకు ఎలా ఫీలవుతున్నారు?**

–నేను చాలా హ్యాపీ. పెద్దసినిమాలు ఆడట్లేదనుకున్న సమయంలో చిన్న సినిమా అయినా అందరూ వచ్చి చూశారు. డబ్బులు ఎక్కువ వచ్చినందుకు నిర్మాత హ్యాపీగా ఫీల్ అవుతారు.

**సినిమాలో అన్నీ నిజ జీవితంలో జరిగిన సంఘటనలేనా?**

–సినిమా అందరికీ నచ్చడానికి కారణం సినిమాలో అన్ని రియల్‌గా జరిగేవే. కొన్ని సీన్లు కూడా నిజంగా నాకు జరిగినవి నేను చూసివే. అందుకే సినిమా బాగా కనెక్ట్ అయింది.

**కథ నార్నే నితిన్ దగ్గరికి ఎలా వెళ్లింది?** ముందు చాలా మంది హీరోల దగ్గరికి వెళ్లాను. కానీ కొన్ని కారణాల వల్ల నితిన్ కలవాల్సి వచ్చింది. ఆయన లేకపోతే సినిమాలేదు. సినిమాలో కూడా చాలా బాగా నటించారు.

**అంకిత్, కసిరెడ్డి సినిమాలోకి ఎలా వచ్చారు?** కసిరెడ్డి కలెక్టివ్ డెసిషన్ కానీ అంకిత్ నా ఛాయిస్. అతను బాగా నటిస్తాడు అని తెలుసు. వాసు కూడా షూటింగ్ ముందు డౌట్ పడ్డారు. కానీ రష్ చూశాక ఆయన చాలా హ్యాపీగా ఫీల్ అయ్యారు.

**క్యాస్ట్ అనేసెన్సిటివ్ టాపిక్ తెచ్చారు ఇబ్బంది అవ్వలేదా?** లేదు.. సెన్సిటీవ్ టాపిక్ అయినా కామెడీతో నడుస్తుంది కాబట్టి అంత ఇబ్బంది అవ్వలేదు.

**ఈ మధ్యకామడీ సినిమాలు తీయడం కష్టం అయింది కదా?** నేను డైలాగ్ కామెడీ కంటే ఎక్కువ సిచ్యువేషన్ కామెడీని నమ్ముతాను. నా సినిమాకి అది బాగా వర్కౌట్ అయింది.

**టైటిల్‌కు ముందు వెనక ఏమన్నా అనుకున్నారా?** మేం ముందు ఈ సినిమాకు రామాలయం కలిసేట్టు టైటిల్ పెడదామనుకున్నాం. ఆయన్ అనే టైటిల్ కూడా నేనే చెప్పాను. కానీ లెన్త్ఎక్కువ ఉంటే బాగుండదని అల్లు అరవింద్ ఆయ్ టైటిల్ ఓకే చేశారు.

**ఓటీటీలో డిలీట్ చేసిన సీన్స్ యాడ్ చేస్తారా?** లేదు. ఈ మధ్య ఏదో కొత్త రూల్ వచ్చింది అంట. సినిమా థియేటర్లో ఎంత రన్ టైం ఉంటే ఓటీటీలో కూడా అంతే ఉండాలి. కాబట్టి ఓటీటీలో అయితే యాడ్ చేయడం లేదు. కానీ కొన్ని సన్నివేశాలు మాత్రం వాసు విడిగా చేద్దాం అన్నారు.

**షూటింగ్ సమయంలో వాతావరణం కోసం ఇబ్బందులు పడ్డారట?** అది నిజం. మీరు సినిమా చూసినంత సేపు వాతావరణం వర్షంతో తడిచినట్టు ఉంటుంది. లేదా అప్పుడే వర్షం పడి ఆరిపోయినట్టు ఉంటుంది. మధ్యలో ఎండలు వచ్చేవి. దాని కోసం మేము అనుకున్న దాని కంటే ఎక్కువ సమయం పట్టింది.

**పెద్ద సినిమాల మధ్య వచ్చిన చిన్న సినిమా మీది హిట్ అయినందుకు మీకు ఎలా అనిపిస్తుంది?** ఒక డెబ్యుటెంట్‌గా నేను చాలా హ్యాపీ. నేను మీకు ప్రీ రిలీజ్ ఈవెంట్ కూడా చెప్పాను. జాతి రత్నాలు సినిమా నా ఇన్స్పిరేషన్. ఆసినిమా చూసేనేను డైరెక్టర్‌అయ్యాను.

**పెద్ద బ్యానర్‌లో బ్యాగ్రౌండ్ హీరోతో సినిమా మీకు ఎలా అనిపించింది?** పెద్ద బ్యానర్ అయినా షూటింగ్ సమయంలో ఒత్తిడికి గురవ్వలేదు. బన్నీవాసుగారు చాలా సపోర్టు చేశారు.

**మీరు రాసిన క్లైమాక్స్ మీకు నిజ జీవితంలో జరిగిందా?** నేనెప్పుడూ చూడలేదండీ. కానీ అలా అయితే బాగుంటుందనే ఉద్దేశంలో రాశాను. కానీ బన్నీ వాసు అలాంటిది ఒకటి చూశారట అందుకే ఆయన బాగా కనెక్ట్ అయిపోయారు.

**ఈ సినిమా హిట్ అయింది కదా..నెక్స్ట్ సినిమాకి అవకాశం ఇస్తారా?** అది మన చేతుల్లో ఉండదండి. మనం చెప్పే కథ వాళ్లకి నచ్చితే దాని మీద ఆధారపడి ఉంటుంది.

# ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్‌లో నాగ చైతన్య

**టాలీవుడ్ యువ సామ్రాట్**

అక్కినేని నాగచైతన్య, కొత్త ప్రయాణానికి శ్రీకారం చుట్టారు. చైతుకి ఆటోమొబైల్స్ అంటే చాలా ఇష్టం. చిన్నప్పటి నుంచి కారు రేసింగ్స్ అన్నా, ఫార్ములా వన్ అంటే చాలా చాలా ఇష్టం. ఈ విషయాన్ని ఆయన పలు సందర్భాల్లో తెలియజేశారు. అలాగే ఆయన ఇప్పుడు తనకు ఎంతో ఇష్టమైన రేసింగ్ కార్లను మోటార్ సైకిల్స్‌ను కూడా సేకరిస్తుంటారు. అలాంటి ఇష్టమైన రంగంలోకి చైతన్య అడుగుపెట్టారు. ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్‌లో పోటీ పడే హైదరాబాద్ బ్లాక్ బర్డ్స్ ఫ్రాంచైజీని నాగచైతన్య సొంతం చేసుకున్నారు. దీని వల్ల ఆయన ఐఆర్ఎఫ్ నిర్వహించే ఫార్ములా 4లో భాగమయ్యారు. ఈ సందర్భంగా అక్కినేని నాగచైతన్య మాట్లాడుతూ 'నాకు చిన్నప్పటి నుంచి మోటార్ స్పోర్ట్స్ అంటే చాలా ఇష్టం. ఫార్మాలా వన్‌ను ఎంతగానో ప్రేమిస్తాను. ఫార్ములా వన్‌లోని హైస్పీడ్ డ్రామా, వేగంగా కార్లు, బైక్స్, నడపడంలోని థ్రియల్ నన్నెంతగానో ఆకట్టుకుంటుంది. ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ నాకు కాంపిటేషన్ కంటే ఎక్కువ అని నేను భావిస్తాను. నా ఫ్యాషన్‌ను చూపించుకునే చక్కటి వేదిక ఇదని నేను భావిస్తున్నాను. హైదరాబాద్ బ్లాక్



బర్డ్స్‌ను సొంతం చేసుకోవటం ఎంతో ఆనందంగా ఉంది. ఫ్యాన్స్‌కు ఐఆర్ఎఫ్ అనేది మరిచపోలేదని అనుభూతినిస్తుందటంలో సందేహం లేదు. అలాగే దీంతో ఇండియన్ మోటార్ స్పోర్ట్స్ నెక్స్ట్ రేంజ్‌కు చేరుకుంటుంది. న్యూటాలెంట్ బయటకు వస్తుంది. అని అన్నారు. ఇండియన్ రేసింగ్ లీగ్‌లో పాల్గొంటున్న ఆరు టీమ్స్‌లో హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్ ఒకటి. ఇందులో నాగచైతన్య భాగం కావడం అనేది స్పీడ్ గేమ్‌కి మరింత ఆకర్షణగా మారింది. ఇంకా ఇందులో అర్జున్ కంపూర్ జాన్ అబ్రహం, మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ భాగమయ్యారు.

# 'మిరాయ్' పోస్టర్ రిలీజ్



**పాన్ ఇండియా** సక్సెస్ 'హను-మాన్'తో దూసుకుపోతున్న సూపర్ హీరో తేజ సజ్జా నెక్స్ట్ ఇండియా మూవీ 'మిరాయ్'లో అలరించనున్నారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ యాక్షన్ - అడ్వెంచర్‌లో తేజ సజ్జా సూపర్ యోధ పాత్రలో కనిపిస్తారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్ భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. తేజ సజ్జ పుట్టినరోజు సందర్భంగా బ్రాండ్ న్యూ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. సినిమాలో తేజ సజ్జా పాత్రలోని కరేజియస్ స్పిరిట్‌ని హైలెట్ చేస్తూ పోస్టర్ అద్భుతంగా ప్రజెంట్ చేశారు. పోస్టర్‌లో తేజ సజ్జ ముందుతున్న ఐరెన్ రాడ్‌ను పట్టుకుని పైకి చూస్తున్న ట్లు టెర్రిఫిక్‌గా కనిపించారు. ప్రమాదకర పరిస్థితిలో చిక్కుకుపోయిన ప్పటికీ ఇంటెన్స్‌గా వున్నారు. బ్యాక్‌డ్రాప్ వెనుక ఒక పురాతన దేవాలయం ఉంది. ఈ పోస్టర్ ప్రేక్షకులని కట్టిపడేసింది. తేజా సజ్జా చాలా హార్డ్ వర్క్ చేసిన సినిమా కోసం బెస్ట్ ఎఫర్ట్స్ పెడుతున్నారని బర్త్‌డే స్పెషల్ పోస్టర్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. న్యూవరల్డ్‌ని క్రియేట్ చేయడంలో డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని నైపుణ్యం కనిపిస్తుంది. అత్యున్నత స్థాయి ప్రొడక్షన్ వాల్యూస్‌తో ఈ సినిమా టెక్నికల్‌గా టాప్ క్లాస్‌లో వుండబోతోంది. తేజ సజ్జ, మంచు మనోజ్ పాత్రలను పరిచయం చేసిన ఫస్ట్-లుక్ పోస్టర్లు, గ్లింప్స్‌లకు ట్రెమండస్ రెస్పాన్స్‌తో అంచనాలను నెలకొల్పాయి. ఈ కొత్త పోస్టర్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. కార్తీక్ ఘట్టమనేని సినిమాటోగ్రఫీతో పాటు డైలాగ్ రైటర్ మణిబాబు కరణంతో కలసి అందిస్తున్నారు. గౌరహరి సంగీతం సమకూరుస్తున్నారు. శ్రీ నాగేంద్ర తంగాల ఈ చిత్రానికి ఆర్ట్ డైరెక్టర్. 'మిరాయ్'ని 8 భాషల్లో ఏప్రిల్ 18, 2025న వేసవిలో 2డి వెర్షన్‌లలో విడుదల చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు. తారాగణం: సూపర్ హీరో తేజసజ్జ, మనోజ్‌మంచు, రితికా నాయక్. సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: కార్తీక్ ఘట్టమనేని, నిర్మాత: టీజీ విశ్వప్రసాద్, బ్యానర్: పీపుల్ మీడయా ఫ్యాక్టరీ: క్రియేటివ్ ప్రొడ్యూసర్: కృతి ప్రసాద్, సహ నిర్మాత: వివేక్ కూచిభొట్ల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సుజిత్‌కుమార్ కొల్లి, సంగీతం: గౌర హరి, ఆర్ట్‌డైరెక్టర్: శ్రీనాగేంద్ర తంగాల, రైటర్: మణిబాబు కరణం: పీఆర్వో: వంశీ-శేఖర్, మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా.

# 'ఎస్ ఒరిజినల్స్ అండ్ మూవీ వెర్స్' డబ్బింగ్ షురూ

**మల్టీ ట్యాలెంటెడ్ తరుణ్ భాస్కర్,** ఈషా రెబ్బ లీడ్ రోల్స్‌లో ఎస్ ఒరిజినల్స్ అండ్ మూవీ వెర్స్ స్టూడియోస్ కలిసి నిర్మిస్తున్న లేటెస్ట్ మూవీ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది. ప్రస్తుతం ప్రొడక్షన్ వర్క్ జరుగుతున్నాయి. తాజాగా పూజా కార్యక్రమాలతో ఈ సినిమా డబ్బింగ్ పనులు మొదలు పెట్టారు. కొత్త దర్శకుడు ఏఆర్‌సజీవ్ ఏ మూవీ ద్వారా పరిచయం అవుతున్నారు. సృజన్ యబోలు, వివేక్‌కృష్ణాని, సాధిక్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బ్రహ్మాజీ బ్రహ్మానందం శివన్నారాయణ, గోపరాజు విజయ్, సురభి ప్రభావతి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకు సంగీతం జయ్ క్రిష్. దీపక్ ఎరగరా సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. నందకిషోర్ ఈమని డైలాగ్స్ అందిస్తున్నారు. నటీనటులు: తరుణ్ భాస్కర్, ఈషారెబ్బ, బ్రహ్మాజీ, శివన్నారాయణ, సురభి ప్రభావతి, బిందు చంద్రమౌళి, గోపరాజు విజయ్. సాంకేతిక నిపుణులు: దర్శకత్వం: సజీవ్ ఏఆర్, బ్యానర్: ఎస్ ఒరిజినల్స్ అండ్ మూవీ వెర్స్, నిర్మాతలు: సృజన్ యరబోలు, వివేక్‌కృష్ణాని, సాధిక్, సంగీతం: జయ్‌క్రిష్, డీవోపీ: దీపక్ ఎరగెరా, కాస్ట్యూమ్ డిజైనర్: ప్రిన్సి వైద్, మాటలు: నంద కిషోర్ ఈమని, ఫైట్స్: మల్లేష్, అంజి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్ -నవీన్, అనూప్‌చంద్రశేఖరన్, పీఆర్వో: వంశీ-శేఖర్ తదితరులు.



# '35 - చిన్నకథ కాదు' వింతలోకం సాంగ్


నివేదా థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్‌లో నటించిన న్యూ ఏజ్ క్లీన్ ఎంటర్‌టైనర్. '35- చిన్న కథ కాదు. సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నందకిషోర్ ఈమాని రైటర్ డైరెక్టర్. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషన్ కంటెంట్‌కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ చిన్నా ఇది వింతలోకం సాంగ్ చేశారు. చిల్డ్రన్స్, ఇన్నోసెంట్ హార్ట్స్‌ని బ్యూటీఫుల్‌గా ప్రజెంట్ చేసిన ఈ పాటని వివేక్ సాగర్ సూపర్బ్‌గా కంపోజ్ చేశారు. భరద్వాజ్ గాలి రాసిన లిరిక్స్ అందరూ రిలేట్ చేసుకునేలా వున్నాయి. సింగర్ విజయ్‌ప్రకాష్ లైవ్లీగా పాడిన ఈ పాట మళ్లీ వినాలనిపించేలా వుంది. స్కూల్ ఎపిసోడ్స్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా ఎంటర్‌టైన్‌మెంట్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేందుకు ఈ సినిమా రెడీ అవుతోంది. ఈ చిత్రానికి నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. విజువల్ అప్పీల్‌ని యాడ్ చేస్తూ ప్రొడక్షన్ డిజైన్‌ను లతా నాయుడు నిర్వహిస్తున్నారు. టిసిప్రసన్న ఎడిటర్. '35- చిన్న కథ కాదు' తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో విడుదల కానుంది.



# 'మర్దానీ' 10వ వార్షికోత్సవం

**రాణి ముఖర్జీ** ప్రధాన పాత్రలో యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందిన బ్లాక్ బస్టర్ చిత్రం 'మర్దానీ'. ఈ సినిమా విడుదలై 10 యేళ్లు అవుతుంది. 2014లో ఈ చిత్రం విడుదలైంది. 2019లో దీనికి సీక్వెల్‌ను రూపొందించారు. ఈ రెండు చిత్రాలు సూపర్ హట్ చిత్రాలుగా బాక్సాఫీస్ దగ్గర రాణించాయి. అలాగే ఈ సినిమాలకంటూ ఓ ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ కూడా క్రియేట్ అయ్యింది. మర్దానీ సినిమా మూడో భాగానికి సంబంధించి ఆకట్టుకునే వీడియోను మేకర్స్ విడుదల చేశారు. మర్దానీలో శివానీ శివాజీ రాయ్ అనే పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో రాణి ముఖర్జీ నటించారు. న్యాయం కోసం పోరాడే వారి కోసం ధైర్యంగా నిలబడే పాత్ర ఇది. తనదైన నటనతో రాణిముఖర్జీ ఆ పాత్రకు ప్రాణం పోశారు. లింగ వివక్షను చూపించే ఈ సమాజంలో ఓ స్త్రీ తనపాత్రను సమర్ధవంతంగా ఎలా పోషించిదనేది ఈ సినిమాతో నిరూపణ అయ్యింది. కష్టాల్లో ఉన్న వారిని కాపాడటం కోసం ఎంతటి రిస్క్ అయినా చేసే రోల్‌లో రాణి ముఖర్జీ అద్భుతంగా నటించి మెప్పించారు. మర్దానీలో శివానీ శివాజీ రాయ్ అనే పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో రాని ముఖర్జీ నటించారు. న్యాయం కోసం పోరాడే వారి కోసం ధైర్యంగా నిలబడేపాత్ర ఇది. తనదైన నటనలో రాణి ముఖర్జీ ఆ పాత్రకు ప్రాణం పోశారు. లింగ వివక్షను చూపించే ఈ సమాజంలో ఓ స్త్రీ తన పాత్రను సమర్ధవంతంగా ఎలా పోషించారనేది. ఈ సినిమాతో నిరూపణ అయ్యింది. కష్టాల్లో ఉన్న వారిని కాపడటం కోసం ఎంతటి రిస్క్ అయినా చేసే రోల్‌లో రాణి ముఖర్జీ అద్భుతంగా నటించి మెప్పించారు. శివానీ శివాజీ రాయ్ అనే పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో రాణి ముఖర్జీ నటించారు. న్యాయం కోసం పోరాడే వారి కోసం ధైర్యంగా నిలబడే పాత్ర ఇది. తనదైన నటనతో రాణి ముఖర్జీ ఆ పాత్రకు ప్రాణం పోశారు. లింగ వివక్షను చూపించే ఈ సమాజంలో ఓ స్త్రీ తన పాత్రను సమర్ధవంతంగా ఎలా పోషించిందనేది ఈ సినిమా నిరూపణ అయింది. కష్టాల్లో ఉన్న వారిని కాపాడటం కోసం ఎంతటి రిస్క్ అయినా చేసే రోల్‌లో రాణి ముఖర్జీ అద్భుతంగా నటించి మెప్పించారు.





24-8Pg5.qxd:24-8Pg5.qxd 02/01/01 8:10 AM Page 1



# హత్యాచారం కేసులో మరికొందరికి లైడిటెక్టర్ పరీక్షలు

## ప్రిన్సిపల్ అవినీతి విచారణ కేసు సిట్ నుంచి సిబిఐకి బదలీ

**కోల్‌కత్తా, ఆగస్టు 23:** ఆర్జీకర్ ఆసుపత్రిలో జరిగిన వైద్యవిద్యార్థిని హత్యాచారం సంఘటనలో పొంతనలేని సమాధానాలు వస్తున్నందున సిబిఐ మరికొందరికి లైడిటెక్టర్ పరీక్షలు నిర్వహిం చేందుకు అనుమతులు కోరుతోంది. ఇప్పటికే నిందితుడు సంజయ్‌రాయ్‌తోపాటు కళాశాల మాజీ ప్రిన్సిపాల్ సందీప్‌ఘోష్ తోపాటు ఇపుడు ఇద్దరు మొదటి సంవత్సరం పిజి విద్యార్థులు, మరొక హౌస్ సర్జన్‌తోపాటు ఒక ఇంటర్న్‌షిప్ చేస్తున్న విద్యార్థిని కూడా పాలిగ్రాఫ్ టెస్టు చేస్తే తప్ప వాస్తవాలు వెలుగులోకి రావని సిబిఐ విశ్వసిస్తోంది. నలుగురు డాక్టర్లు ఈ సంఘటనలో భాగస్వాములయ్యారని చెప్పలేకపోయినా సాక్ష్యాలు తారుమారు చేయడంలో కుట్ర చేసినట్లు సిబిఐ అనుమానిస్తోంది. వైద్యురాలు లైంగిక దాడికి గురయి చనిపోయేముందు జరిగిన సంఘటనలను కూడా పరిగణనలోనికి తీసుకున్న సంస్థ దర్యాప్తును మరింత లోతుగా చేయాల్సిన అవసరాన్ని సూచిస్తోంది. ఉదయం 9.30 గంటలకు వైద్యురాలి శరీరం చూసినట్లు ఒక వైద్యుడు తెలిపాడు. అధికారులను అప్రమత్తం చేసాడని అంచనా. నలుగురు డాక్టర్లను నగర పోలీసులు ఇప్పటికే ప్రశ్నించారు. మూడో అంతస్తులోని సెమినార్ గదిలో ఈ నలుగురు డాక్టర్లనుంచి వేలిముద్రలు తీసుకుంది. సిసిటివి కేమేరా ఫుటేజి కూడా సాధించింది ఒక హౌస్ సర్జన్ మొదటి అంతస్తు నుంచి మూడో అంతస్తులోకి వెళుతుండటం గమనించారు. 2.45 గంటలకు తాను మూడో అంతస్తులోకి వెళ్లానని, ఇంటర్న్ మూడో అంతస్తులోనే బాధితురాలితో మాట్లాడినట్లు కూడా సిబిఐ గుర్తించింది. బాధితురాలితోపాటు ఇద్దరు మొదటి సంవత్సరం పిజి ట్రైనీలు అర్ధరాత్రి భోజనం చేసారు. ఆ తర్వాత సెమినార్ రూమ్‌కువెళ్లి నీరజ్ చోప్రా జావిలిన్ ఈవెంట్‌ను చూసారు. రాత్రి రెండు గంటలకు ఇద్దరు సహచరులు డాక్టర్లు రెస్ట్‌రూమ్‌లోకి వెళ్లిపోయారు. బాధితురాలు ఒక్కరే సెమినార్ గదిలో ఉంది. ఇన్‌టర్న్ కూడా తాను తమకు కేటాయించిన గదిలోనే ఉండిపోయానని చెప్పింది. ఈ గదులన్నీ కూడా సమీపంలోనే పక్క పక్కనే ఉన్నాయి. ఉదయం రాగానే పిజి సహచరులు ఆమె బాడీని గుర్తించి సీనియర్లను అప్రమత్తంచేసారని చెపుతున్నారు. వీటన్నింటికీ పొంతలేని జవాబులు వస్తుండటంతో సిబిఐ వీరందరికీ కూడా పాలిగ్రాఫ్ టెస్టుచేయాలని చూస్తోంది. నిజనిర్ధారణ పరీక్షలు కోర్టు అనుమతితోను, అనుమానితుని అభిప్రాయంతోను మాత్రమే చేయాల్సి ఉంటుంది.



**మాజీ ప్రిన్సిపాల్ అవినీతికేసు సిబిఐకి బదిలీ**

ఇదిలా ఉంటే ఆర్జీకర్ ఆసుపత్రి వైద్యకళాశాల మాజీ ప్రిన్సిపాల్ సందీప్‌ఘోష్ అవినీతి ఆరోపణలను దర్యాప్తు చేయాలని కోల్‌కత్తా హైకోర్టు ఆదేశించింది. ప్రస్తుతం ప్రిన్సిపల్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలను ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ దర్యాప్తుచేస్తోంది. ఇకపై ఈకేసు దర్యాప్తు సిబిఐకి అప్పగించాలని సిసిటివి ఫుటేజిలు, కేసు డైరీతో సహా అన్ని వివరాలను శనివారం ఉదయం పదిగంటల్లోపు సిబిఐకి అందించాలని హైకోర్టు ఆదేశించింది. ప్రిన్సిపల్ తన పదవీకాలంలో అనేక అవినీతి చర్యలకు పాల్పడ్డారని అనాథ శవాలను అమ్ముకోవడం, వాడేసిన సిరంజులు, ఇతర సామగ్రిని రీసైక్లింగ్ చేసి సొమ్ముచేసుకునే వారని ఒక అధికారి స్వయంగా ఆరోపించిన సంగతి తెలిసిందే. ఇపుడు కళాశాలలో విద్యార్థిని హత్యోదంతం కేసుతో పాటు అవినీతి కేసును కూడా సిబిఐ విచారణ చేస్తోంది. ఇప్పటికే నిజనిర్ధారణ పరీక్షకోసం సిబిఐకి ప్రత్యేక కోర్టు అనుమతినిచ్చింది.

ఇదిలా ఉంటే తీవ్ర నిరసనలు ఆందోళనలతో అట్టుడికి పోయిన ఆసుపత్రి ప్రాంగణం ఇపుడు నిర్మాను ష్యంగా మారిపోయింది. విధుల్లోకి ఎవ్వరూ రాక పోవడం రోగులు కూడా అక్కడ లేకపోవడంతో ప్రస్తుతం ఆసుపత్రివద్ద జనసంచారమే లేకుండా పోయింది.

ఇదిలా ఉంటే ఆసుప్రతికి కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో సిఐఎస్ఎఫ్ భద్రతను ఏర్పాటు చేయడంతో భద్రతా సిబ్బంది వచ్చి ఆసుపత్రిలో విధులకు ఉపక్రమించారు.



శుక్రవారం కీవ్‌లో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న ప్రధాని మోడీ

## నేపాల్ నదిలో పడిన భారత్ ప్రయాణికుల బస్సు

# 18 మంది దుర్మరణం

### పొఖారా నుంచి కత్మాండుకు వెళ్తుండగా దుర్ఘటన

**కత్మాండు, ఆగస్టు 23:** నేపాల్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. భారత పర్యాటకులు ప్రయాణిస్తున్న ఓ బస్సు నదిలోకి దూసుకెళ్లింది. తనాహున్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇప్పటివరకు 16 మందిని కాపాడగా మరో 14 మంది మృతదేహాలను గుర్తించినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. గల్లంతైన వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. యూపిలోని గోరఖ్‌పూర్ నుంచి ఈ బస్సు బయల్దేరినట్లు తెలిసింది. ప్రమాదంపై ఉత్తరప్రదేశ్ రిలీఫ్ కమిషనర్ స్పందించారు. స్థానిక అధికారులతో మాట్లాడి సమాచారం తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ప్రమాదం కారణంగా బస్సు తీవ్రంగా ధ్వంసమైంది. ఈ యేడాది జూన్‌లో నేపాల్‌లో ఇలాంటి దుర్ఘటన చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడడంతో రెండు బస్సులు నదిలో పడిపోయాయి. ఈ ఘటనలో ఏడుగురు భారతీయులు సహా 60 మందికి పైగా ప్రయాణికులు గల్లంతయ్యారు.



ప్రమాదం సమయంలో బస్సులో 43 మంది ప్రయాణికులున్నారు. వీరంతా భారతీయులే. వీరిలో 18 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర నంబరు ప్లేట్‌తో ఉన్న ఓ ట్రావెల్స్ బస్సు శుక్రవారం ఉదయం నేపాల్‌లోని పొఖారా నుంచి ఖాట్మండు వెళుతుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. కొండల ప్రాంతంలో అదుపు తప్పి 150 మీటర్ల లోతులో ఉన్న మర్స్యాంగ్డి నదిలో పడిపోయింది. ఈ సమాచారమందుకున్న ఆర్మీ, రెస్క్యూ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రయాణికుల్లో

# బోల్టు పనిచేయని సెమినార్ హాలు

## సిబిఐ విచారణలో వెలుగుచూస్తున్న నిజాలు, ప్రధాన నిందితుడు సంజయ్‌కి 14 రోజులు జ్యుడీషియల్ కస్టడీ

**కోల్‌కతా, ఆగస్టు 23:** యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిన కోల్‌కతా వైద్య విద్యార్థిని కేసులో విచారణ చేస్తోన్న సిబిఐ పలు కీలక అంశాలు వెల్లడించింది. సెమినార్ హాల్ డోర్ బోల్ట్ పని చేయడం లేదని తమ విచారణలో బయటపడినట్లు పేర్కొంది. బాధితురాలిని చిత్రహింసలు పెడుతున్న సమయంలో సెమినార్ హాల్ లోపల నుంచి వచ్చిన శబ్దాలు ఎవరికీ వినిపించక పోవడంపై ఆశ్చర్యం వ్యక్తం చేసింది. సెమినార్ హాల్ డోర్ బోల్ట్ విరిగిపోయింది. నేరం జరుగుతుండగా ఎవరూ లోనికి రాకుండా ఉండేందుకు హాల్ బయట నిలుచుని ఎవరైనా సహకరించాచా అనే కోణంలో విచారణ చేపడుతున్నట్లు సిబిఐ వెల్లడించింది. ఈ విషయాన్ని నిర్ధారించేందుకు సిసిటివి ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నట్లు పేర్కొంది. బాధితురాలిని చిత్రహింసలు పెడుతున్న సమయంలో సెమినార్ హాలు లోపల నుంచి వచ్చిన శబ్దాలు ఎవరికి వినిపించకపోవడం ఆశ్చర్యానికి కలిగించిందని తెలిపింది. గొళ్లెం పని చేయకపోవడం గురించి ఇంటర్న్‌లు, జూనియర్ డాక్టర్ సిబ్బంది తమ విచారణలో బయటపెట్టినట్లు సిబిఐ వెల్లడించింది. దీంతో బోల్ట్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. బాధితురాలు ఆగస్టు 9న తెల్లవారుజామున 2 నుండి 3 గంటల మధ్య హాలులోకి ప్రవేశించిందని డ్యూటీలో ఉన్న వైద్యుడు చెప్పినట్లు అధికారులు తెలిపారు. కేసుకు సంబంధించి మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌ను సిబిఐ ప్రశ్నించింది. మరోవైపు కేసులో ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌కు కోల్‌కతాలో ప్రత్యేక న్యాయస్థానం 14 రోజులు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ తాజాగా ఉత్తర్వులు జారి చేసింది.



**ఖాళీ అవుతున్న కోల్‌కతా ఆసుపత్రి**

కోల్‌కత్తా జూనియన్ వైద్యురాలిపై హత్యాచారం జరిగిన ఆర్‌జీ కర్ కాలేజీ ఆసుపత్రి క్యాంపస్ ప్రస్తుతం ఖాళీగా దర్శనమిస్తోంది. కోల్‌కత్తా మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో హత్యాచార ఘటన అనంతరం విద్యార్థులు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ ఘటనకు ముందు క్యాంపస్ హాస్టళ్లలో 160 మంది మహిళా జూనియర్ డాక్టర్లు ఉండేవారని, ప్రస్తుతం 17 మంది మాత్రమే ఉన్నారని విద్యార్థులు పేర్కొన్నారు. దీంతో ఆసుపత్రిలోని నర్సింగ్ హాస్టళ్లు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. 'ఆగస్టు 9 తర్వాత చాలా మంది క్యాంపస్ నుంచి ఇళ్లకు వెళ్లిపోతున్నారు. అర్థరాత్రి దుండగులు ఆసుపత్రిపై దాడి చేసిన తర్వాత భయంతో మిగిలిన వారు కూడా క్యాంపస్‌ను వదిలి వెళ్లారు. ప్రస్తుతం 17 మందిని మాత్రమే ఉన్నాం. మాకు భయంగా ఉన్నా.. తప్పనిసరి పరిస్థితుల్లో ఇక్కడే ఉండాల్సి వస్తోంది.

నైట్ డ్యూటీ చేస్తున్న ఒంటరిగా ఉన్నప్పుడు అభద్రగా అనిపిస్తోంది అంటూ విద్యార్థులు వాపోతున్నారు. కాలేజీ ఆసుపత్రిలో దాదాపు 700 మంది వైద్యులు ఉండగా ప్రస్తుతం 110 మంది మాత్రమే విధుల్లో ఉన్నారని, వారిలో 40 మంది మహిళా డాక్టర్లు ఉన్నారని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. హత్యాచార ఘటన అనంతరం కేసుపై దర్యాప్తు జరుగుతున్న సమయంలో ఆగస్టు 14వ తేదీన కొందరు విధ్వంసకారులు కర్రలు, ఇటుకలు, రాడ్లతో ఆసుపత్రి ఆవరణలోకి దూసుకొచ్చి దాడులు చేశారు. అత్యవసర గది, నర్సింగ్ స్టేషన్, మందుల దుకాణం ,ఔట్ పేషంట్ విభాగంతో పాటు సీసీ టీవీలను ధ్వంసం చేశారు. ఈ సమయంలో పోలీసలు ప్రేక్షక పాత్ర వహించారని ఆ సమయంలో అక్కడే నిరసన తెలియజేస్తున్న వైద్య విద్యార్థులు, జూనియన్ డాక్టర్లు ఆరోపించారు. నగర పోలీసు కమిషనర్ వినీత్ కుమార్ గోయల్ సైతం తమ వైపు లోపాలున్నాయని అంగీకరించారు.

## ట్రంప్‌ను చంపేస్తానని బెదరింపులు: ఒకరి అరెస్టు

**వాషింగ్టన్, ఆగస్టు 23:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై దాడి జరిగిన అనంతరం సీక్రెట్ సర్వీసెస్ ఆయనకు భారీ భద్రతను పెంచింది. కాగా ఇటీవల సోషల్ మీడియాలో ట్రంప్‌ను చంపేస్తానని పోస్టులు పెడుతున్నాడు. వీటిని గమనించిన సీక్రెట్ సర్వీసెస్ తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టింది. అరిజోనాలో తీవ్రంగా గాలించి నిందితుడిని అరెస్టు చేసినట్లుగా పోలీసులు వెల్లడించారు. నిందితుడిపై అనేక ప్రాంతాల్లో హిట్ అండ్ రన్, లైంగిక వేధింపుల కేసులు ఉన్నాయన్నారు. కాగా గురువారం కొంటిలో జరిగిన ర్యాలీలో ట్రంప్ పాల్గొన్నారు. అనంతరం అమెరికా, మెక్సికో సరిహద్దును సందర్శించి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. అమెరికాలోకి అక్రమ వలసదారులను అనుమతించినందుకు తన ప్రత్యర్థి, డెమోక్రటిక్ అధ్యక్ష అభ్యర్థి కమలా హారిస్‌పై మండిపడ్డారు. ఇందులో భాగంగా బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి గురించి మీడియా ఆయనను ప్రశ్నించారు. ఈ ర్యాలీలో పాల్గొనడం సురక్షితం కాదని నేను కూడా విన్నాను. కాని అరెస్టు గురించి నాకు తెలియదు. బహుశా ఈ విషయం నాకు తెలియకూడదని అధికారులు భావించి ఉంటారు అని పేర్కొన్నారు. కాగా అమెరికాలో ఈ ఏడాది నవంబరులో అధ్యక్ష ఎన్నికలు జరగనున్న



సంగతి తెలిసిందే. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా అధ్యక్ష రేసులో దిగిన ట్రంప్ విజయం కోసం తీవ్రంగా యత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో ఏర్పాటు చేసిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతుండగా ఓ భవనంపై నక్కిన దుండగుడు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో మాజీ అధ్యక్షుడి కుడి చెవికి గాయమైంది. వేగంగా స్పందించిన అమెరికా సీక్రెట్ సర్వీస్ సిబ్బంది ఆయన్ను కాపాడారు. అప్పటి నుంచి ఎన్నికల్లో అభ్యర్థిత్వ రేసులో నిల్చొన్నవారికి సీక్రెట్ సర్వీసెస్ అధికారులు భద్రతను పెంచారు. తాజాగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సైతం బెదిరింపులను ఎదుర్కొన్నారు. ఫ్లోరిడాకు చెందిన చెందిన జేసన్ పాట్రిక్ అనే వ్యక్తే ఈ బెదిరింపులకు పాల్పడినట్లు గుర్తించిన భద్రతా సిబ్బంది అతడిని అరెస్టు చేశారు.



## మేనకోడలిని హత్యచేసిన భగ్నప్రేమికుడు

**హర్దోయి(యుపి), ఆగస్టు 23:** తనను కాదని వేరొకరిని పెళ్లిచేసుకుంటున్నదన్న కక్షతో 22 ఏళ్ల మేనకోడలిని హత్యచేసిన వ్యక్తిని యుపిలోని హర్దోయి జిల్లాలో పోలీసులు అరెస్టు చేసారు. నిందితుడికి తన మేనకోడలితో వివాహేతర సంబంధం ఉన్నదని పెళ్లిచేసుకోవాను కుంటున్న తరుణంలో వేరొకరిని పెళ్లిచేసుకునేందుకు ఇష్టపడుతుండటంతో కక్షకట్టి హత్య చేసాడని పోలీసు విచారణలో తేలింది. రక్షా బంధన్ సందర్భంగా తన మేనత్త ఇంటికి వెళ్లింది. అక్కడినుంచి ఎంతకూ తిరిగి రాకపోవడంతో ఆమె తండ్రి రామ్‌సాగర్ పాండే మణికాంత్‌పై అనుమానం వచ్చి పోలీస్ ఫిర్యాదు చేసాడు. తన కుమార్తెను ఆతడే లేవదీసుకుని వెళ్లిపోయాడని ఫిర్యాదుచసాడు. పోలీసులు మణికాంత్‌ను కస్టడీలోకి తీసుకుని ప్రశ్నిస్తే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. జిల్లా పోలీస్ చీఫ్ నీరజ్‌కుమార్ జదౌన్ మాట్లాడుతూ తన మేనకోడలితో తనకు సంబంధం ఉందని రెండేళ్లుగా కొనసాగుతోందని, ఇటీవలే ఆమె మరొకరిని పెళ్లిచేసుకుంటున్నట్లు చెప్పిందన్నారు. దీనితో కక్షకట్టిన మణికాంత్ ఆమెను హత్య చేసినట్లు అంగీకరించాడన్నారు. మణికాంత్ హతురాలి ఫోన్‌ను కదులుతున్న బస్సునుంచి విసిరేసాడు. ఇక నిర్మాణంలో ఉన్న భవనం నుంచి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టంకు పంపించామన్నారు. మృతురాలి తండ్రి రామ్‌సాగర్ పాండే మాట్లాడుతూ తన కుమార్తెను మణికాంత్ ఇంటిదగ్గర మధ్యాహ్నం మూడు గంటలవరకు దించివచ్చానని, తమ స్వగ్రామానికివెళ్లి ఆ తర్వాత లక్నోకు వెళ్లానన్నారు. రెండు రోజుల తర్వాత మణికాంత్ తనకు ఫోన్‌చేసి తన కుమార్తె ఆచూకీ తెలియడంలేదని, ఆమె ఫోన్ కూడా స్విచ్‌ఆఫ్‌లో ఉందని చెప్పాడన్నారు. ఎవరితోనో లేచిపోయిందని చెప్పడంతో తాను మణికాంత్‌పైనే అనుమానం వచ్చి ఫిర్యాదుచేసానన్నాడు. తనకుమార్తె పెళ్లిని నవంబరు 27వతేదీ నిర్ణయించామని, పెళ్లి చేసుకోవద్దంటూ ఒత్తిడిచేస్తున్నాడని తరచూతనతో చెప్పిందని, కానీఇలాహత్యచేస్తాడని భావించలేదన్నారు.

## నిరసనకారులపై కేసులు వెంటనే ఉపసంహరించాలి

### నేటి మహారాష్ట్ర బంద్‌కు అన్ని వర్గాల మద్దతు

### ప్రజాగ్రహం పెల్లుబికితే ఎలా ఉంటుందో షిండేకే తెలుసు..

### మాజీ సీఎం శివసేన అధినేత ఉద్ధవ్‌థాకరే

**ముంబయి, ఆగస్టు 23:** థాణెజిల్లాలోని బద్లాపూర్ సంఘటనపై నిరసన తెలిపన ఆందోళన కారులపై కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో నిరవధిక అందోళన జరుగుతుందని శివసేన ఉద్ధవ్‌బాలాసాహెబ్‌థాకరే అధ్యక్షుడు ఉద్ధవ్ థాకరే హెచ్చరించారు. అంతేకాకుండా శనివారం పిలుపు ఇచ్చిన మహారాష్ట్ర బంద్‌ను విజయవంతంచేయాలని, అయితే ఈ బంద్ ఎలాంటి రాజకీయ ప్రయోజనం కోసం కాదని, ఎంవిఎ ఆధ్వర్యంలోజరిగే బంద్ రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యానికి నిదర్శనంగా చేస్తున్నట్లు తెలిపారు. కులం మతరహితంగా అందరూ ఈ బంద్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ బంద్‌ను మహారాష్ట్ర ప్రజలతరపున నిర్వహిసానతమన్నారు. ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వం బద్లాపూర్ సంఘటనపై ఇప్పటికీ సరైన చర్యలు తీసుకోలేదని, బదులుగా ఆందోళన కారులను అరెస్టుచేస్తున్నారని, వెంటనే కేసులు ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. బద్లాపూర్ పట్టణంలో భారీ ఎత్తున నిరసన ప్రదర్శనను నిర్వహించారు. రైల్వేట్రాక్‌లపైకి నిరసనకారులు వచ్చి నాలుగేళ్ల ఇద్దరు చిన్నారులపై జరిగిన లైంగిక దాడికి తీవ్ర నిరసన వ్యక్తంచేసారు. సుమారు 25 మంది పోలీసులు ఈ ఆందోళనలో గాయపడ్డారు. రైల్వేస్టేషన్‌లో



రాళ్లు రువ్విన సంఘటనలో అనేక మంది గాయపడ్డారు. ఇప్పటివరకూ పోలీసులు 72 మందిని అరెస్టుచేసారు. నిందితుడిని ఆరోజే అరెస్టు చేసారు. 26వ తేదీవరకూ పోలీస్ కస్టడీకి ఇచ్చారు. మధ్యాహ్నం రెండు గంటలవరకూ బంద్‌ను నిక్కచ్చిగా అమలుచేస్తామని, అత్యవసర సర్వీసులకు మాత్రమే మినహాయింపు ఇస్తున్నట్లు తెలిపారు. కేవలం ఎన్నికల్లో మాత్రమే కాకుండా ఇపుడు ప్రజలు తమ కోపాగ్నిని వ్యక్తం చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అన్నిరోడ్లు మూసివేస్తే న్యాయం ప్రజాకోర్టులోనే తేలుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం విస్మరించిన బాధ్యతను గుర్తుచేసి విధినిర్వహణను కొనసాగించేందుకే ఈ బంద్ అని ఉద్ధవ్ థాకరే అన్నారు.

బాంబే హైకోర్టు కూడా సుమోమోటోగా తీసుకున్న ఈ కేసులో ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేసిందని అన్నారు. గురువారం ఈ కేసును విచారించిన హైకోర్టు మాట్లాడుతూ ప్రజాగ్రహం ఉంటే తప్ప అధికార యంత్రాంగంలో కదలిక ఉండదని ఆగ్రహం వ్యక్తం చేసింది.

## తైవాన్ చుట్టూ ఉచ్చు బిగిస్తున్న చైనా..

## 41 యుద్ధ విమానాలు, ఏడు నౌకల మొహరింపు

**తైపేయి, ఆగస్టు 23 :** తాజా పరిణామాలు చూస్తుంటే తైవాన్ చుట్టూ చైనా మరింత ఉచ్చుబిగిస్తున్నట్లుగా ఉంది. తమ భూభాగానికి సమీపంలో 41 చైనా యుద్ధ విమానాలు, ఏడు నౌకలను గుర్తించినట్లు తైవాన్ రక్షణ మంత్రిత్వశాఖ తెలిపింది. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను ఇది మరింత పెంచింది చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ, పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ నేవి తమ దేశం చుట్టూ మోహరించి ఉన్నట్లు పేర్కొన్నట్టు తైవాన్ రక్షణశాఖ.. 32 విమానాలు సున్నితమైన మధ్యస్థ రేఖను దాటి తమ ఈస్టర్న్ ఎయిర్‌డిఫెన్స్ ఐడెంటిఫికేషన్ జోన్‌లోకి ప్రవేశించినట్లు పేర్కొంది. దీంతో అప్రమత్తమైన తైవాన్ సాయుధ దళాలు దీనిని నిశితంగా గమనిస్తున్నాయి. తమ గగన తలాన్ని కాపాడుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాయి. పీఎల్ఏకు చెందిన 8 విమానాలు, ఆరు నౌకలను తమ భూభాగ సమీపంలో తైవాన్ రక్షణ మంత్రిత్వశాఖ నిన్ననే గుర్తించింది. ఈ ఉదయం మరిన్ని విమానాలు, నౌకలు కనిపించడంతో అప్రమత్తమైంది. విమానాల్లో మూడు సున్నితమైన మధ్యస్థ రేఖను ఉల్లంఘించినట్లు తైవాన్ ఆరోపించింది. తైవాన్‌ను స్వతంత్ర దేశంగా అంగీకరించేందుకు ఇష్టపడని చైనా దానిపై కన్నేయడంతో తరచూ ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొంటూనే ఉన్నాయి. దీనికి తోడు తైవాన్‌పై అమెరికా దండేత్తేందుకు ప్రయత్నిస్తూ ఉంది.

## కేజ్రీవాల్‌ను ప్రశ్నించేందుకు సిబిఐకి అనుమతి

### బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** ఢిల్లీమద్యం పాలసీ కేసులో అరెస్టు అయిన ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను విచారించేందుకు అనుమతి లభించినట్లుకేంద్ర దర్యాప్తుసంస్థ వెల్లడించింది. ఇదే కేసుకు సంబంధించి నమోదయిన అవినీతికేసులో ఆప్ ఎమ్మెల్యే దుర్గేశ్ పాఠక్‌నూ విచారించనున్నట్లు తెలిపింది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టుప్రత్యేక న్యాయమూర్తికావేరి బావేజాకు సిబిఐ ఈ అంశాన్ని నివేదించింది. ఢిల్లీ మద్యం విధానం కేసులో కేజ్రీవాల్‌ను జూన్ 26న సిబిఐ అరెసు చేసింది. ఆయన జ్యుడిషియల్‌కస్టడీ ఈనెల 27తో ముగుస్తుంది. అదే సమయంలో కేజ్రీవాల్, పాఠక్‌లను ప్రశ్నించేందుకు అవసరమైన అనుమతులకోసం 15 రోజుల సమయం ఇస్తున్నట్లు ఈనెల 12న న్యాయస్థానం వెల్లడించింది. మరోవైపు సిబిఐ అరెస్టును సవాల్ చేయడం, బెయిల్ విజ్ఞప్తిపై దాఖలు చేసిన పిటిషన్ విచారణను సుప్రీంకోర్టు సెప్టెంబరు ఐదుకు వాయిదా వేసినసంగతి తెలిసిందే.



## నిర్మాణంలో ఉన్న భవనం పైకప్పు కూలి ఐదుగురు మృతి

**ఇండోర్, ఆగస్టు 23:** నిర్మాణంలో ఉన్న ఒక కాటేజి పైకప్పు కూలిపడటంతో ఐదుగురు కార్మికులు స్పాట్‌లోనే చనిపోయారు. ఎంహౌ తహసీల్‌లోని చోరల్‌గ్రామంలో ఈసంఘటన జరిగింది. జిల్లా కేంద్రానికి 40 కిలోమీటర్ల దూరం అని పోలీసులు తెలిపారు. రాత్రిపూట ఇదే బంగ్లాలో కార్మికులు నిద్రపోతుంటారని, ఆసమయంలోనే ఇలా జరిగిందని పోలీసులు తెలిపారు. ఇండోర్ రూరల్ ఎస్పిఇ హితికా వాసాల్‌మాట్లాడుతూ మృతదేహాలను పోస్టుమార్టంకోసం ఆసుపత్రికి తరలించామని చెప్పారు. ఉదయం ఆరున్నర గంటలకు ఈ సమాచారం తెలిపారని వెంటనే పోలీసులు ఆప్రాంతానికి వెళ్లారని ఐదు మృతదేహాలను స్వాధీనంచేసుకుని జరిగిన సంఘటనపై దర్యాప్తుప్రారంభించినట్లు తెలిపారు. ఉదయాన్నే మరో బ్యాచ్ కార్మికులు పనుల్లోకి రావడం, వచ్చీరావడంతోనే వారు కూలిన పైకప్పుప్రాంతాన్ని చూసి కార్మికులు చిక్కుకున్నట్లు గుర్తించారు. వెంటనే భవన యజమానికి తెలియజేసామని, అలాగే పోలీసులకు కూడా సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. సిమ్రోల్ పోలీస్ స్టేషన్ ఇనస్పెక్టర్ అమిత్‌కుమార్ మాట్లాడుతూ ఒక కార్మికుడు చనిపోగా మరో ఐదుగురు శిథిలాల కింద చిక్కుకుని మరణించారన్నారు.



## యుపిలోని బారాబంకిలో స్కూలు పైకప్పుకూలి


## 40 మంది విద్యార్థులకు గాయాలు, ఐదుగురి పరిస్థితి విషమం



**లక్నో ఆగస్టు 23:** ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకిలోని పాఠశాల మొదటి అంతస్తు బాల్కనీ కుప్పకూలింది. ఈప్రమాదంతో 40 మంది విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. వారిలో ఐదుగురిపరిస్థితి విషమంగా ఉందని జిల్లా ఎస్పీ దినేశ్‌కుమార్ తెలిపారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే విద్యార్థులను చికిత్సకోసం సమీపంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించామని తెలిపారు. ఆ తర్వాత మెరుగైన వైద్యసాయం కోసం వైద్యుల సూచనలమేరకు జిల్లా ఆసుపత్రికి తరలించామని చెప్పారు. స్థానిక అవద్ అకాడమీ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు శుక్రవారం ఉదయం మొదటి అంస్తునుంచి అసెంబ్లీలో పాల్గొనేందుకువచ్చే క్రమంలో ఈప్రమాదం చోటు చేసుకుందని వివరించారు. ఈ శిథిలాలకింద ఇంకా విద్యార్థులు చిక్కుకున్నారని వారినివెలికి తీసేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. వారికిసైతం మెడ, కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. దేశవ్యాప్తంగా ఈ ఏడాది పలు ప్రాంతాల్లో ఈతరహా ఘటనలుచోటుచేసుకున్నాయి. గతనెల జులైలో గుజరాత్‌లోని వదోదరలో పాఠశాల గోడ కూలింది. ఈ ఘటనలో ఒక విద్యార్థి తీవ్రంగా గాయపడ్డారు. భోజన సమయంలో ఈప్రమాదం జరిగింది. లేకపోతే మరింతమంది ఈ ప్రమాదంలో గాయపడి ఉండేవారని కథనాలు వెలువడ్డాయి.

# ఇంద్రకీలాద్రిలో వైభవంగా వరలక్ష్మి వ్రతాలు

## - ముచ్చటగా దుర్గమ్మ ఆలయం ముస్తాబు





బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి వేదాశీర్వచనాలు అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 23, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో శ్రావణమాసం 3వ శుక్రవారం సందర్భంగా శ్రీ వరలక్ష్మి వ్రతాలు వేదోక్తంగా జరిగాయి. ఉదయం 7.30లకు ఆర్జితసేవగా, 10గంటల కు 500 మందికి ఉచితంగా దేవాలయం ఆధ్వర్యంలో జరిగిన ఈ వరలక్ష్మి వ్రతాల్లో ఆలయాధికారులు వ్రతానికి అవసరమయ్యే సామాగ్రిని ఉచితంగా అందించారు. అనంతరం వ్రతాల్లో పాల్గొన్న భక్తులను శ్రీ దుర్గమ్మవారి దర్శనానికి క్యూలైన్ల ద్వారా పంపారు.

**- రాష్ట్ర దేవదాయశాఖ మంత్రికి కంచి, శృంగేరీ పీఠాధిపతుల సూచనలు:** రాష్ట్ర దేవదాయ శాఖ నిర్వహణలో పాటించవలసిన విధులు, నిర్ణయాలను తెలుసుకోడానికి రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి జగద్గురు శృంగేరీ పీఠాధిపతి స్వామివార్లను,. కంచిలోని కామకోటి సర్వజ్ఞపీఠం పీఠాధిపతులు జగద్గురువులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామివారిని దర్శించుకుని వారివద్ద సూచనలు అందుకున్నారు. ఆగమ నియమాలు, దేవాలయాలో పాటించాల్సిన ఆగమ విధానాలను వారివద్ద తెలుసుకుని పలుసూచనలనందుకున్నారు. శ్రీ కంచి పీఠాధిపతులకు పాదకానుక, వస్త్రంలను మంత్రి సమర్పించారు. అనంతరం కంచి పీఠాధిపతులు మంత్రికి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావుకు అనుగ్రహభాషణంతో పాటు తీర్థం, ప్రసాదం అందించారు.

**- దుర్గమ్మ సేవలో దగ్గుపాటి పురందేశ్వరి:** దుర్గమ్మను శుక్రవారం బిజెపి రాష్ట్రాధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ దర్శనానంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు వేదస్వస్తి పలికారు. ఈ సందర్భంగ పురందేశ్వరి శ్రీ అమ్మవారికి జరిగే ఖడ్గమాలార్చన, శ్రీ మల్లేశ్వర స్వామివార్ల అభిషేకసేవల్లో పాల్గొన్నారు.

**- అలరించిన నృత్యనీరాజనం:** దుర్గమ్మకు శుక్రవారం కాకినాడలోని శ్రీ జ్యోతి నృత్యకళాశాలకు చెందిన నాట్యాచార్యులు ఎం లక్ష్మి జ్యోతి మరియు వారి శిష్యబృందం సమర్పించిన నృత్యనీరాజనం భక్తులను అలరించింది. థిల్లానా, భరతనాట్యం, అలరింపు ఆంధ్రనాట్యం, గంగాధర ఆంధ్రనాట్యం, జతిస్వరం కూచిపూడి, రామాయణశబ్దం కూచిపూడి, వినాయకకౌతం కూచిపూడి, బ్రహ్మాంజలి కూచిపూడి, నటేశకౌతకు భరతనాట్య భంగిమల్లో నృత్యాన్ని సాగించారు. అలాగే మహిషాసుర మర్దిని, ఓం శర్వాణి, భావములోన, విన్నపాలు వినవలె, ముద్దుగారేయశోధ, అదివో అల్లదివో, అఖిలాండేశ్వరి, ఝుణుతశబ్దం, అయిగిరి నందిని, నారాయణతే నమోనమో, మధురం మధురం, మహాకనకదుర్గ, శివపంచాక్షరి లకు వారందించిన భరతనాట్యం, కూచిపూడి, ఆంధ్రనాట్య విన్యాసాలు ఆహుతులనుమంత్రముగ్ధులను చేశాయి.

**- నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న శాశ్వత అన్నదాన పథకానికి విశాఖపట్నానికి చెందిన పేరిచర్ల జానకి రామరాజు రు.1,00,116లను పేరిచర్ల రూపవతి రాజు రు.1,01,116 లను విరాళంగా విరాళంగా శుక్రవారం నిత్యాన్నదాన పథకానికి అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం , మెమెంటోలు ఇఓ కెఎస్ రామారావు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



# స్కిల్ సర్వే మొక్కుబడిగా ఉండకూడదు

## - అనవసరమైన ప్రశ్నలతో అపోహలకు గురిచేయవద్దు

## - నైపుణ్య గణనపై అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష

**మంగళగిరి,ఆగస్టు 23,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న నైపుణ్య గణన సర్వే మొక్కుబడిగా కాకుండా అర్థవంతంగా చేపట్టాలని రాష్ట్ర ఐటి,విద్య,ఎలక్ట్రానిక్స్ శాఖలమంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.స్కిల్ సెన్సస్ సర్వే నిర్వహణపై స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులతో ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడు తూ స్కిల్ సెన్సస్‌లో భాగంగా యువతకు చెందిన ఎడు ్యకేషన్, ఎంప్లాయ్‌మెంట్, స్కిల్ ప్రొఫైల్స్‌ను క్రోడీకరించి ప్రభుత్వమే ఒక ప్రత్యేక రెస్యూమ్ తయారుచేస్తుందన్నారు.స్కిల్ సెన్సస్ సర్వే అంతిమ లక్ష్యం యువతకు ఉద్యోగాల కల్పన మాత్రమేనని,ఆ దిశగా నైపుణ్య గణన జరగాలన్నారు.యువత తమకు ఉద్యోగాలు దొరకడం లేదని యువత అంటున్నారు.ప్రఖ్యాత కంపెనీలు నైపుణ్యం ఉన్న యువత దొరకడం లేదని ఆయా కంపెనీలు అంటున్నాయి.ఈ రెండు సమస్యలకు సమాధానంగా నైపుణ్య గణన జరగాలన్నారు.పరిశ్రమలు అవసరమైన నైపుణ్య శిక్షణ,యువతకు ఉద్యోగాల కల్పన.. ఈ రెండు అంశాలే నైపుణ్య గణన అంతిమ లక్ష్యమని చెప్పారు.పూర్తిస్థాయి ప్రణాళిక సిద్ధమైన తర్వాత మంగళగిరిలో పైలెట్ ప్రాజెక్టుగా స్కిల్ సెన్సస్ సర్వే చేపట్టాలని మంత్రి లోకేష్ అధికారులను ఆదేశించారు.స్కిల్ సెన్సస్ కోసం రూపొందించిన యాప్‌లో పొందుపర్చిన అంశాలను అధికారులు వివరించారు.యాప్‌లో పలు మార్పులు చేయాలిని లోకేష్ అధికారులకు సూచించారు.ఈ సమీక్షలో ఐటి శాఖ ముఖ్య కార ్య దర్శి సౌరబ్‌గౌర్,ఉన్నత విద్యాశాఖ ఇన్‌చార్జ్ చైర్ మన్ రామ్మోహనరావు,స్కిల్ డెవలప్‌మెంట్ ఎండి గుమ్మాల గణేష్‌కుమార్,నాక్ ఏడిజి కె.దినేష్ కుమార్,ఏపిసిఎఫ్ఎస్ఎస్ అధికారి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

**- న్యాయ వివాదాల్లేకుండా వర్సిటీల్లో పోస్టుల భర్తీకి చర్యలు** న్యాయపరమైన చిక్కులు తొలగించి రాష్ట్రంలో వివిధ విశ్వవిద్యాలయాల పరిధిలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తికి చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ ఉన్నత విద్యాశాఖాధికారులను ఆదేశించారు. యూనివర్సిటీల ర్యాంకింగ్స్ మెరుగుదలకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని మంత్రి లోకేష్ సూచించారు.

# వినూత్న పద్ధతిలో గోడకు వినతిపత్రం అందజేత

## - గోడలను తొలగించనిపక్షంలో ఉధృత పోరాటం - రైల్వేకు సిపిఎం అల్టిమేటం



డి ఆర్‌ఎం కార్యాలయం గోడకు వినతిపత్రం సమర్పిస్తున్న సిపిఎం నేతలు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 23 ప్రభాతవార్త** ప్రజాసమస్యలను రైల్వే అధికారులకు తెలియజేసేందుకు సిపిఎం చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో చేసేది లేక రైల్వే డిఆర్ఎం కార్యాలయం ముఖ ద్వారం గోడకు వినతిపత్రం సమర్పించారు సిపిఎం పార్టీ నేతలు. వినూత్నమైన ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉ న్నాయి.. స్థానికులు, ప్రజలు రైల్వే ప్రాంతంలోకి ప్రవేశించకుండా రహదారికి, రైల్వే కాలనీవాసులు తమ తమ అవసరాలకై షాపింగ్‌లకు వెళ్లకుండా అడ్డంగా నిర్మించిన గోడలను తొలగించారని కోరుతూ ట్రావెల్స్ బంగ్లా నుంచి డిఆర్ఎం కార్యాలయం వరకు శుక్రవారం సిపిఎం పార్టీ ర్యాలీ నిర్వహించిన అనంతరం డిఆర్ఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించింది. ధర్నా అనంతరం ప్రజా సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తీసుకోవడానికి రైల్వే అధికారులు ఎవరూ ముందుకు రాలేక వెనుకడుగు వేయడం గమనార్హం. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు మాట్లాడుతూ.. గుంతకల్లు పట్టణంలోని రైల్వే ప్రాతాలలోకి బయటి వారెవరూ ప్రవేశించకుండా రైల్వే అధికారులు కొన్ని దారులను మూసివేశారు. దీంతో రైల్వే స్టేషన్, రైల్వే ఆసుపత్రి డీజిల్ షెడ్ సహా విధులు నిమిత్తం పలు కార్యాలయాలకు వెళ్లే రైల్వే సిబ్బందికి, చందమామ స్కూలు, చర్చి స్కూల్స్, రైల్వే హై స్కూల్, సెంట్రల్ స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంతే కాకుండా రైల్వేలో పని చేసే అనేక మంది ఉద్యోగస్తులు బయట కాలనీలలో నిర్వహిస్తున్నారని వారు కూడా తమ ఉద్యోగానికి వెళ్లడానికి, వారి పిల్లలు లేదా అనేక మంది విద్యార్థులు ఈ స్కూళ్లలో చదువుతున్నారు. వీరితోపాటు మస్తాన్ పేట, భాగ్యనగర్, ప్రశాంతి నగర్, బెంచ్ కొట్టాల, విద్యా నగర్, పోర్టర్ లైన్ కాలనీలో ఉంటున్నా ప్రజలు విద్యార్థులు, ఉద్యోగస్తులు అందరూ ఒకే రహదారిలో రావాలంటే చాలా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రమాదకరంగా ఉండడంతో ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాల్లో విద్యార్థులకు తీవ్ర గాయాలకు గురికావడం జరిగిందన్నారు. రైల్వే కాలనీలైన అరవింద్‌నగర్, శాంతి నగర్ కాలనీ ప్రజలు మున్సిపల్ ప్రాంతంలోకి నూతనంగా, క్షేమంగా వెళ్లి సరుకులు తీసుకొని వచ్చేవారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అత్యవసర సమయంలో ఆటోలు తీసుకొని ఆసుపత్రికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెళ్లి వచ్చేవారు. విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థులు పోయి రావాలన్నా తక్కువ సమయంలో క్షేమంగావెళ్లి వచ్చే వారిని రైల్వే అధికారులు ఈ దారులను మూసి వేయడంతో రైల్వే కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ విషయమై ప్రజాస్వామ్య పద్ధతిలో మూడు రోజులప్రజల ను ంచి సంతకాల సేకరణ చేయించి డిఆర్‌ఎంకు వినతిపత్రం సమర్పిద్దామని వస్తే డిఆర్‌ఎం కాదు కదా ఏ అధికారులు కూడా అందుబాటులోకి రాకపోవడం శోచనీయమన్నారు. దీంతో చేసేదిలేక సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిఆర్‌ఎం కార్యాలయం ముఖ ద్వారం గోడకు అతికించాల్సి వస్తుందని అన్నారు.



# టిటిడి జెఇఒ హోదాలో జైళ్లశాఖ డిఐజి రవికిరణ్ !?

## - డిప్యూటేషన్‌పై రెండురోజుల్లో పోస్టింగ్

**తిరుపతి,ఆగస్ట్ 23ప్రభాతవార్తప్రతినిధి:** జైళ్లశాఖ డిఐజిగా ఉన్న రవికిరణ్‌ను డిప్యూటేషన్‌పై టిటిడి జెఇఒ హోదాలో ప్రభుత్వం పోస్టింగ్ కల్పించనుందనే సమాచారం ఉంది. ఇప్పటికే ఆయన టిటిడికి రావడానికి సుముఖత చూపుతూ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి వద్ద దరఖాస్తు చేసుకోవడం, ఆయన సమ్మతించడం జరిగిందని తెలుస్తోంది. ఇప్పటికే టిటిడిలో ఇద్దరు ఐఏఎస్ అధికారులు జెఇఒలుగా వీరబ్రహ్మం, గౌతమి పనిచేస్తున్నారు. వీరిలో వీరబ్రహ్మం మూడేళ్ళు పూర్తిచేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన బదిలీ తప్పదని , ఆయన స్థానంలో ప్రభుత్వం ఒక మంచి అధికారిని నియమించనుందనేది సమాచారం. ఇప్పటి వరకు టిటిడిలో జెఇఒలుగా ఐఏఎస్ అధికారులు మాత్రమే కొనసాగుతూ వచ్చారు.గత ఐదేళ్ళక్రిందట వైసిపి ప్రభుత్వంలో డిఫెన్స్ అధికారి ధర్మారెడ్డిని ఏకంగా ఇఒగానే నియ మించారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యోత్సవ సంబరాలు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 23 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి.ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి నిత్యపూజలు,అభిషేకాలు ప్రత్యేక అలంకారాలు నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం అమ్మవారికి 116 బంగారు పుష్పాలతో అభిషేకించారు. అంతేకాక శుక్రవారం అమ్మవారికి బంగారు చీరతో ముస్తాబు చేసి వజ్రకిరీటాన్ని అలంకరించారు.ఇటీవల ఆలయానికి అతిధుల తాకిడి అధికంగా ఉంటుంది. శుక్రవారం అమ్మవారిని దర్శించు కొనుటకు భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు.శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితిగా ఉంది.ఈ సేవలకు భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది. శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణా మూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీత మౌతుంది. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారు చీర, వజ్రకిరీటంతో పాటు సాయంత్రం బంగారు పుష్పాలతో అభిషేకం ప్రత్యేకార్షణగా మారింది.ఈ సేవలకు స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారు. అయితే అమ్మవారికి బంగారు పుష్పాల అభిషేకానికి దేవస్థానం అధికారులు అంతగా ప్రచారం చేయలేదు.దాంతోఈ సేవలకు స్థానికులు మాత్రమే హాజరౌతున్నారు. అంతేకాక మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రభిషేకానికి ఇచ్చినట్లు వారంలో ఒక్క రోజు నిర్వహించే పూజలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహత్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతన కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

# యు జీనియస్ జాతీయస్థాయికి ఎంపికైన సెయింట్‌జాన్స్ విద్యార్థులు




ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఆంధ్రాబ్యాంక్ జనరల్ మేనేజర్ సివిఎన్ భాస్కరరావు తదితరులు

**విజయవాడ, ఆగస్టు 23, ప్రభాతవార్త :** యూనియన్ బ్యాంక్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యు జీనియస్ జాతీయ స్థాయి క్విజ్ పోటీల్లో విజయవాడ గుణదలలోని సెయింట్‌జాన్స్ విద్యార్థులు ఎంపికయ్యారు. శుక్రవారం విజయవాడ మేరీస్‌స్టెల్లా కళాశాలలో మొత్తం 450 పాఠశాలలకు చెందిన 1200 మంది విద్యార్థులు పాల్గొనగా 5 జట్లలో తమ ప్రతిభతో ఏపి లెవెల్లో తుది విజేతలుగా ఎంపికైన సెయింట్‌జాన్స్ విద్యార్థులు ముంబాయిలో జరిగే జాతీయ స్థాయి ఫైనల్స్‌లో పాల్గొనటానికి అర్హత సాధించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్‌టిఆర్ ఆరోగ్య సేవ ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీ లక్ష్మిషా మాట్లాడుతూ ఇటువంటి క్విజ్ ప్రోగ్రామ్‌లు విద్యార్థుల మేథస్సుకు పదునుపెట్టి వారి ఆలోచనలను ఉన్నత శిఖరాలధిరోహించేలా రూపుదిద్దుతాయని,

ఇటువంటి క్విజ్ ప్రోగ్రామ్‌లు నిర్వహిస్తున్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను అభినందించారు. కార్యక్రమంలో బ్యాంక్ జనరల్ మేనేజర్ జోనల్ హెడ్ కన్వీనర్ ఎస్ఎల్‌బిసి (స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ) సివిఎన్ భాస్కరరావు, డిప్యూటి జోనల్ హెడ్ శారదమూర్తి, ఎం శ్రీధర్‌లు, పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



# అన్న క్యాంటిన్ లో ఉపాధి కల్పించండి

## - నిషేధిత జాబితాలో భూమిని చేర్చారు, న్యాయం చేయండి, లోకేష్ 'ప్రజాదర్బార్' లో విన్నపాలు - సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి భరోసా

**మంగళగిరి,ఆగస్టు 23,ప్రభాతవార్త :** ఆపదలో ఉనన వారికి విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖలమంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న "ప్రజా దర్బార్" అండగా నిలుస్తోంది.ఉండవల్లి నివాసంలో 30వ రోజు ప్రజాదర్బార్‌కు మంగళగిరితోపాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు.మంత్రి నారా లోకేష్‌ను నేరుగా కలిసి తమ సమస్యలు విన్నవించారు.ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి తాను అండగా ఉంటానని,వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరిస్తామని బాధితులకు భరోసా ఇచ్చారు. మంగళిరి నియోజకవర్గం నుంచి వచ్చిన విజ్ఞప్తులు. అన్న క్యాంటిన్‌లోఉపాధి కల్పించండి అనారోగ్యంతో బాధపడుతున్న తన భర్తకు పెన్షన్ మంజూరు చేయడంతోపాటు కుటుంబ పోషణ కోసం అన్న క్యాంటీన్‌లో ఉపాధి కల్పించాలని మంగళగిరి నియోజకవర్గం యర్రబాలెంకు చెందిన షేక్ ఖాశీంబి మంత్రి లోకేష్‌ను కలసి విజ్ఞప్తి చేశారు. దివ్యాంగుడైన తాను డిగ్రీ పట్టభద్రుడినని,ఎలాంటి ఆధారం లేని తమ కుటుంబానికి ఇల్లు మంజూరు చేయడంతో పాటు ఉద్యోగ అవకాశం కల్పించాలని ఉండవల్లికి చెందిన ఏ.రామారావు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప ్తంగా వచ్చిన విన్నపాలు నిషేధిత జాబితాలో భూమిని చేర్చారు,న్యాయం చేయండి దశాబ్దాలుగా తమ ఆధీనంలో ఉన్న భూమిని నిషేధిత భూముల జాబితాలో చేరా ్చరని,విచారించి ఎన్ఓసి జారీ చేయాలని శ్రీకాకుళం జిల్లా ఫాజుల్‌బాగ్ పేటకు చెందిన తిర్లంగి లక్ష్మి కోరారు. తెలుగు,సంస్కృత అకాడమిలో టైమ్ స్కేల్ ఉద్యోగులుగా పనిచేసు ్తన్న తమకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు హెచ్ఆర్ఏ,సీసీఏను కొనసాగించాలని సిబ్బంది కోరారు. ఏపి సాంకేతిక విద్యాశాఖలో కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న తమను రెగ్యులరైజ్ చేస్తూ ప్రస్తుత ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని,పోస్టింగ్ ఆర్డర్స్ మంజూరుకు తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బంది విజ్ఞప్తి చేశారు. గత వైసీపీ ప్రభుత్వం తొలగించిన ఉపాధి హామీ పథకం ఫీల్ట్ అసిస్టెంట్ ఉద్యోగాన్ని తిరిగి ఇప్పించాలని నంధ్యాల జిల్లా తమ్మరాజుపల్లెకు చెందిన పాణ్యం శివవిజ్ఞప్తి చేశారు. క్యాన ్సర్ వ్యాధితో బాధపడుతున్న తనకు సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్యసాయం అందించాలని నెలూ ్లరుకు చెందిన ఏ.సుజాత విజ్ఞప్తి చేశారు. వంశపారంపర్యంగా సంక్రమించిన తమ 2.08ఎకరాల వ్యవసాయ భూమికి పట్టా,పాస్‌బుక్ మంజూరు చేయాలని తిరుపతి జిల్లా గాజులపెళ్ళూరుకు చెందిన ఎం.రజిత కోరారు.

# తుంగభద్ర నుంచి అనంతకు సాగునీటిని అందించాలి

## సబ్సిడీతో రైతులకు విత్తనాలు, ఎరువులు అందించాలి

## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జగదీష్




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జగదీష్

**అనంతపురం, ఆగస్టు 23 ప్రభాతవార్త బ్యూరో** .తుంగభద్ర జలాశయం నుంచి అనంతపురం జిల్లాకు అదనంగా సాగునీటిని అందించాలని, నూరు శాతం సబ్సిడితో ప్రత్యామ్నాయ పంటలకు సాగుకు విత్తనాలు, ఎరువులు అందించాలని సిపిఐ రా ష్ట్ర కార్యదరి ్శ వర్గ సభ్యులు డి.జగదీష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సిపిఐ కార్యాలయంలో జగదీష్‌తోపాటు జిల్లా కార్యదర్శి సి.జాఫర్, సహాయ కార్యదర్శిలు పి. నారాయణస్వామి, సి.మల్లికార్జున విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తుంగభద్ర డ్యాం 105 టిఎంసీల సామర్థ్యంతో వున్న సమయంలో నీటి ఒత్తిడి కారణంగా కొట్టుకుపోయిన రేటును సీనియర్ ఇంజినీర్ కనకయ్యానాయుడు సారథ్యంలో సాగునీరు వృథాకాకుండా నివారించినందుకు సిపిఐ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి నిపుణుల సేవలను మన రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకోవడం మంచిదేనన్నారు. వచ్చే సాగు, తాగునీటి హెచ్ఎల్‌సి కాలువను రాష్ట్ర సరిహద్దుల్లో ఆధునికరించేందుకు ప్రభుత్వం ఐదు వందల కోట్ల నిధులను మంజూరు చేయాలని జదీష్ డిమాండ్ చేశారు. హెచ్ఎల్‌సి కెనాల్ పిచ్చి మొక్కలతో చాలా భాగం పూడిపోయిందని, దీంతో నీటి ప్రవాహం పూర్తిగా తగ్గిపోయిందన్నారు. దీంతో రాష్ట్ర రైతాంగానికి వచ్చే సాగునీరు తగ్గిపోయే అవకాశం ఉందన్నారు. అందుకు ప్రభుత్వం నిధులు కేటాయించి హెచ్ ఎల్‌సి కెనాల్ పూడికతీతలు చేపట్టి కనీసం 4వేల క్యూసెకుఉ్కలు ప్రవహించే విధంగా కెనాల్ పనులు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. తుంగభద్ర డ్యామ్‌లో సుమారు 105 టీఎంసీల నీరు ఉన్నప్పుడు కొట్టుకు పోయిన 19 వ గేట్‌కు స్టాఫ్‌లాగ్ అమర్చడం కన్నయ్య నాయుడుని, ఇంజినీరింగ్ నిపుణుల బృందాన్ని జగదీష్ అభినందించారు. ఇరు రాష్ట్రాల రైతాంగాన్ని కరువులోకి నెట్టకుండా రైతుల ఆశలు ఆవిరి కాకుండా చేసిన కన్నయ్యనాయుడుని ప్రభుత్వం జలవనరుల సలహాదారునిగా నియమించడం పట్ల ఆయన స్వాగతిస్తూ, తుంగభద్ర డ్యామ్ బోర్డు కూడా కన్నయ్య నాయుడు సేవలు అవసరమని, కర్ణాటక, ఆంధ్ర ఇతర రాష్ట్రాలు ఆయన సేవలను, సలహాలను ఉపయోగించుకోవాలని జగదీష్ సూచించారు. 2023లో సిపిఎం తుంగభద్ర డ్యామ్ ఎత్తు 1 అడుగు పెంచారని, తద్వారా 10 నుంచి 15 టీఎంసీల నీటి విస్తీర్ణం పెరిగిందని, ఆ విరవాలు బోర్డు వెల్లడించి, ఆంధ్రకు రావాల్సిన నీటి వాటాకు అణుగుణంగా పంటకాల సామర్థ్యం పెంచే విధంగా 2023లో సీఎంసి అనుమతితో తుంగభద్ర జలాశయం 1633 అడుగులు నుంచి 1 అడుగు పెంచారని, దీంతో డ్యామ్ సామర్థ్యం 1634 అడుగులు పెరిగిందని, ఒక అడుగు పెరగడంతో జలాశయం నీటి మట్టం 10 నుంచి 15 టీఎంసీల నీరు పెరుగుతుందన్నారు. నీటి సామర్థ్యం పెరిగిన టీఎంసీల అనుగుణంగా ఆంధ్రకు రావాల్సిన నీటి వాటాలు కూడా పెరుగుతాయని బోర్డు అధికారులు వాటిని అమలులోకి తీసుకుని నీటిని వాటా పెంచాలని జగదీష్ కోరారు. కర్ణాటక ప్రభుత్వ తుంగభద్రా డ్యాం నీటి మట్టాన్ని అడుగు పెంచిన విషయాన్ని గోప్యంగా పెట్టడం న్యాయ పద్ధతులను కాదన్నారు.

తుంగభద్ర జలాశయం నుంచి వచ్చే ప్రధాన కాలువ (హెచ్ఎల్‌సి)ను రాష్ట్ర సరిహద్దుల్లో నీటి ప్రవాహం కేవలం 1500 క్యూసెక్కుల కూడా రావట్లేదన్నారు.

# గ్రామాల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా గ్రామ సభలు: కలెక్టర్ సృజన

**జగ్గయ్యపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామాల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా గ్రామ సభల నిర్వహణ జరుగుతుందని, ప్రజాభాగస్వామ్యంతోనే అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన చేస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల కేంద్రమైన చిల్లకల్లు ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం స్థానిక ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా సభలో ఆమె ప్రసంగిస్తూ సానుకూల వాతావరణంలో ఊరు బాగుకు సమిష్టి కృషి అవసరమని, క్రమశిక్షణతో నిధులు, ఇతర పనులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంఎల్‌ఏ రాజగోపాల్ మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా, జవాబుదారితనంతో అభివృద్ధి పనులు జరుగుతాయని, అవినీతికి ఆస్కారం లేకుండా గ్రామాల్లో పనులు నిర్వహిస్తామన్నారు. వ్యవసాయ ఆధారిత గ్రామాల్లో ఉపాధి హామీ పథకం వలన ఎంతో మేలు జరుగుతుందన్నారు. కాగా చిల్లకల్లు గ్రామసభలో రూ.70 లక్షల విలువైన మెటీరియల్ పనులు, రూ.26.15 లక్షల విలువైన లేబర్ కాంపొనెంట్ పనులకు గ్రామసభ ఆమోదం తెలిపింది. సభలో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జె సునీత, డిపిఓ ఎన్‌వి శివప్రసాద్‌యాదవ్, ఆర్‌డిఓ ఏ రవీంద్రరావు, ప్రతే ్యక అధికారి జి మహేశ్వరరావు, స్థానిక నేతలు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు పాల్గొన్నారు.

24-8P□g7exHMNWJQE.qxd:24-8P□g7exHMNWJQE.qxd 02/01/01 9:12 AM Page 1





ప్రకాశం పంతులుకు ఘననివాళులర్పించిన తర్వాత మాట్లాడుతున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు. చిత్రంలో శ్రీహరి, కెవిపి, దైవజ్ఞశర్మ, రామచంద్రరావు తదితరులు

# ధైర్యసాహసాలు, త్యాగనిరతికి ప్రతిరూపం ప్రకాశం పంతులు

## మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 23, ప్రభాతవార్త :** ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు అసమాన ధైర్యసాహసాలు, నిరుపమాన త్యాగనిరతి, పరిపాలనా దక్షతకు ప్రతిరూపం, చెరగని చిరునామా అని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. ప్రకాశం అభివృద్ధి, అధ్యయన సంస్థ ఆధ్వర్యంలో టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని రవీంద్రభారతి కూడలిలో ఉన్న ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలతో పుష్పాంజలి సమర్పించి ఘననివాళులర్పిస్తూ వెంకయ్యనాయుడు మాట్లాడారు. ప్రకాశం ఇటు నాయకులకు అటు నేటి యువతకు ఆదర్శప్రాయమని ఎన్. రామచంద్రరావు అన్నారు. కె.వి.పి.రామచంద్రరావు, గిడుగు రుద్రరాజులు పంతులు మాట్లాడుతూ నాటి నేటి రానున్న తరాలకు కూడా స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దైవజ్ఞశర్మ, ప్రకాశం మనవడు టంగుటూరి శ్రీహరి, ప్రకాష్, సంస్థ సభ్యులు డా. మోహన్‌రావు, నిరంజన దేశాయ్, సి.వి. రెడ్డి, రాజశేఖర్, సుబ్రహ్మణ్యశర్మ తదితరులు పాల్గొని ప్రకాశం పంతులుకు ఘననివాళులర్పించి ప్రసంగించారు.

## ఇండియా-మలేసియా స్టార్టప్ ఎకోసిస్టం బలోపేతానికి

# బియాండ్4తో టిహబ్ భాగస్వామ్యం

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** ప్రముఖ స్టార్టప్ ఇంక్యుబేటర్ టి హబ్ మలేషియా ప్రీమియర్ యాక్సిలరేటర్ ఏకోసిస్టమ్ బియాండ్4తో ఒప్పందం చేసుకున్నాయి. ఇండియా, మలేషియా మధ్య సరిహద్దు ఆవిష్కరణ, మార్కెట్ యాక్సెస్ ప్రోత్సహించడం, రెండు దేశాల నుంచి స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడానికి ఫ్రేమ్‌వర్క్‌ను సృష్టించడం ఈ భాగస్వామ్యం లక్ష్యం. ఈ ఒప్పంద సంతక కార్యక్రమంలో మలేషియా ఇన్వెస్టెంట్‌మెంట్, ట్రేడ్, ఇండస్ట్రీ మంత్రి వైబి సెనేటర్ తెంగ్కూ డాటుక్ సిరి ఉత్తమా జాఫ్రుల్ తెంగ్కూ అబుద్దల్ అజీజ్, టి హబ్ తరుపున సిఈఓ మహంకాళి శ్రీనివాసరావు, బియాండ్ 4 మలేషియా సిఈఓ ఎస్‌టి రుబనేశ్వరావులు ఉన్నారు. టి హబ్ సీఈఓ శ్రీనివాస్‌రావులు మాట్లాడుతూ బియాండ్4తో మా భాగస్వామ్యం ఇండియ, మలేషియా స్టార్టప్‌ల కోసం ఒక పరివర్తనాత్మక క్షణాన్ని సూచిస్తుందన్నారు. మా ఎకోసిస్టంలను సమన్వయం చేయడం ద్వారా గ్లోబల్ విస్తరించడానికి, ఉన్నత స్థాయిలో ఆవిష్కరణలు చేయడానికి శక్తివంతమైన వేదికను సృష్టిస్తున్నామన్నారు.

# ఎసిబికి చిక్కిన వాణిజ్యపన్నుల శాఖ అధికారి



ఎసిబికి చిక్కిన నారాయణగూడ సర్కిల్ ఉప వాణిజ్యపన్నుల శాఖ అధికారి బి.వసంత ఇందిర

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అవినీతి నిరో ధక శాఖ అధికారులు దా డులు కొనసాగుతూనే ఉన్నాయి. రోజురోజుకు వివిధ శాఖల్లో అవినీతికి పాల్పడుతున్న అధికా రులు పట్టుపడుతూనే ఉన్నారు. శుక్రవారం ఏసీబీ దాడుల్లో నారా యణగూడ సర్కిల్ ఉప వాణిజ్యపన్నుల శాఖ అధి కారి బి.వసంత ఇందిర ఫిర్యాదుదారుడి నుంచి రూ.35వేల లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఆమెను అదుపులోకి తీసుకున్న అధికారులు నాంపల్లిలోని ఎసిబి ప్రత్యేక కోర్టులో హాజరుపర్చగా, న్యాయ స్థానం ఆమెను జుడీషియల్ కస్టడికి తరలించినట్లు అధికారులు తెలిపారు.

# పీర్జాదిగూడ రాఘవేంద్ర హోటల్‌లో దారుణం!

## దోశలో బొద్దింక దర్శనం

**బోడుప్పల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాఘవేంద్ర హోటల్‌లో దారుణం చోటు చేసు కుంది. వరంగల్ హైవే పీర్జాదిగూడలోని రాఘవేంద్ర హోటల్‌లోన టిఫిన్ చేయ దానికి వెళ్లిన ఓ కుటుంబానికి చేదుఅనుభవం ఎదురైంది. హోటల్‌లో దోశ ఆర్డర్ చేయగా అందులో బొద్దింక కనిపించింది. బిత్తరపోయిన కుటుంబసభ్యులు హోటల్ సిబ్బందిని నిలదీశారు. స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు విచారణ చేపట్టారు. ఎన్ని తనిఖీలు నిర్వహించినా హోటల్ నిర్వాహకులలో మార్పు రావడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు నామమాత్రపు తనిఖీలు చేస్తుండటంతో హోటల్ నిర్వాహకులలో ఎలాంటి భయంలేదని స్థానికులు పేర్కొం టున్నారు. అధికారులు నిర్వాహకులపై కఠినచర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

# రీల్స్ పేరిట వెర్రివేషాలు వేస్తే జైలుకే

## యూట్యూబర్లకు పోలీసుల హెచ్చరిక

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** సోషల్ మీడియాలో అతిచేస్తున్న కొందరు యూ ట్యూబర్లకు టి. పోలీసు ఘాటుగా హెచ్చరించింది. రీల్స్ పేరిట వెర్రి వేషాలు వేస్తే వెంటనే అరెస్టుచేసి జైలుకు పంపుతామని పేర్కొంది. సోషల్ మీడియాలో పాపులారిటీ కోసం ఇటీవల కూకట్‌పల్లిలో ఓ యువకుడు రోడ్డుపై నోట్లు వెదజల్లుతూ రీల్స్ చేయగా దీనివల్ల స్థానికులు తీవ్రంగా ఇబ్బందులకు గురయ్యారు. దీనిపై వెంటనే స్పందించిన పోలీసులు సదరు యూ ట్యూబర్‌ను అరెస్టు చేశారు. అంతకుముందు మరో యువకుడు ఇదే ప్రాంతంలో బురకా ధరించి బైక్‌పై రోడ్డుమీద స్టంట్ చేయగా అతన్ని కటకటాల్లో నెట్టారు. ఈ తరహా ఘటనలపై తెలంగాణ పోలీసు శాఖ శుక్రవారం ట్విటర్ ద్వారా స్పందించి యూ ట్యూబర్లను హెచ్చరించింది. పిచ్చి పిచ్చి వేషాలు వేయవద్దని బుద్ధిగా మసలుకోవాలని, ఇతరులకు ఎలాంటి ఇబ్బందు లు గురిచేయవద్దని పేర్కొంది.

# గంజాయి అమ్ముతున్న ఐదుగురు మహిళల అరెస్ట్

## 8 మందిపై కేసు నమోదు

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** అక్రమమార్గంలో డబ్బు సంపాదనకు ఆడ, మగ తేడా లేకుండాపోయింది. నిషేధిత మాదక ద్రవ్యాలు ఉన్న గంజాయిని అంగడి సరుకుగా అమ్మకానికి సిద్ధపడిన ఐదుగురు మహిళలను ఎక్సైజ్ ఎస్టిఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. అయిదుగురు మహిళల వద్ద 11.3 కేజీల గంజాయిని ధూల్‌పేట్ ఆపరేషన్ టీం లీడర్ అంజిరెడ్డి టీం సభ్యులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే...లోయర్ ధూల్పేట్ జుంగూర్ బస్తీలో కమలాబాయ్ అనే మహిళ అమ్మకాలు సాగిస్తుండగా ఆమెను పట్టుకున్నారు. గంజాయి అమ్మకాలు సాగిస్తూ పట్టుబడిన వారిలో కమలా బాయి, దుర్గా సింగ్, దివ్య సింగ్, దీక్ష సింగ్, నేహా సింగ్ ఉన్నారు. వీరికి గంజాయి సరఫరా చేసిన ప్రధాన నిందితులు దీపికా సింగ్, మహేశ్ సింగ్, సంగీతాసింగ్‌లు ఉన్నారు. ప్రస్తుతం వీరంతా పరారీలో ఉన్నట్లు వెల్లడించారు. గంజాయిని పట్టుకున్న టీంలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ సూపర్ ఎస్టీఎఫ్ టీంలీడర్ అంజిరెడ్డితోపాటు సిఐలు గోపాల్ కోటమ్మ, ఎస్సైలు విష్ణు గౌడ్, మధు, హెడ్‌కానిస్టేబుళ్లు భాస్కర్‌రెడ్డి, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# జూరాలకు పెరిగిన వరద

## 16 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల

## నారాయణపూర్ జలాశయం నుంచి ఆరువేల క్యూసెక్కుల ఔట్‌ఫ్లో

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 23, ప్రభాతవార్త:** కృష్ణా పరివాహక ప్రాంతంలో కురుస్తున్న వర్షాల కారణంగా ప్రాజెక్టులకు వరద పెరిగింది. ఎగువ నుంచి జూరాల డ్యాంకు వరద నీరు వచ్చి చేరుతున్నది. శుక్రవారం జూరాలకు సాయంత్రం 6గంటల వరకు అందిన సమాచారం మేరకు 89,000 క్యూసెక్కుల వరద చేరగా 16గేట్లు ఎత్తి స్పిల్‌వే ద్వారా 66,112 క్యూసెక్కులు, పవర్ హౌజ్ ద్వారా 35,655 క్యూసెక్కులు దిగువకు వదిలారు. జూరాలలో పూర్తి స్థాయి నీటి మట్టం 9.657 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 9.132టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ఎగువ, దిగువ జూరాల జల విద్యుత్ కేంద్రాల్లోని విద్యుత్ ఉత్పత్తి కొనసాగు తున్నది. మధ్యాహ్నం వరకు 20గేట్ల ద్వారా నీటిని దిగువకు వదిలారు. జూరాల ఎడమ కాలువకు 550క్యూసెక్కులు, కుడి కాలువకు 500, ఆర్డీఎస్ లింక్ కెనాల్‌కు 100, నెట్టెంపాడుకు 1500, కోయిల్‌సాగర్‌కు 630క్యూసెక్కులు విడు దల చేశారు. జూరాల నుంచి మొత్తంగా 1,05,042 క్యూసెక్కులు అవట్‌ఫ్లో నమో దైంది. కర్ణాటకలోని నారాయణపూర్ ప్రాజెక్టులకు జలకళ సంతరించుకున్నది. సాయంత్రం 6 గంటల సమాచారం మేరకు ప్రాజెక్టుకు 30,000 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో వస్తుండగా 6,000 క్యూసెక్కులు అవుట్‌ఫ్లో నమోదు అయింది. ప్రాజెక్టు నీటిమట్టం 492.25మీ. 33.313 టీఎంసీలు కాగా ప్రస్తుతం 491.88మీటర్లు, 31.59 టీఎంసీల నీట్టిమట్టం ఉన్నది.

# పాలమూరు డిసిసిబి 'హస్త'గతం

## చైర్మన్‌గా మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి ఏకగ్రీవం

## సిఎం రేవంత్‌రెడ్డి ఇలాఖాలో కాంగ్రెస్ ఖాతాలోకి మరో పదవి



మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డికి ఏకగ్రీవ ధ్రువపత్రం అందజేస్తున్న ఎన్నికల అధికారి టైటస్‌పాల్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 23, ప్రభాతవార్త:** సీఎం రేవంత్‌రెడ్డి ఇలాఖాలో కాంగ్రెస్ ఖాతాలోకి మరో కీలక పదవి చేరింది. ఉమ్మడి మహబూబనగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్‌గా కాంగ్రెస్ సీనియర్ నేత, పాన్‌గల్ పీఏసీఎస్ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డీసీసీబీ చైర్మన్ చిట్యాల నిజాం పాషా అనారోగ్యం కారణంగా గత నెల రాజీనామా చేయడంతో ప్రస్తుతం చైర్మన్ ఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. ఈక్రమంలో శుక్రవారం ఎన్నిక నిర్వహించగా ఎవరు నా మినేషన్ వేయక పోవడంతో మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి ఒక్కరే నామినేషన్ వేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సహకార శాఖ డిప్యూటీ రిజిస్ట్రార్, ఎన్నికల అధికారి టైటాస్‌పాల్ ప్రకటించారు. నాలుగేండ్ల కిందట డీసీసీబీలో మొత్తం 15 మంది డైరెక్టర్లకుగానూ బీఆర్ఎస్ 13స్థానాలు గెలుచుకొని డీసీసీబీ చైర్మన్ పదవి కైవసం చేసుకున్నది. అనారోగ్యం కారణంగా నిజాంపాషా చైర్మన్ పదవికి రాజీనామా చేయ దంతో ఎన్నిక ఏర్పడిన సంగతి తెలిసిందే. అసెం బ్లీ ఎన్నికల అనంతరం చాలా మంది డైరెక్టర్లు కాంగ్రెస్ వైపు వెళ్లిపో యారు. ఈ క్రమంలో శుక్రవారం నిర్వ హించిన ఎన్నికలో మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి ఎన్నిక ఏకగ్రీవం అయింది. నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు ఎవరూ నామినేషన్ వేయక పోవడంతో మామిళ్లపల్లి ఎన్నిక ఏకగ్రీవం అయినట్లు అధికారి ప్రకటించారు. 11మంది డైరె క్టర్లు ఎన్నికల ప్రక్రియకు హాజరయ్యారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జి మధుసూదన్‌రెడ్డి, తూడి మేఘారెడ్డి, చిట్టెం పర్ణికా రెడ్డి, వాకిటి శ్రీహరి, జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, డైరెక్టర్లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# 156 ఔషధాలపై కేంద్రం నిషేధం

## జాబితాలో జ్వరాలు, నొప్పులు, ఎలర్జీలకు వాడే మందులు

## నిషేధిత ఔషధాలకు మార్కెట్‌లో అధిక డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** రోగులకు ముప్పు తెచ్చే అవకాశం ఉందనే కారణంతో కేంద్ర ప్రభుత్వం 156 రకాల ఔషధాలను నిషేధించింది. ఈమేరకు కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది.

వీటిని ప్రధానంగా జ్వరం, జలు బు, నొప్పులు, ఎలర్జీలకు వాడుతుంటారు. స్థిర మోతాదులో రెండు, అంతకంటే ఎక్కువ క్రియా శీల ఔషధ పదార్థాలను కలిపి వాడే మందులను (కాక్‌టెయిల్ డ్రగ్స్) అని వ్యవహరిస్తారు. కేంద్ర ప్రభుత్వం నిషేధించిన జాబితాలో ప్రజలు ఎక్కువగా వాడే మందులు ఉండటం గమనార్హం. వీటిలో ఎసెక్లోఫెనాక్ 500 ఎంజి+పారా సెటమాల్ 125, మెఫెనమిక్ యాసిడ్+పారా సెటమాల్ ఇంజెక్షన్, సిట్రిజిన్ హెచ్‌సిఎల్+పారా సెటమాల్, ఫినైలెఫ్రెన్ హెచ్‌సిఎల్, లివోసిట్రిజిన్+ ఫినైలెఫ్రైన్ హెచ్‌సిఆర్+పారా సెటమాల్ వంటివి ఉన్నాయి. ఈమేరకు కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. సురక్షితమైన ప్రత్యామ్నాయ మందులు ఉండగా, ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ ఔషధాలను వాడటం ప్రమాదాన్ని ఆహ్వానించడమే అవుతుందని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. కాగా, కేంద్ర ప్రభుత్వం నిషేధించిన జాబితాలో ఉన్న ఔషదాలకు ప్రస్తుతం అధిక డిమాండ్ ఉంది. ఈ మందులన్నీ ఇప్పటికే బహిరంగ మార్కెట్‌లో ఉన్నాయి. వీటిని ఎప్పటిలోగా ఉపసంహరించుకోవాలి ? ఇప్పుడు మార్కెట్లో ఉన్న మందులను నిషేధిస్తే ఆయా మందుల తయారీ కంపెనీలు వాటిని ఏం చేస్తాయన్నది ప్రస్తుతానికి ప్రశ్నార్థకంగా మారింది.

# వర్గీకరణపై సుప్రీంతీర్పు అమలుకు సర్కారు కృషి చేయాలి

## డిప్యూటీ సిఎం, మంత్రులను కలిసిన కృష్ణ మాదిగ

## మంత్రి దామోదర నేతృత్వంలో మాదిగ ఎమ్మెల్యేల విజ్ఞప్తి

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణపై దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు తెలంగాణలో త్వరితగతిన అమలు చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ పలువురు మంత్రులను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావును మందకృష్ణతో పాటు మాదిగ సామాజిక వర్గానికి చెందిన శాసనసభ్యులు, సామాజిక వేత్తలు కలిసి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర మంత్రులను కలిసిన వారిలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, డా.కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, కాలే యాదయ్య, మందుల సామ్యేల్, ప్రొ.మల్లేశం, ప్రొ.ఖాసీం, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండేటి మల్లయ్య, విజయ్‌కుమార్, బాపిరాజుతో పాటు ఎమ్మార్పీఎస్ నేతలు పాపయ్య, గోవింద్, నరేశ్ ఉన్నారు.

# ప్రజలను గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## బిజెపి అధికార ప్రతినిధి సోలంకి శ్రీనివాస్

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఆగమ్యగోచరంగా పాలన నడుస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను పూర్తిగా గాలికొదిలేసిందని బిజెపి అధికార ప్రతినిధి డా.సోలంకి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్ల పాటు అవినీతి, వనరుల దోపిడి, అరాచకత్వం, కుటుంబ పాలన కొనసాగిందన్నారు. ఓట్లు, సీట్ల పరంగా మాత్రమే అధికారం కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. ప్రజా మద్దతు బిజెపికి మాత్రమే ఉందన్నారు. గత బిఆర్ఎస్ తరహాలోనే నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రుల వ్యవహారశైలికి, నేటి ప్రభుత్వంలో మంత్రుల శైలికి ఏ మాత్రం తేడా లేదన్నారు. కాంగ్రెస్ నుంచి మేలు జరుగుతుందని ఆశ పెట్టుకున్న ప్రజలకు మొండిచేయి మిగిలిందన్నారు. ఇచ్చిన హామీలు అమలు పరచకుండా తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేలా కొత్త విగ్రహాల సంస్కృతిని తెరపైకి తీసుకుని వచ్చా రన్నారు. అసలు తెలంగాణాకు, రాజీవ్‌గాంధీ కుటుం బానికి ఏం సంబంధం అన్నారు. రాజీవ్ గాంధీ కుటుంబం ఒత్తిడితోనే నాడు హైదరాబాద్ స్టేట్ ఆంధ్రాలో విలీనమైందన్నారు. నాడు తెలంగాణ ఉద్యమంలో 1200 మంది విద్యార్థుల బలిదానానికి కారణం సోనియాగాంధీ కుటుంబ అన్నారు. రైతులకు రూ.2లక్షల రుణామల మాఫీ ఏమైందన్నారు. మహిళలపై దాడులు పెరిగిపోయా యన్నారు. వర్సిటీ కనీసం మౌలిక సదుపాయాలు లేవు అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డిపై రాహుల్‌గాంధీ కుటుంబం ఒత్తిడి పెరిగిపోయిందన్నారు.

సిఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో పాలనను గాలికొదిలేదిలేసి కేవలం సోనియాగాంధీ కుటుంబాన్ని ప్రసన్నం చేసుకోవడానికి, వారికి ఊడిగం చేయడానికి వారానికి ఒకసారి ఢిల్లీ చుట్టూ తిరుగుతు న్నారన్నారు. ఆరుగ్యాంరెటీలు, 400పైగా హామీలను తక్షణమే నెరవేర్చాలన్నారు.

# ప్రజావాణికి భారీగా 1,150 దరఖాస్తులు

## 'దళితబంధు' బాధితుల ఆందోళన

**హైదరాబాద్ (బేగంపేట) ఆగస్టు 23, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణికి పెద్దసంఖ్యలో ప్రజలు తరలివచ్చి సమస్యలపై దరఖాస్తులు అందజేసారు. శుక్రవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో అత్యధికంగా 1,150 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ఎస్సీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 610 దరఖాస్తులు, విద్యుత్‌శాఖ, సింగరేణికి సంబంధించి 115 దరఖాస్తులు, పౌరసరఫరాల శాఖకు సంబంధించి 113 దరఖాస్తులు, మైనార్టీ వెల్ఫేర్‌కు సంబంధించి 85 దరఖాస్తులు, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 69 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 158 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.జి.చిన్నారెడ్డి, ప్రజా పాలన ప్రత్యేక అధికారి దివ్యలు ఈ కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమ స్యలు అడిగి తెలుసుకున్నారు.



మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న డా.జి.చిన్నారెడ్డి, దివ్య.

## న్యాయం చేయాలంటూ 'దళిత బంధు' బాధితులు ఆందోళన

రెండవ విడత దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేసి తమకు న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం ప్రజావాణీలో భాగంగా ప్రజాభవన్ వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్న బాధితులు పంజాగుట్ట నుంచి ప్రజాభవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు న్యాయం చేసి ఆదుకోవాలంటూ నినాదాలు చేసారు.

అనంతరం ధర్నాకు దిగారు. రెండో విడత దళిత బంధుకు ఎంపికైన వారి ఖాతాల్లో డబ్బులు వెంటనే జమ చేయాలని వారు డిమాండ్ చేసారు. లేదంటే ఉద్యమం ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. రేవంత్ ప్రభుత్వ తీరును వారు ఈ సందర్భంగా ఎండగట్టారు. దళితులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివక్ష చూపుతున్నా రంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. తమకు కాంగ్రెస్ ప్రభుత్వం చెయ్యించ్చిందంటూ విమర్శించారు. ఈ నిరసన కార్యక్రమంలో 500 మంది పాల్గొన్నారు.

# రుణమాఫీ బాధ్యత ప్రభుత్వానిదే

## టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** రుణమాఫీ చేసే బాధ్యత ప్రభుత్వ మీద ఉందని టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సిఎం రేవంతరెడ్డి రైతులను, దేవుళ్లను మోసం చేశారని బిఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారన్నారు. పది సంవత్సరాలలో మీరు చేసిన రుణమాఫీ రైతులకు వడ్డీ కూడా సరిపోవడం లేదన్నారు. మేము ఇచ్చిన మాటల నిలబెట్టుకుని రుణమాఫీ చేశామన్నారు. రూ.2లక్షల రుణం ఉన్న రైతులకు కూడా పైన ఉన్న బకాయిలు కడితే రుణమాఫీ అవుతుందన్నారు. కొంత మందికి వివిధ కారణాల వల్ల రుణమాఫీ కాలేదన్నారు. అందుకు ఇప్పటికే అధికారులకు ఫిర్యాదు చేయడం, రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం చెబుతుందన్నారు. రైతులకు రోడ్ల మీదకు తెచ్చి రెచ్చగొడితే రైతులకు లాబం జరుగుతుందా అంటూ ప్రశ్నించారు. ఇది రైతు ప్రభుత్వం, రైతు పక్షపాత ప్రభుత్వం అన్నారు. రైతులు బిఆర్ఎస్ నేతల ఉచ్చులో పడవద్దన్నారు. కెటిఆర్ తెలంగాణ ఉద్యమం మాదిరి ప్రభుత్వం మీద ఉద్యమం చేస్తాం అంటున్నాడు, కానీ రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ పేరు మార్చుకున్నరోజే తెలంగాణ పదం పలికే అర్హత కోల్పోయారన్నారు. వ్యవస్థలను నాశనం చేశారని, ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేస్తామన్నారు. రుణమాఫీ చేసే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.



ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

# రెండు వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు

## కేన్స్ టెక్నాలజీ కేంద్రం ప్రారంభోత్సంలో మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**యాచారం ఆగస్టు 23, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మండలం కొంగర కలాన్‌లో ఎలక్ట్రానిక్ సిస్టమ్ డిజైన్, మాన్యుఫాక్చరింగ్ సొల్యూషన్స్‌లో గ్లోబల్ లీడర్ అయిన కేన్స్ హైదరాబాద్‌లో అత్యాధునిక ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రాన్ని శుక్రవారం ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో 7 రాష్ట్రాల్లోని 10 పట్టణాల్లో కేన్స్ టెక్నాలజీ సంస్థ విస్తరించి ఉందని, ఇప్పుడు తెలంగాణలో ఏర్పాటు చేయడం శుభసూచకమన్నారు. 2,018 కోట్ల పెట్టుబడితో హై-ప్రెసిషన్ ఎలక్ట్రానిక్ అసెంబ్లీ, 3డి ఆప్టికల్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎవెబుల్ అత్యాధునిక తనిఖీ వ్యవస్థలు, లీడ్-ఫ్రీ ఆర్ఓ హెచ్ఎస్ కంప్లైంట్ ప్రాసెస్‌లతోసహా తాజా తయారీ సాంకేతికతలను సౌకర్యం కలిగి ఉంటుందని అన్నారు. ఈ ఎలక్ట్రానిక్ సంస్థను ఇక్కడ ఏర్పాటు చేయడం వలన ఈ ప్రాంతంలో రెండువేల మంది యువతి, యువకులకు ఉపాధి లభిస్తుం దని తెలిపారు. ఇబ్రహీంపట్నం ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతమని ఇక్కడి యువతకు ఉపాధి అవకాశములో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని యాజమాన్యాని కోరారు. ఇటీవలే ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయు టకు పనులు ప్రారంభించిందని దీనితో 4వ పట్టణంగా ఇక్కడి ప్రాంతం అభివృద్ధి చెందుతుందని త్వరలో హైదరాబాద్‌కు మరోక తలమణికంగా రిజనల్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ సిస్టమ్ డిజైన్, మాన్యుఫ్యాక్చరింగ్ సొల్యూషన్స్‌లో గ్లోబల్ లీడర్ అయిన కేన్స్ సంస్థను తమ ప్రాంతంలో ఏర్పాటు చేయడం ఇక్కడి వారి అదృష్టమని అన్నారు. ఎలాంటి కాలుష్యంలేని సంస్థలని అన్ని విధాలా సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, కేన్స్ టెక్నాలజీ సంస్థ చైర్మన్ సబిత రమేష్, ఎండి రమేష్, కణ్ణన్, సిఇఒ రఘుపాణికర్, రాష్ట్ర మౌలిక, పారిశ్రామిక కల్పన సంస్థ వైస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎంపిపి నిరంజన్‌రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, ఇతర ప్రముఖ ప్రభుత్వం అధికారులు, పరిశ్రమల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోలో ప్రయాణిస్తూ దోపిడీచేస్తున్న అంతర్రాష్ట్ర నేరగాళ్ల ముఠా అరెస్టు

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** ఆటోలో ప్రయాణీకుల్లా ప్రయాణిస్తూ తమతో ప్రయాణించే వారి విలువైన వస్తువులను దొంగిలిస్తున్న అంతరాష్ట్ర నేరగాళ్ల ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 8.82 లక్షల రూపాయల విలువచేసే బంగారు నగలు, ఇతర వస్తువుల ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసి పి సుధీంద్ర శుక్రవారం మీడి యాకు వె ల్లడిం చారు. తూర్పు ఢిల్లీకి చెందిన ఇర్ఫాన్ (49) ఈ ముఠాకు నాయ కుడు. ఇతని ముఠాలో బోర బండకు చెందిన మహమ్మద్ ఫెరో జ్ (38) అతని భార్య ఢిల్లీ ఇంద్ర పురికి చెందిన రుబి (23), షకీర్ (30)లు స భ్యులుగా వున్నారు. వీరంతా కలిసి ఒక ఆటోలో వెళుతూ దారిదోపిడీలకు పాల్పడుతున్నారు. ఇందులో ఫెరోజ్ ఆటో డ్రైవర్‌గా నటిస్తూ షేరింగ్ ఆటోను నడుపుతాడు. ఈ ఆటోలో మిగతా ముగ్గురు ప్రయాణీకు ల్లా ముందుగానే కుర్చుంటారు. బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్ల వద్ద ఆటోను ఆపుతూ షేరింగ్ ఆటోలలో వచ్చే వారి కోసం వీరు వాకబు చేస్తారు. దీని తరువాత తమ ఆటోలో వచ్చే వారిని ఎక్కించుకుంటారు. అనంతరం వారి సామాన్లను వెనకాల వుంచమని కోరుతూ ప్రయాణీకులను ముందర కూర్చోమంటారు. ఇదే సమయంలో ప్రయాణీకుల్లా వుండే మిగతా ముగ్గురు నేరగాళ్లు సాధారణ ప్రయాణీకుల లగేజి నుంచి బంగారు నగలతోపాటు ఇతర విలువైన వస్తువులను దోచేస్తుంటారు. కాగా ఆటో కొద్ది దూరం వెళ్లి జనం రద్దీ తక్కువగా వున్న చోటు లేదా నిర్జన ప్రాంతానికి రాగానే డ్రైవర్‌గా వుండే ఫెరోజ్ ఆటో పాడైందని చెబుతాడు. ప్రయాణీకులను కొద్దిదూరం నడిచి వెళ్లి మరో ఆటోలో వెళ్లాలని కోరతాడు. దీంతో సాధారణ ప్రయాణీకులు ఇది నిజమని నమ్మి ఆటో దిగగానే నేరగాళ్ల ముఠా ఆటోతో ఉడాయిస్తుంది.

# ఎంబిబిఎస్ విద్యార్థి ఆత్మహత్య



వరుణ్‌రావు (ఫైల్)

**హైదరాబాద్ (అల్వాల్) ఆగస్టు 23, ప్రభాతవార్త:** ఎంబీబీఎస్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన అల్వాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. వెంకటాపురం సాయినగర్ అపార్ట్‌మెంట్లో నివాసం ఉండే వరుణ్ రావు ఉజ్బెకిస్తాన్ లో ఎంబీబీఎస్ చివరి సంవత్సరం చదువుతున్నాడు. రెండు నెలల క్రితం వరుణ్ రావు సెలవులపై అల్వాల్‌కు వచ్చాడన్నారు. అయితే శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. విషయం తెల్సుకుని సంఘటనా స్థలానికి చేరుకున్న అల్వాల్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలి పారు. వరుణ్‌రావు మృతికి గల కారణాలపై అన్ని కోణాల్లో ఆరాతీస్తున్నారు. కుమారుడి ఆత్మహత్యతో తల్లి దండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది.

24-8pg10.qxd:24-8pg10.qxd 02/01/01 8:16 AM Page 1



# టెస్టు క్రికెట్‌లో హీరోలు



## శ్రీలంకపై స్వల్ప ఆధిక్యతలో ఇంగ్లాండ్

**న్యూఢిల్లీ:** శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌జట్టు 23 పరుగుల స్వల్ప ఆధిక్యంలో కొనసాగుతోంది. ఓల్డ్ ట్రాఫర్డ్ వేదికగా రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆ జట్టు 6 వికెట్ల నష్టానికి 259 పరుగులు చేసింది. జేమీ స్మిత్ 72 పరుగులు, గస్ అట్కిన్సన్ 4 పరుగులతో క్రీజ్‌లో కొనసాగుతున్నారు. ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌లో బెన్ డకెట్ 18 పరుగులు, డేనియల్ లారెన్స్ 30 పరుగులు, ఓలీ పోప్ 6 పరుగులు, జోరూట్ 42 పరుగులు, హ్యారీ బ్రూక్ 56 పరుగులు, క్రిస్ వోక్స్ 25 పరుగులు చేశారు. ఇక లంక బౌలర్లలో అశిత ఫెర్నాండో 3 వికెట్లు, ప్రభాత్ జయ సూర్య 2 వికెట్లు, విశ్వ ఫెర్నాండో ఒక వికెట్ పడగొట్టారు. అంతకు ముందుకు శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 236 పరుగులకు ఆలౌట్ అయింది. నిషన్ మధుష్క 4 పరుగులు, కరుణ రత్నే 2 పరుగులు, కుసాల్ మెండీస్ 24 పరుగులు, చండీమల్ 17 పరుగులు, ధనంజయ డిసిల్వ 74 పరుగులు, కమిందు మెండిస్ 12 పరుగులు, ప్రభాత్ జయ సూర్య 10 పరుగులు, మిలన్ రత్నాయకే 72 పరుగులు, విశ్వ ఫెర్నాండో 13 పరుగులు చేయగా, ఏంజెలో మాథ్యూత్ ఒక్క పరుగు కూడా చేయకుండా నిష్క్రమించాడు. ఇంగ్లండ్ బౌలర్లలో క్రిస్ వోక్స్, సోయబ్ బషీర్ తలో 3 వికెట్లు, గస్ అట్కిన్సన్ 2 వికెట్లు, మార్క్ వుడ్ ఒక వికెట్ పడగొట్టారు.

## జపాన్ ఓపెన్‌లో ముగిసిన భారత్ షట్లర్ల పోరు

**న్యూఢిల్లీ:** జపాన్ సూపర్-750 బ్యాడ్మింటన్‌లో భారత్ షట్లర్లపై పెట్టుకున్న ఆశలు నీరిగారిపోయాయి. ఈ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ షట్లర్ల పోరాటం అర్ధంతరంగానే ముగిసిపోయింది. ఇప్పటికే ఈ టోర్నమెంట్‌లో భారత్ షర్లర్లు అందరూ పరాజయం పాలై ఇంటి దారి పట్టగా, ఒక్కడుముందుకెళున్న నేపథ్యంలో భారత్ విజయం సాధిస్తుందని వేసుకున్న అంచనాలు కూడా తల్లకిందులయ్యాయి. ఈ టోర్నీలో భారతననుండి క్రీక్వార్టర్స్ చేరిన ఏకైక యువ షట్లర్ సతీష్ కుమార్ పోరాడి చివరకు ఓటమి చెందాడు. పురుషుల సింగిల్స్ క్రీక్వార్టర్స్‌లో సతీష్ 2118, 1821, 1821తో కంట పోన్ వాంగ్‌చరొయెన్ చేతిలో ఓడిపోయాడు.



**న్యూఢిల్లీ:** ప్రస్తుతం క్రికెట్ టెస్టు మ్యాచ్‌ల సీజను నడుస్తోంది. ఒక వైపు పాకిస్తాన్, బంగ్లాదేశ్ మధ్య టెస్టు సిరీస్ ప్రారంభం కాగా, మరోవైపు ఇంగ్లండ్, శ్రీలంక మధ్య టెస్టు సిరీస్ కూడా స్టార్టయింది. ఇక టీమిండియా కూడా వచ్చే నెల నుండి బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్ ఆడనుంది. ఈ నేపథ్యలంలో టెస్ట్ క్రికెట్‌చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన ప్రపంచంలోని ఐదుగురు బ్యాట్స్‌మన్స్ జాబితాలో ఇద్దరు భారత్ వెటరన్ ఆటగాళ్లు కూడా ఉండటం దేశానికే గుర్తింపు వచ్చినట్లయింది. టెస్టు క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా టీమిండియా గ్రేట్ బ్యాట్స్‌మెన్ సచిన్ టెండూల్కర్ రికార్డు సృష్టించాడు. తన కెరీర్‌లో 200 టెస్టు మ్యాచ్‌లు ఆడగా, 329 ఇన్నింగ్స్‌లో 15,921 పరుగులు చేశాడు. ఈ సమయంలో సచిన్ 51 సెంచరీలు, 68 హాఫ్ సెంచరీలు సాధించాడు. అలాగే ఆస్ట్రేలియా క్రికెట్ జట్టులో అత్యంత విజయవంతమైన కెప్టెన్ రికీ పాటింగ్ తన దేశం కోసం 1995 నుండి 2012 వరకూ క్రికెట్ ఆడాడు. ఈ కాలంలో పాటింగ్ 168 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. అందులో 287 ఇన్నింగ్స్‌లో అతని పేరు మీద 13,378 పరుగులు నమోదయ్యాయి. ఇందులో అతని అత్యధిక స్కోరు 257 పరుగులుగా రికార్డయింది. ఈ కాలంలో పాంటింగ్ 41 సెంచరీలు, 62 అర్ధ సెంచరీలు చేశాడు. ఇక దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు జాక్వెస్ కల్లిస్ 1995 నుండి 2013 వరకూ తనదేశం

### వరల్డ్ రికార్డు సృష్టించిన బ్యాట్స్‌మెన్ టాప్ 5లో ఇద్దరు భారత్ ఆటగాళ్లు

తరపున క్రికెట్ ఆడాడు. ఈ కాలంలో కల్లిస్ 166 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. అందులో అతను 288 ఇన్నింగ్స్‌లలో 13,289 పరుగులు చేశాడు. ఈ సమయంలో కల్లిస్ బ్యాట్ నుండి 45 సెంచరీలు, 58 అర్ధ సెంచరీలు నమోదయ్యాయి.

కాగా టీమిండియా మాజీ కెప్టెన్, ప్రధాన కోచ్‌గా వ్యవహరించిన రాహుల్ ద్రవిడ్ టెస్టు క్రికెట్‌లోని గొప్ప ఆటగాళ్లలో ఒకరుగా ఉన్నాడు. భారత్ తరపున 164 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. ద్రవిడ్ 286 ఇన్నింగ్స్‌ల్లో 13,288 పరుగులు చేశాడు. ఇందులోద్రవిడ్ 36సెంచరీలు, 63హాఫ్ సెంచరీలు చేశాడు. ఇక టెస్ట్ క్రికెట్‌లో ప్రపంచంలోనే అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల టాప్ 5లో చివరి స్థానంలో ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ అలిస్టర్ కుక్ నిలిచాడు. తన క్రికెట్ కెరీర్‌లో మొత్తం 161 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. 291 ఇనిన్నింగ్స్‌లలో కుక్ 12,472 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతని బ్యాట్ నుండి 33 సెంచరీలు, 57 అర్ధ సెంచరీలు నమోదయ్యాయి.

# కెరీర్‌లో నీరజ్ చోప్రా అత్యుత్తమ ప్రదర్శన




### డైమండ్ లీగ్‌లో రెండో స్థానంలో స్టార్ త్రోయర్

**న్యూఢిల్లీ:** భారత్ స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా మరోసారి మెరిశాడు. తాజాగా జరిగిన లుసానె డైమండ్ లీగ్-2024లో రెండో స్థానంలో నిలిచాడు. ఈటెను 89.49 మీటర్లు విసిరిన నీరజ్ ఈ సీజనులోనే అద్భుత ప్రదర్శన చేశాడు. అయితే ఎప్పటి లాగే ఈ సారి కూడా అతడి 90 మీటర్ల కల మాత్రం నెరవేర లేదు. గ్రెఎడా అథ్లెట్ అండర్సన్ పీటర్స్ 90.61 మీటర్లు ఈటెను విసిరి ఈ లుసానె డైమండ్ లీగ్‌లో అగ్ర స్థానాన్ని దక్కించుకున్నాడు. జర్మన్ అథ్లెట్ వెబర్ జులియన్ 87.08 మీటర్ల దూరం విసిరి మూడో స్థానాన్ని దక్కించుకున్నాడు. కాగా నీరజ్ చోప్రా రౌండ్‌ల వారీగా దూరాన్ని చూస్తే మొదటి రౌండ్‌లో 82.10 మీటర్లు ఈటెను విసిరి నాలుగో నిలిచాడు. ఆ తర్వాత వరుసగా 83.21 మీటర్లు, 83.13 మీటరులన, 62.34 మీటర్లు, 85.58 మీటర్ల ప్రదర్శన కనపరిచాడు. ఇక ఫైనల్ రౌండ్‌లో గ్రెనెడా అథ్లెట్ అండర్సన్ పీటర్స్ జావెలిన్‌ను 90.61 మీటర్లు విసరగా, నీరజ్ చోప్రా తన శక్తినంతా ఉపయోగించి 89.49 మీటర్ల దూరం ఈటెను విసిరాడు. ఇది నీరజ్ కెరీర్‌లో రెండో అత్యుత్తమ ప్రదర్శనగా నిలిచింది. అంతకు ముందు స్టాక్ హోమ్ డైమండ్ లీగ్-2022లో 89జ94 మీటర్లు ఈటెను విసిరాడు. ఇప్పటి వరకూ అతడి కెరీర్‌లో ఈ స్టాక్ హోమ్ డైమండ్ లీగ్ ప్రదర్శనే అత్యుత్తమంగా నమోదైంది. కాగా రీసెంట్‌గా జరిగిన పారిస్ విశ్వ వ్యాప్త క్రీడలైన ఒలింపిక్స్‌లో ఎన్నో అంచనాలతో బరిలోకి దిగిన నీరజ్ పసిడి పతకాన్ని సాధిస్తాడని యావత్ భారత్ ఆశలు పెట్టుకుంది. కానీ అతడు 89.45 మీటర్లు ఈటెను విసిరి సిల్వర్ మెడల్‌కు పరిమితమయ్యాడు.




## రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో.. భారత్ మహిళా రెజ్లర్ల పసిడి పంట

**న్యూఢిల్లీ:** సీనియర్ స్థాయిలోనే కాకుండా జూనియర్ స్థాయిలోనూ అంతర్జాతీయ వేదికపై భారత్ రెజ్లర్లు తమ పట్టు నిరూపించకుంటున్నారు. జోర్డాన్‌లోని అమ్మాస్ వేదికగా ప్రపంచ అండర్-17 రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా మహిళల ఫ్రీస్టయిల్ విభాగంలో భారత్‌కు పసిడి పతకాల పంట పండుతోంది. ఈ విభాగంగాలో జరిగిన ఫైనల్స్‌లో బరిలోకి దిగిన భారత్ అమ్మాయిలు ఎదురులేని విజయాలు సాధించి బంగారు పతకాలను సొంతం చేసుకున్నారు. 43 కేజీల విభాగంలో అదితి కుమారి, 57 కేజీల విభాగంలో నేహా, 65 కేజీల విభాగంలో పుల్కిత్, 73 కేజీల విభాగంలో మాన్సీ లాథెర్ ప్రపంచ ఛాంపియన్‌లుగా అవతరించారు. 45 కేజీల ఫైనల్లో అదితి 7-0తో గ్రీస్‌కు చెందిన మరియా లుజా జికికాపై గెలుపొనేహా టెక్నికల్ సుపీరియారిటీ పద్ధతిలో 10-0తో జపాన్ రెజ్లర్ సో సుత్సు య్‌ను చిత్తు చేయడం విశేషం. 3 నిముషాల 59 సెకన్లలో నేహా జపాన్ రెజ్లర్‌పై 10 పాయింట్ల ఆధిక్యాన్ని సంపాదించింది. నిబంధనల ప్రకారం ప్రత్యర్థిపై 10 పాయింట్ల ఆధిక్యం సాధించిన వెంటనే ఆ రెజ్లర్‌ను టెక్నికల్ సుపీరియారిటీ పద్ధతిలో విజేతగా ప్రకటిస్తారు. ఇక 65 కేజీల విభాగంలో ఫైనల్స్‌లో పుల్కిత్ 6-3తో అంతర్జాతీయ తటస్థ రెజ్లర్ దరియా ఫ్రోలోవాపై నెగ్గింది. 73 కేజీల విభాగానికి సంబంధించి జరిగిన ఫైనల్స్‌లో మాన్సీ 5-0తో అంతర్జాతీయ తటస్థ రెజ్లర్ హనా పిర్స్‌కాయాపై గెలిచింది.

## 184కే భారత్ మహిళలు ఔట్

### 28 పరుగుల ఆధిక్యతలో ఆస్ట్రేలియా




**న్యూఢిల్లీ:** ఏకైక అనధికారిక టెస్టు, తొలి ఇన్నింగ్స్‌లో 184 పరుగులకే మహిళల టీమిండియా చాప చుట్టేయగా, ఆస్ట్రేలియా 28 పరుగుల ఆధిక్యత కొనసాగుతోంది. ఆస్ట్రేలియా 212 పరుగులకు ఆలౌట్ కాగా, టీమిండియా 184 పరుగులు చేసింది. ఆఫ్ స్పిన్నర్ మిన్ను మణి, లెగ్ స్పిన్నర్ ప్రియా మిశ్రా మాయాజాలానికి ఆస్ట్రేలియా ఎ జట్టు బ్యాటర్లు నిలబడలేకపోయారు. భారత్ ఎ మహిళల జట్టుతో మొదలైన ఏకైక అనధికారిక టెస్టులో ఆస్ట్రేలియా ఎ తొలి ఇన్నింగ్స్‌లో 65.5 ఓవర్లఓ 212 పరుగులకే ఆలౌట్ అయింది. కెప్టెన్ మిన్ను మణి 54 పరుగులిచ్చి 5 వికెట్లు, ప్రియా మిశ్రా 58 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టారు. మరో వికెట్ ఎడమ చేతి వాటం స్పిన్నర్ మన్నత్ కశ్యప్ దక్కించుకుంది. ఆస్ట్రేలియా ఎ జట్టులో ఓపెనర్ జార్జియా వోల్ 71 పరుగులు, 12 ఫోర్లతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. మైట్లాన్ బ్రౌన్ 30 పరుగులు, 2 ఫోర్లు, గ్రేస్ పార్సన్స్ 35 పరుగులు, 3 ఫోర్లతో రాణించారు. అనంతరం బరిలోకి దిగిన భారత్ ఆస్ట్రేలియా కంటే ఘోరంగా 184 పరుగులకే చేతులెత్తేసింది. భారత్ ఇన్నింగ్స్‌లో శ్వేత సెహ్రావత్ 40 పరుగులు, 3 ఫోర్లు, తేజల్ హసాబ్నిస్ 32 పరుగులు, 2 ఫోర్లతో టాప్ స్కోరర్లుగా నిలిచారు. కేట్ పీటర్సన్ 5 వికెట్లు తీసి భారత్‌ను కోలులోలేని దెబ్బ కొట్టింది. ప్రస్తుతం ఆస్ట్రేలియా ఏ జట్టు 28 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది.

# ‘అనిల్’పై సెబి ఐదేళ్ల నిషేధం..

**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీపై మార్కెట్ల నియంత్రణా సంస్థ సెబి సెక్యూరిటీస్ మార్కెట్ల నుంచి ఐదేళ్ల పాటు నిషేధం విధించింది. ‘రిలయన్స్ హోమ్ ఫైనాన్స్’లో కీలకంగా వ్యవహరించిన మాజీ అధికారులు, మరో 24 సంస్థలకూ నిషేధాన్ని వర్తింపచేస్తున్నట్లు శుక్రవారం వెల్లడించింది. నిధుల మళ్లింపు ఆరోపణల నేపథ్యంలోనే ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. అనిల్ అంబానీపై సెబి రూ.25 కోట్ల జరిమానా కూడా విధించింది. సెక్యూరిటీ మార్కెట్లతో సంబంధం ఉండే ఎలాంటి కార్యకలాపాల్లోనూ పాల్గొనొద్దని ఆంక్షలు విధించింది. ఏ నమోదిత కంపెనీ, సెబీలో రిజిస్టర్ అయిన మధ్యవర్తిత్వ సంస్థల్లో డైరెక్టర్ సహా ఎలాంటి కీలక పదవుల్లో ఉండొద్దని ఆదేశం చింది. మరోవైపు రిలయన్స్ హోమ్ ఫైనాన్స్‌ను కూడా సెక్యూ

### రూ.25 కోట్ల జరిమానా

రిటీ మార్కెట్ల నుంచి ఆర్నెళ్ల పాటు నిషేధిం చింది. రూ.6 లక్షల జరిమానా కూడా విధించింది. అనిల్ అంబానీ తన అనుబంధ సంస్థలకు రుణాల రూపంలో ఆర్‌హెచ్‌ఎఫ్‌ఎల్ నిధులను మళ్లించారని సెబి తమ నివేదికలో ఆరోపించింది. అందుకోసం కంపెనీకి చెందిన కీలక నిర్వహణాధికారులతో కలిసి కుట్ర పన్నారని పేర్కొంది. ఆర్‌ఎఫ్‌హెచ్‌ఎల్ డైరెక్టర్ల బోరునడ నిలువరించే ప్రయత్నం చేసినప్పటికీ, వాటిని యాజమాన్యం బేఖాతరు చేసినట్లు తెలిపింది. అనిల్ ప్రభావం తో కీలక అధికారులు కావాలనే నిబం ధనలను అతిక్రమించారని ఆరోపించింది. ఇతర సంస్థ లు నిధుల గ్రహీతలుగా, మళ్లింపునకు మధ్యవర్తిగా వ్యవహరించాయని సెబి తెలిపింది. ఈ రుణాలు పొందిన చాలా కంపెనీలు తిరిగి చెల్లించడంలో విఫలమయ్యాయని వివరించింది. ఫలితంగా ఆర్‌ఎఫ్ హెచ్‌ఎల్ దివాలా తీసి ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం పరిష్కార ప్రణా ళికకు వెళ్లాల్సి వచ్చిందని పేర్కొంది. తద్వారా పబ్లిక్ షేర్‌హెల్డర్ల పరిస్థితి దుర్భరంగా మారిందని వివరించింది. అనిల్ అంబానీతో పాటు మరికొందరు కీలక అధికారులపైనా సెబి భారీ జరిమానా విధించింది. మరికొన్ని సంస్థలపై రూ.25 కోట్ల అపరాధ రుసుము చెల్లింపునకు ఆదేశించింది. అక్రమంగా రుణాలు పొందడం లేదా రుణాలు జారీ అయ్యేందుకు సహకరించి నందుకుగానూ వాటిపైచర్యలు తీసుకుంది. 2022లోనూ సెబీ వీరిందరిపై నిషేధం విధించడం విశేషం.





## లోటస్ చాక్లెట్ కంపెనీ షేర్ల ర్యాలీ

**ముంబై, ఆగస్టు 23:** లోటస్ చాక్లెట్ కంపెనీలో అంబానీ పెట్టుబడుల తర్వాత చాక్లెట్ షేర్లలో బలమైన పెరుగుదల ఉంది. శుక్రవారం ఇంట్రాడేలో కంపెనీ షేర్లు ఏకంగా 5శాతం అప్పర్ సర్క్యూట్‌కు చేరి రూ.2,484.45కి చేరాయి. దీంతో కంపెనీ షేర్లు ఆల్ టైమ్ గరిష్టస్థాయికి చేరుకున్నాయి. గత నెల కాలంలో కంపెనీ షేర్లఓ 191 శాతం కంటే ఎక్కువ పెరుగుదలను నమోదు చేసింది. అయితే కంపెనీ షేర్లు యేడాది కనిష్ట ధర రూ.213గా ఉంది. దీర్ఘకాలిక పనితీరును పరిశీలిస్తే, గతమూడేళ్లలో లోటస్ చాక్లెట్ షేర్లు 6300శాతానికిపైగా పెరిగాయి. 2021 ఆగస్టు 20న స్టాక్ ధర కేవలం ఒక్కోటి రూ.38.80గా ఉంది. అలాగే గత యేడాది కాలంలో షేర్లు 713 శాతం పెరిగాయి. దీంతో ఆగస్టు 23, 2023న కంపెనీ షేర్లు రూ.305.75వద్ద ఉన్న కంపెనీ షేర్ల ధర ప్రస్తుతం భారీర్యాలీ తర్వాత రూ.2400 స్థాయికి చేరుకున్నాయి. రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ అయిన రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ 2023 మే నెలలో చాక్లెట్ కంపెనీలో మెజారిటీ వాటాను కొనుగోలు చేసింది. రిలయన్స్ రిటైల్ వెంచర్స్ అనేది ముఖేష్ అంబానీకి చెందిన అనుబంధ సంస్థ. లోటస్‌చాక్లెట్ కంపెనీ ప్రధానంగా చాక్లెట్లు, కోకో ఉత్పత్తులు, ఇతర సారూప్య ఉత్పత్తులను తయారు చేస్తోంది. అంబానీల కిందకు వచ్చిన తర్వాత చాక్లెట్ కంపెనీ వార్షిక లాభం రూ.4700 శాతం పెరిగింది. అలాగే కంపెనీఆదాయం 337.4 శాతం పెరుగుదలను చూసింది. మొదటి త్రైమాసికంలో కంపెనీ నికర లాభం రూ.9.41కోట్లుగా నమోదైంది. అంతకు ముందు యేడాది ఇదే కాలంలో కంపెనీ లాభం కేవలం రూ.20 లక్షలుగా ఉంది. అలాగే మొదటి త్రైమాసి కంలో కంపెనీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన రూ.32.21 కోట్ల నుంచి రూ.141.31 కోట్లకు పెరిగింది.



## టిపిసి ఇన్ఫోటెక్ లిస్టింగ్ భేష్

**ముంబై, ఆగస్టు 23:** టిపిసి ఇన్ఫోటెక్ కంపెనీ లిస్టింగ్ సమయంలో స్టాక్ ధర ఒక్కోటి రూ.290 వద్ద జాబితా అయ్యాయి. బంపర్ లిస్టింగ్ తర్వాత గత నెలలో షేర్లు భారీ పెరుగుదలను చూశాయి. ఇష్యూ ధరతో పోలిస్తే ప్రస్తుతం కంపెనీ షేర్ ధర 550శాతానికిపైగా పెరిగి ఇన్వెస్టర్లను ధనవంతులుగా మార్చేసింది. ప్రస్తుతం కంపెనీ షేర్లు తమ యేడాది గరిష్ట ధర రూ.760 కి చేరువలో ట్రేడింగ్ కొనసాగిస్తున్నాయి. ప్రముఖభారతీయ పెట్టుబడిదారుడు విజయ్ కేడియా కంపెనీలో 11,47,500 షేర్లు ఉన్నాయి. ప్రస్తుతం కంపెనీలో కేడియాకు దాదాపు 3.65 శాతం వాటా ఉందని తెలుస్తోంది. ఈ సమాచారం ఏప్రిల్ 3 వరకు ఉన్న షేర్ హోల్డింగ్ ప్యాట్రన్ ప్రకారంగా ఉంది. ఐపిఓ సమయంలో ఇన్వెస్టర్ల నుంచి విశేష స్పందనను పొందిన ఐపిఓలో రిటైల్‌న ఇన్వెస్టర్ల కోటా 433.80 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కేటగిరీలో 768.89 సార్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల విభాగం 141.29 రెట్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. ప్రస్తుతం ఐపిఓ తర్వాత కంపెనీ షేర్లలో విపరీతమైన పెరుగుదలతో చాలా మంది ఇన్వెస్టర్లు పెట్టుబడి అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.




# వాణిజ్యం

## కళ తగ్గిన బులియన్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 23:** అమెరికా ఫెడ్‌రేట్ల తగ్గింపు ఊహాగానాలతో పెరిగిన గోల్డ్ సిల్వర్ ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. ఈ క్రమంలో శ్రావణ మాసంలో శుభకార్యాలు జరుగుతున్న వేళ ప్రజలు విరివిగా పసిడి, వెండి కొనుగోళ్లను కొనసాగిస్తున్నారు. షాపింగ్ చేసేముందు తప్పక రిటైల్ విక్రయ ధరలను అందరూ తెలుసుకోవడం ముఖ్యం. శుక్రవారం 22 క్యారెట్ల 100 గ్రాములకు ఏకంగా రూ.2000 తగ్గింపును నమోదు చేశాయి. దీంతో దేశంలోని వివిధ నగరాల్లో తగ్గిన రిటైల్ విక్రయ ధరలను గమనిస్తే, గ్రాముకు చెన్నైలో రూ.6660, కేరళలో రూ.6660, ఢిల్లీలో రూ.6675, కోల్‌కతాలో రూ.6660, బెంగళూరులో రూ.6660, కేరళలో రూ.6660, వడోదరలో రూ.6665, జైపూర్‌లో రూ.6675, మంగళూరులో రూ.6660, నాసిక్‌లో రూ.6663, అయోధ్యలో రూ.6675, బళ్లారిలో రూ.6660, గురుగావ్‌లో రూ.6675, నోయిడాలోరూ.6675 వద్ద కొనసాగాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల పసిడి ధర 100 గ్రాములకు రూ.2200 తగ్గింపును నమోదు చేసింది. దీంతో దేశంలోని ప్రముఖ నగరాల్లో తగ్గిన విక్రయ ధరలను గమనిస్తే గ్రాముకు చెన్నైలో రూ.7265, ముంబైలో రూ.7265, ఢిల్లీలో రూ.7280, కోల్‌కతాలో రూ.7265, బెంగళూరులో రూ.7265, కేరళలో రూ.7265, వడోదరలో రూ.7270, జైపూర్‌లో రూ.7280, మంగళూరులో రూ.7265,నాసిక్‌లో రూ.7268, అయోధ్యలో రూ.7280, బళ్లారిలో రూ.7265గా నమోదయ్యాయి. ఇక



హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలలో 22 క్యారెట్ల పసిడి ధర రూ.6660గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.7265గా ఉన్నాయి. అయితే వెండి కిలో రూ.300 తగ్గి రూ.91,700గా ఉన్నాయి.

## ఎయిరిండియాకు రూ.90 లక్షల పెనాల్టీ


**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** ఎయిరిండియా విమానయాన సంస్థలకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ శుక్రవారం పెద్దమొత్తంలో జరిమానా విధించింది. రోస్టరింగ్ విధానంలో లోపాల కారణంగా అర్హత లేని సిబ్బందితో విమాన సర్వీసులు నడిపినందుకు గానూ ఆ సంస్థకు రూ.90 లక్షల జరిమానాను విధిస్తున్నట్లు డిజిసిఎ తెలిపింది. దీంతో పాటు ఎయిరిండియా ఆపరేషన్స్ డైరెక్టర్‌కు రూ.6 లక్షలు, ట్రైనింగ్ డైరెక్టర్‌కు రూ.3 లక్షలు జరిమానా విధించింది. ఈ లోపాలపై సంస్థ ఇచ్చిన స్వచ్ఛంద నివేదికను పరిశీలించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు డిజిసిఎ ఓ ప్రకటనలో వెల్లడించింది. జులై 9వ తేదీన ఎయిరిండియా ముంబై నుంచి రియాద్‌కు ఓ విమానం నడిపింది. ఆ



విమానంలో ఓ ట్రైనింగ్ కెప్టెన్‌తో కలిసి ట్రైనీ పైలట్ విధులు నిర్వహించాల్సి ఉంది. అయితే ట్రైనింగ్ కెప్టెన్ అనారోగ్యానికి గురికావడంతో రోస్టరింగ్ విధానంలో నార్మల్ లైన్ కెప్టెన్ విధుల్లోకి వెళ్లారు. ట్రైనీ పైలట్‌కు శిక్షణ ఇచ్చే అర్హత ఈ కెప్టెన్‌కు లేదు. సిబ్బంది నిర్వహణ వ్యవస్థలో లోపాల కారణంగా ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ విషయాన్ని గుర్తించిన ట్రైనీ పైలట్, కెప్లెన్ స్వచ్ఛందంగా బేస్ మేనేజర్‌కు రిపోర్ట్ చేశారు. అనంతరం ఎయిర్‌లైన్ దీనిపై డిజిసిఎకు వాలంటరీగా నివేదిక సమర్పించింది. దీన్ని పరిశీలించిన ఏవియేషన్ రెగ్యులేటరీ, ఎయిరిండియాకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

## స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 23:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారాంతాన్ని స్వల్ప లాభాలతో ముగించాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపించాయి. దీనికి తోడు ఐటి రంగ షేర్లలో వెల్లువెత్తిన అమ్మకాలు సూచీలను ఒత్తిడికి గురిచేశాయి. దీంతో ఆద్యంతం తీవ్ర ఒడుదుడుకులను ఎదుర్కొన్న మార్కెట్లు చివరకు స్వల్పంగా లాభపడ్డాయి. చివరికి సెన్సెక్స్ 33.02 పాయింట్లు పెరిగి 81,086.21 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ కూడా 11.65 పాయింట్లు పెరిగి 24,823.15 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.83.89గా ముగిసింది. ఆటోమొబైల్ మినహా దాదాపు అన్ని రంగాల షేర్లు ఒత్తిడికి గురయ్యాయి. ఐటి, లోహ, రియాల్టీ, మీడియా, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సూచీలు 0.5శాతం నుంచి 2.5 శాతం మేర కుంగాయి.




నిఫ్టీలో బజాజ్ ఆటో, కోల్ ఇండియా, టాటా మోటార్స్, సన్ ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభపడగా, విప్రో, ఒఎన్‌జిసి, దివీస్ ల్యాబ్స్, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ, ఇన్ఫోసిస్ షేర్లు నష్టాల్లో ముగిసాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14